నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
19వ వసంతంలోకి ...
visit us @ http://epaper.suryaa.com
బుధవారం | 10 డిసెంబర్ 2025 | హైదరాబాద్
సంపుటి 19 | సంచిక 50
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...

APPSC,TSPSC
పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో
నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్
www.suryaepaper.com
చూడండి.


అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : దక్షిణాయణం - హేమంతరుతువు, మార్గశిర మాసం కృష్ణ పక్షం షష్టి రా.7.08, ఆశ్లేష ఉ.8.06, వర్జ్యం రా.8.05 నుంచి 9.41 వరకు
రాహుకాలం మ.12.00 నుంచి 1.30 వరకు దుర్ముహూర్తం ఉ.11.26 నుంచి 12.11 వరకు

### నిబంధనలు జన జీవితాలకు
# భారం కాకూడదు

- ఇండిగో సంక్షోభంపై స్పందించిన ప్రధాని
- మంచి నియమ నిబంధనలతో వ్యవస్థలకు మరింత మెరుగు
- ఎన్‌డీఏ కూటమి ఎంపీల సమావేశంలో మోడీ కీలక వ్యాఖ్యలు
- ఇండిగో తన విధానాలను సమీక్షించుకొని, తగిన ఏర్పాట్లు చేసుకోవాలని సూచన
- షోకాజ్ నోటీసులకు బదులిస్తూ ఇండిగో లేఖ

కేంద్ర మంత్రులకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ కీలక సందేశమిచ్చారు. చట్టాలు, నియమ నిబంధనలు అనేవి జన జీవితాలను సులభతరం చేసేలా ఉండేలా తప్ప, వారిపై భారంగా మారకూడదని మంత్రులకు ప్రధాని హితవు పలికారు. డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) నూతన మార్గదర్శకాల కారణంగా ఇండిగో ఎయిర్ లైన్స్ సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న ప్రస్తుత తరుణంలో ప్రధాని మోదీ చేసిన తాజా వ్యాఖ్యలు ప్రాధాన్యాన్ని సంతరించుకున్నాయి. బుధవారం దిల్లీలో జరిగిన అధికార ఎన్‌డీఏ కూటమి ఎంపీల సమావేశంలో ప్రధానమంత్రి మోదీ ఈమేరకు సందేశాన్ని ఇచ్చారని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకునే నిర్ణయాల వల్ల ప్రజలు ఇబ్బందిపడే పరిస్థితి రాకుండా చూడాలని ఎంపీలు, మంత్రులకు ప్రధాని సూచించారని తెలిపారు. మంచి నియమ నిబంధనలు అనేవి వ్యవస్థలను మెరుగుపర్చేలా ఉండాలే తప్ప, ప్రజలను వేధించేలా ఉండకూడదని ప్రధాని తేల్చి చెప్పారని రిజిజు పేర్కొన్నారు.


6లో

### రైజింగ్ సమ్మిట్‌లో రెండో రోజు
# పెట్టుబడుల వెల్లువ


8లో

- ఫుడ్ ప్రాసెసింగ్ డేటాసెంటర్లు
- ఫార్మా సెక్టార్ క్లీన్ ఎనర్జీలో భారీ ప్రాజెక్టులు
- పర్యాటక రంగంలో రూ.7,045 కోట్ల భారీ పెట్టుబడులు
- ప్రత్యక్షంగా 10 వేల మందికి పరోక్షంగా 30 వేల మందికి ఉపాధి
- మహీంద్రా అండ్ మహీంద్ర జహీరాబాద్ యూనిట్ విస్తరణకు రూ.500 కోట్లకు పైగా పెట్టుబడి
- ఆహార పానీయాల తయారీ విస్తరణలో కేజేఎస్ ఇండియా రూ.650 కోట్ల పెట్టుబడి
- సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో ఒప్పందాలు




## నష్టాల్లో స్టాక్ మార్కెట్లు

- భారత బియ్యంపై ట్రంప్ టారిఫ్... పతనమైన సెన్సెక్స్, నిఫ్టీ
- 436 పాయింట్లు కోల్పోయిన సెన్సెక్స్, 120 పాయింట్లు పడిపోయిన నిఫ్టీ
- భారత బియ్యంపై అమెరికా కొత్త టారిఫ్‌లు విధించవచ్చన్న ఆందోళన


5లో


సూర్య వెబ్‌సైట్
సూర్య ఈ - పేపర్


### మూడు వేల డ్రోన్లతో
# గిన్నిస్ వరల్డ్ రికార్డు



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025 ముగింపు వేడుకలు.. ప్రపంచ దృష్టిని ఆకర్షించాయి. అత్యాధునిక సాంకేతికతను కేంద్రబిందువుగా చేసుకుని నిర్వహించిన మెగా డ్రోన్ షో తెలంగాణకు గిన్నీస్ వరల్డ్ రికార్డును తెచ్చిపెట్టింది. మొత్తం 3,000 డ్రోన్లు ఆకాశాన్ని అలంకరించడంతో, ఇప్పటి వరకూ ప్రపంచంలో ఎవ్వరూ సాధించని విజయం తెలంగాణ సాధించింది. ఈ భారీ డ్రోన్ లైట్ షోను ప్రత్యేకంగా తెలంగాణ రైజింగ్2047 విజన్ ఆధారంగా రూపొందించారు.



3లో

### మార్చి 14నుంచి
## పదోతరగతి పరీక్షలు

- పరీక్షల షెడ్యూల్ విడుదల చేసిన బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్
- 2026 మార్చి 14 నుంచి ఏప్రిల్ 16 వరకు పరీక్షలు

తెలంగాణలో పదో తరగతి పరీక్షల షెడ్యూల్ మంగళవారం విడుదలైంది. వచ్చే ఏడాది మార్చి 14 నుంచి ఏప్రిల్ 16 తేదీ వరకు పరీక్షలు జరగనున్నట్లు బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ తెలిపింది. ఈ మేరకు ఎస్ఎస్‌సీ ఒక ప్రకటన విడుదల చేసింది. మార్చి 14వ తేదీన పరీక్షలు ప్రారంభమవుతాయని స్పష్టం చేసింది.


2లో

## అంతా ఇంతే!




గ్రీటింగ్స్ కాదు మేడం, నోటీసులు !

### వందేమాతరంపై రాజ్యసభలో
## మాటల యుద్ధం


6లో

- పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో వందేమాతరంపై చర్చ
- రాజ్యసభలో అమిత్ షా, మల్లికార్జున ఖర్గే కీలక వ్యాఖ్యలు

పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో భాగంగా రాజ్యసభలో జరిగిన ప్రత్యేక చర్చలో వందే మాతరం గీతం ప్రాముఖ్యాన్ని హోంమంత్రి అమిత్ షా ప్రత్యేకంగా వివరిస్తూ మంగళవారం కీలక వ్యాఖ్యలు చేశారు.

### జీవ శాస్త్ర పరిశోధనల్లో బయోవరం
## సెంటర్ ఫర్ ఎక్సలెన్స్

- రూ.250 కోట్ల పెట్టుబడి పెడుతుందన్న సీఎం రేవంత్ రెడ్డి
- కణ, అవయవ పునరుత్పత్తి చికిత్సబీ ఏఐ ఆధారిత ఆరోగ్య సాంకేతికతలపై దృష్టి
- తెలంగాణ రైజింగ్ సమ్మిట్‌లో ప్రభుత్వంతో కుదిరిన ఒప్పందం
- నవ్యావిష్కరణలో భారత్‌ను అగ్రగామిగా నిలపాలన్నదే లక్ష్యం

"తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్"లో హైదరాబాద్ కు చెందిన అంకుర సంస్థ 'బయోవరం' తెలంగాణ ప్రభుత్వంతో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. 'బయోవరం' సంస్థ రూ.250 కోట్ల పెట్టుబడి పెడుతుందన్న సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. జీవ శాస్త్ర రంగంలో టిష్యూ ఇంజినీరింగ్, రిజెనరేటివ్ మెడిసిన్, ఏఐ ఆధారిత ఆరోగ్య సాంకేతికతలు, కణ, జన్యు చికిత్సలకు సంబంధించి ఒక అత్యాధునిక "సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్" ఏర్పాటు కోసం ఈ ఒప్పందం కుదుర్చుకుంది.


2లో

### ప్రయాణికుల భద్రతపై
## రాజీపడం


6లో

- ప్రయాణికులు ఇబ్బంది పడితే యాజమాన్యాలే బాధ్యత వహించాలి
- కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు

ఎంత పెద్ద విమానయాన సంస్థ అయినా ప్రయాణికులకు అసౌకర్యం కలిగిస్తే సహించేది లేదన్నారు పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్‌నాయుడు. ఇండిగో సంక్షోభంపై లోక్‌సభలో మాట్లాడిన ఆయన, దీనికి ఇండిగో బాధ్యత వహించాలని చెప్పారు.

### వాణిజ్య చర్చల్లో
# పురోగతి లేదు

- భారత్ బియ్యం, కెనడా ఎరువులపై అదనపు సుంకాలు
- కెనడా, భారత్‌లపై కొత్త సుంకాలు విధించే అవకాశం
- అమెరికా అధ్యక్షుడు ట్రంప్

భారత్- అమెరికా మధ్య ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందానికి సంబంధించి చర్చలు జరుగుతున్న వేళ అగ్రరాజ్య అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. అమెరికాకు దిగుమతి అయ్యే భారతీయ బియ్యంపై అదనపు సుంకాలు విధించే యోచనలో ఉన్నట్లు తెలిపారు. అలాగే కెనడా నుంచి వచ్చే ఎరువులపై కూడా సుంకాలు విధించే ప్రతిపాదనలో ఉన్నట్లు పేర్కొన్నారు. అమెరికా రైతుల కోసం 12 బిలియన్ డాలర్ల బెయిల్ అవుట్ ప్యాకేజీ ప్రారంభానికి వైట్‌హౌస్‌లో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది.


6లో




# జీవ శాస్త్ర పరిశోధనల్లో బయోవరం సెంటర్ ఫర్ ఎక్సలెన్స్

● రూ.250 కోట్ల పెట్టుబడి పెడుతుందన్న సీఎం రేవంత్ రెడ్డి ● కణ, అవయవ పునరుత్పత్తి చికిత్సబీ ఏఐ ఆధారిత ఆరోగ్య సాంకేతికతలపై దృష్టి ● తెలంగాణ రైజింగ్ సమ్మిట్ లో ప్రభుత్వంతో కుదిరిన ఒప్పందం ● నవ్యావిష్కరణలో భారత్‌ను అగ్రగామిగా నిలపాలన్నదే లక్ష్యం

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : "తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్"లో హైదరాబాద్ కు చెందిన అంకుర సంస్థ 'బయోవరం' తెలంగాణ ప్రభుత్వంతో అవగాహన ఒప్పందం (ఎంఓయూ )కుదుర్చుకుంది. 'బయోవరం' సంస్థ రూ. 250 కోట్ల పెట్టుబడి పెడుతుందన్న సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. జీవ శాస్త్ర రంగంలో టిష్యూ ఇంజినీరింగ్, రిజెనరేటివ్ మెడిసిన్, ఏఐ ఆధారిత ఆరోగ్య సాంకేతికతలు, కణ, జన్యు చికిత్స లకు సంబంధించి ఒక అత్యాధునిక "సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్" ఏర్పాటు కోసం ఈ ఒప్పందం కుదుర్చుకుంది. భారత బయోటెక్నాలజీ రంగంలో అతి పెద్ద ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్యాల్లో ఇది ఒకటిగా నిలుస్తుంది. ఈ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటుకు బయోవరం రూ. 250 కోట్లు పెట్టుబడి పెట్టనుంది. నవ్యావిష్కరణల్లో భారత దేశాన్ని అగ్రగామిగా నిలపాలన్న విజన్-2047కు అనుగుణంగా ఏర్పాటు చేయనున్న ఈ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో ప్రపంచస్థాయి మౌలిక సదుపాయాలు ఉంటాయి. టిష్యూ ఇంజినీరింగ్ %ఽ% ఆధునిక బయోమెటీరియల్స్, కణ-అవయవ పునరుత్పత్తి చికిత్స(రీజనరేటివ్ మెడిసన్) ,కణ-జన్యు చికిత్స (సీజీటీ) ఏఐ-ఆధారిత బయో ఎనలిటిక్స్, ప్రిడిక్టివ్ ప్లాట్‌ఫామ్స్ వంటి కీలక రంగాల్లో అభివృద్ధి జరగనుంది.

ఈ కేంద్రం ఏర్పాటుతో భారీగా ఉద్యోగ అవకాశాలు కల్పించడంతో పాటు ప్రాంతీయ నవ్యావిష్కరణల ఆర్థిక వ్యవస్థ బలోపేతం కానుంది. మొదటి దశలోనే రీజనరేటివ్ బయాలజీ, ఏఐ, బయోమెటీరియల్స్, సీజీటీ రంగాల్లో 50 మంది ప్రపంచస్థాయి శాస్త్రవేత్తలు ఇక్కడ పని చేయనున్నారు. సైంటిఫిక్, ఇంజినీరింగ్, రెగ్యులేటరీ, ఆపరేషనల్ రంగాల్లో 200 ప్రత్యక్ష ఉద్యోగాలకు అవకాశం ఉంది. నిర్మాణం, లాజిస్టిక్స్, సప్లై చైన్, స్టార్టప్ ఎకోసిస్టమ్‌లో 500 పరోక్ష ఉద్యోగాలకు అవకాశం లభిస్తుంది.తెలంగాణ రాష్ట్రంలో సైన్స్ మౌలిక సదుపాయాలను పెంచడం, భారతదేశాన్ని బయోటెక్నాలజీలో ప్రపంచంలోనే అగ్రగామిగా నిలపాలన్న లక్ష్యానికి అనుగుణంగా ఈ ఒప్పందం ఉంది. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి గారు, పరిశ్రమల వాణిజ్య శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు ఈ సెంటర్‌ను జాతీయ-అంతర్జాతీయ నవ్యావిష్కరణల వేదికగా తీర్చిదిద్దేందుకు పూర్తి మద్దతు ఇస్తున్నామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం "భారత్ ఫ్యూచర్ సిటీ"లో భూమి కేటాయించడంతో పాటు, భవన నిర్మాణం-కార్యకలాపాలకు ఆర్థిక సాయం అందించే అవకాశం ఉంది. శాంతా బయోటెక్ వ్యవస్థాపకుడు, పద్మభూషణ్ పురస్కార గ్రహీత డా. కె.ఐ. వరప్రసాద్ రెడ్డి (బయోవరం చైర్మన్, మార్గదర్శి), బయోవరం వ్యవస్థాపకుడు మేనేజింగ్ డైరెక్టర్ డా. జగన్మోహన్ రెడ్డి చొరవతో ఈ ఎక్సలెన్స్ కేంద్రం ఏర్పాటు కానుంది. ఈ ఎంఓయూను పురస్కరించుకుని శాంతా బయోటెక్ వ్యవస్థాపకులు డా. కె.ఐ. వరప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ " "భారతదేశం నవ్యావిష్కరణల్లో అగ్రగామిగా ప్రపంచాన్ని నడిపించాలి, తెలంగాణ భారతదేశాన్ని నడిపించాలి. ప్రభుత్వం-పరిశ్రమ-శాస్త్రవేత్తల మధ్య దార్శనిక సహకారం ఉంటే ఏం సాధించగలమో బయోవరం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఒక సాక్ష్యం." అని అన్నారు. బయోవరం ఎండీ డాక్టర్ కె.జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పరిశ్రమల మంత్రి శ్రీధర్ బాబు, అలాగే తెలంగాణ ప్రభుత్వం అందించిన



మద్దతుతో 2047 నాటికి రిజనరేటివ్ మెడిసిన్, ఏఐ-ఆధారిత బయోటెక్నాలజీలో భారతదేశాన్ని ప్రపంచస్థాయి పోటీదారుగా నిలపడానికి బయోవరం కృతనిశ్చయంతో ముందుకు సాగుతుందని అన్నారు. కంపెనీ ఇప్పటికే అంకురపరిశ్రమలకు సంబంధించి మహారథి చాలెంజ్-2025 లో గెలుపు సాధించిందని, డిల్లీలో నిర్వహించిన ఈ ఛాలెంజ్ లో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఈ సంస్థ ఏర్పాటు చేసిన బూత్ ను సందర్శించారని గుర్తు చేశారు. బయోఏసియా-2024లో టాప్-5 స్టార్టప్‌లలో ఒకటిగా నిలవడంతో పాటు అనేక పురస్కారాలు-గుర్తింపులు లభించాయన్నారు.

## కనీస మద్దతు ధరపై లోక్ సభలో ప్రశ్నించిన ఎంపీ ఈటల



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: కనీస మద్దతు ధరపై లోకసభలో ఎంపీ ఈటల రాజేందర్ అడిగిన ప్రశ్నకు సమాధానం ఇచ్చిన కేంద్ర వ్యవసాయ రైతు సంక్షేమ శాఖ సహాయ మంత్రి రాంనాథ్ ఠాకూర్ సమాధానం ఇచ్చారు. కమీషన్ ఫర్ అగ్రికల్చరల్ కాస్ట్ అండ్ ప్రైసెస్ నివేదిక ఆధారంగా ప్రతి ఏడు 22 పంటలకు ప్రభుత్వం కనీస మద్దతు ధరలు ప్రకటిస్తుంది. ఉత్పత్తికి అయిన ఖర్చు కంటే ఒకటిన్నర రెట్లు అధికంగా మద్దతు ధర ఉండేలా చూసేందుకు బడ్జెట్ లోనే నిధులు కేటాయించి రైతులకు కేంద్ర ప్రభుత్వం అండగా ఉంటుదని మంత్రి తెలిపారు. 2015 తో పోలిస్తే 2025 సంవత్సరానికి మద్దతు ధరలు చాలా పంటలకు రెట్టింపు అయ్యాయి. పత్తికి 4100 నుండి 8110 కు పెరిగింది. సన్ఫవర్ కి 3800 రూపాయల ఉంటే 7721 కి పెరిగింది.

వరికీ 1410 నుండి 2369 కి పెరిగింది అని పంటల వారీగా నివేదికను పార్లమెంట్ కు సమర్పించారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశాన్ని ప్రపంచపటం మీద సగర్వంగా నిలబెట్టడమే కాదు. దేశంలో ఎక్కువ మంది ఆధారపడుతున్న వ్యవసాయం మీద కూడా అంతే దృష్టి పెడుతున్నారని ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. రైతు సంక్షేమానికి పెద్ద పీట వేస్తున్నారని అన్నారు. ఒక పక్క ఎరువులకు గతంలో ఎన్నడూ లేని విధంగా రాయితీలు ఇస్తూ.. మరోపక్క పండించిన పంటకు సరైన ధర అందేందుకు కనీస మద్దతు ధర గణనీయంగా పెంచుతున్నారని ఈటల అన్నారు. దేశ సమున్నత అభివృద్ధికి ఇది దోహదం చేస్తుందని తెలిపారు.

# ఫ్యూచర్ సిటీలో చిత్ర పరిశ్రమ అభివృద్ధికి కృషి

● అన్ని సౌకర్యాలు కల్పిస్తామన్న సీఎం రేవంత్ రెడ్డి ● గ్లోబల్ సమిట్‌తో సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన పలువురు సినీ ప్రముఖులు ● చర్చలో పాల్గొన్న అల్లు అరవింద్, సురేశ్‌బాబు, దిల్‌రాజు, శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : భారత్ ఫ్యూచర్ సిటీలో సినిమా స్టూడియోలను ఏర్పాటు చేసుకునేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున అన్ని రకాల సహాయ సహకారాలు ఉంటాయని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణ రైజింగ్-2047 గ్లోబల్ సమిట్‌లో భాగంగా సినీ ప్రముఖులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సెషన్‌లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, నిర్మాతలు అల్లు అరవింద్, దగ్గుబాటి సురేష్ బాబు, ఎఫ్డీసీ చైర్మన్ దిల్ రాజు, శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి, నటులు జెనీలియా, అక్కినేని అమల, డైరెక్టర్ రాహుల్ రవిచంద్రన్, పలువురు తెలుగు, హిందీ ప్రముఖులు పాల్గొన్నారు.

స్థానికులకు శిక్షణ ఇచ్చే అంశాన్ని పరిశీలించాలి : రాష్ట్రంలో సినీ ఇండస్ట్రీ అభివృద్ధికి కావాల్సిన అన్నిరకాల సౌకర్యాలను కల్పించేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఈ సందర్భంగా సీఎం రేవంత్ స్పష్టం చేశారు. ఫ్యూచర్ సిటీలో స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నామని సినీ ప్రముఖులకు వివరించారు. 24 క్రాఫ్ట్‌లో సినిమా ఇండస్ట్రీ అవసరాలకు అనుగుణంగా స్థానికులకు శిక్షణ ఇచ్చే అంశాన్ని కూడా పరిశీలించాలని వారికి సీఎం సూచించారు. స్క్రిప్ట్‌తో వస్తే సినిమా పూర్తి చేసుకుని వెళ్లేలా రాష్ట్ర ప్రభుత్వం సినిమా ఇండస్ట్రీని ప్రోత్సహించేందుకు సిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు. అంతకుముందు సీఎం రేవంత్‌రెడ్డిని తెలుగు అగ్ర కథానాయకుడు చిరంజీవి కలిశారు. ఆయన గ్లోబల్ సమిట్ వద్దకు హెలికాప్టర్‌లో వచ్చారు. ఫిల్మ్ స్టూడియో నిర్మాణం : ఫ్యూచర్ సిటీలో సినిమా స్టూడియో నిర్మాణానికి బాలీవుడ్ నటుడు అజయ్ దేవగణ్ ముందుకు వచ్చారని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. ప్రపంచస్థాయి సినిమా స్టూడియో నిర్మాణానికి ప్రభుత్వంతో చర్చలు జరిపారని వెల్లడించారు. ఆలోచనలు, ఆవిష్కరణలతో వచ్చేవారిని తెలంగాణ ప్రభుత్వం సాదరంగా ఆహ్వానిస్తోందన్న మంత్రి కోమటిరెడ్డి చిత్ర పరిశ్రమ గురించి చర్చించేందుకు వచ్చిన సినీ ప్రముఖులకు ధన్యవాదాలు తెలిపారు.

# ఎక్స్‌పీరియెన్స్ తెలంగాణ వారసత్వం, సంస్కృతి భవిష్యత్ పర్యాటకం

**తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌లో మంత్రి కొండ సూరేఖ కీలక ప్రసంగం**




తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌లో భాగంగా నిర్వహించిన "ఎక్స్‌పీరియెన్స్ తెలంగాణ - వారసత్వం, సంస్కృతి భవిష్యత్‌దృష్టి పర్యాటకం" సెషన్‌లో రాష్ట్ర దేవాదాయ, అటవీ శాఖ మంత్రి కొండ సూరేఖ కీలక ప్రసంగం చేశారు. పర్యావరణ పరిరక్షణ, ఎకో టూరిజం, దేవాదాయ శాఖ అభివృద్ధి చర్యలను ప్రభుత్వం చేపడుతోందని ఆమె స్పష్టంచేశారు.

ప్రకృతిని కాపాడితేనే మనిషి జీవించగలడనే భావనతో "వృక్షో రక్షతి రక్షితః" సూక్తి ప్రాముఖ్యతను ప్రస్తావిస్తూ ౦ ప్రస్తుతం తెలంగాణలో 21,179 చ.కి.మీ అడవులు, ఇతర చెట్లతో కలిపి మొత్తం 24,697 చ.కి.మీ (22%) పచ్చదనం నమోదైందని మంత్రి అన్నారు. పర్యావరణానికి అనుకూలమైన పథకాలు అమలులో ఉన్నాయని పేర్కొన్నారు.

ఎక? టూరిజం విస్తరణకు భారీ ప్రణాళికలు

రాష్ట్రంలో 7,200 చ.కి.మీ రక్షిత వన్యప్రాంతాలు, అమ్రాబాద్-కవ్వాల్ టైగర్ రిజర్వులు సహజసంపదగా నిలుస్తున్నాయని తెలిపారు. 2025-30 పర్యాటక విధానం ప్రకారం తెలంగాణ ఫారెస్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌ను నోడల్ ఏజెన్సీగా నిర్ణయించామని చెప్పారు. "తక్కువ నిర్మాణాలు - ఎక్కువ అనుభవం" నినాదంతో పర్యావరణానికి హాని లేకుండా పర్యాటకాన్ని అభివృద్ధి చేసేందుకు చర్యలు జరుగుతున్నాయని వెల్లడించారు. ఇప్పటికే 13 ఎకోటూరిజం సర్క్యూట్లు ఏర్పాటు చేశామని, రామప్ప-శ్రీశైలంను ప్రకృతి పర్యాటకంతో అనుసంధానిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ఎకోటూరిజం బ్రాండ్ "డెక్కన్ వుడ్స్ %ఽ% ట్రైల్స్" ప్రారంభించామని, అమ్రాబాద్ టైగర్ రిజర్వులో పులుల సంఖ్య 2024 నాటికి 36కి పెరగడం పెద్ద విజయమని అన్నారు. త్వరలో గైడెడ్ ట్రెక్కులు, ఆన్‌లైన్ బుకింగ్ యాప్ ప్రారంభం కానున్నాయని చెప్పారు. 2047 నాటికి నెట్ జీరో లక్ష్యం సాధించడమే ప్రభుత్వ దిశానిర్దేశమనీ తెలిపారు. దేవాదాయ శాఖ ౦ ఆలయ అభివృద్ధి సంక్షేమ చర్యలు

తెలంగాణలో మొత్తం 12,434 దేవాలయాలు ఉండగా, ఆదాయం ఉన్నవి 695 మాత్రమే అని గుర్తుచేశారు. 6,439 ఆదరణలేని ఆలయాలకు రోజువారీ నైవేద్యం, దీపారాధన కోసం ప్రభుత్వం నిధులు అందిస్తున్నట్లు తెలిపారు.

వేద, ఆగమ, సంస్కృత, శిల్ప విద్య గురుకులాలు దేవాలయాల ద్వారా నడుస్తున్నాయని తెలిపారు. శిథిలావస్థలో ఉన్న ఆల యాల పునరుద్ధరణకు సీజీఎఫ్ నిధులు కేటాయిస్తున్నామని చెప్పారు. అర్చకులు మరియు దేవాలయ సిబ్బంది కోసం అర్చక సంక్షేమ నిధి అమలులో ఉండి, విద్య, వైద్యం, వివాహ, వసతి, ఉపనయనం, పదవీ విరమణ ప్రయోజనాలు అందుతున్నాయని మంత్రి వివరించారు.

టెంపుల్ టూరిజం నాలుగు సర్క్యూట్ల రూపకల్పన

రాష్ట్ర సాంస్కృతిక వైభవాన్ని చాటేందుకు బతుకమ్మను రాష్ట్ర పండుగగా ప్రకటించారని తెలిపారు.మేడారం సమ్మక్క-సారలమ్మ జాతర అభివృద్ధికి శాశ్వత నిర్మాణాలు వేగంగా సాగుతున్నాయని చెప్పారు. 2025లో సాఫల్యంగా ముగిసిన సరస్వతి పుష్కరాలు తరహాలోనే, 2027 గోదావరి పుష్కరాల కోసం ముందస్తు ప్రణాళికలు సిద్ధమవుతున్నాయని చెప్పారు. వేములవాడ, భద్రాచలం, బాసర, జోగులాంబ, మేడారం, కాళేశ్వరం, ధర్మపురి తదితర ఆలయాలకు విజన్-2047 కింద మాస్టర్ ప్లాన్లు అమలు చేయనున్నట్లు తెలిపారు. జోగులాంబ-గద్వాల్ నుండి రామప్ప మేడారం వరకు పలు ఆలయాలను టెంపుల్ టూరిజం సర్క్యూట్లుగా అభివృద్ధి చేయనున్నట్లు వెల్లడించారు.

# ఆర్థిక రంగానికి 'బూస్టర్ డోస్' పర్యాటకమే

● 2047 నాటికి జీఎస్డీపీలో 10 శాతం వాటా ● యువతకు భారీగా ఉపాధి కల్పించడమే లక్ష్యం ● అత్యాధునిక మౌలిక వసతులు, భవిష్యత్ వ్యూహాలు ● వారసత్వ సంపదపై అవగాహన పెరగాలి ● రైజింగ్ సమ్మిట్‌లో తెలంగాణ పర్యాటక దృష్టికోణాన్ని వెల్లడించిన మంత్రి జూపల్లి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణ ఆర్థిక వ్యవస్థకు పర్యాటక రంగం కీలకం కానుందని, 2047 నాటికి రాష్ట్ర స్థూల దేశీయోత్పత్తి (జీఎస్‌డీపీ)లో పర్యాటక రంగం వాటాను 10 శాతం కి పెంచాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నట్లు పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు. తెలంగాణ రైజింగ్ 2047 - గ్లోబల్ సమ్మిట్ లో భాగంగా "తెలంగాణ అనుభవాలు - వారసత్వం, సంస్కృతి - ఫ్యూచర్ రెడీ టూరిజం" అనే అంశంపై నిర్వహించిన చర్చా కార్యక్రమంలో అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖతో కలిసి మంత్రి జూపల్లి కృష్ణారావు కీలకోపన్యాసం చేశారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గనిర్దేశంలో జరిగిన ఈ సమ్మిట్‌ను ప్రశంసిస్తూ, 2047 నాటికి 3 ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థ లక్ష్యాన్ని కేవలం సంఖ్యాత్మక సూచికగానే కాకుండా, రాష్ట్రంలోని అన్ని వర్గాల అభ్యున్నతికి మార్గంగా మంత్రి జూపల్లి అభివర్ణించారు. తెలంగాణ సాధన కోసం జరిగిన త్యాగాలను స్మరించుకుంటూ, ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు బలమైన ఆర్థికాభివృద్ధిని సాధించాల్సిన ఆవశ్యకతను ఆయన నొక్కి చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా వనరులు తక్కువగా ఉన్న అనేక దేశాలు పర్యాటకాన్ని ప్రధాన ఇంజిన్‌గా చేసుకొని అద్భుతమైన ఆర్థిక పురోగతి సాధించాయి. తెలంగాణలోనూ ఈ రంగానికి అపారమైన సామర్థ్యం ఉంది," అని మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు. పర్యాటక రంగాన్ని బలోపేతం చేయడం ద్వారా యువతకు పెద్ద ఎత్తున ఉపాధి, స్వయం ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు.హాస్పిటాలిటీ, హస్తకళలు, రవాణా రంగాల్లోని వేలాది ఎంఎస్ఎంఈలకు ఇది జీవనాధారమని చెప్పారు. తెలంగాణ పర్యాటక రంగాన్ని పునరుద్ధరించడానికి, ప్రాచుర్యం, ప్రచారం కల్పించాడానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది. కొత్త పర్యాటక విధానంలో ప్రైవేట్ పెట్టుబడులను ఆకర్షించడానికి విస్తృత స్థాయి ప్రోత్సాహకాలు ఉన్నాయని తెలిపారు. 2047 నాటికి రాష్ట్ర స్థూల దేశీయోత్పత్తిలో పర్యాటక రంగం వాటాను 10 శాతంకి పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు మంత్రి ప్రకటించారు.

శాతవాహనుల కాలం నుండి కాకతీయుల శిల్పకళ, కుతుబ్ షాహీ సమాధులు, చారిత్రక కట్టడాల వరకు రాష్ట్ర నిర్మాణ కళా వారసత్వాన్ని మంత్రి కొనియాడారు. కాకతీయ కళా తోరణం వంటి అద్భుతమైన నిర్మాణ సంపదను పర్యాటకులు తప్పక సందర్శించాలన్నారు.రాష్ట్ర పండుగలు, ఉత్సవాలు, హస్తకళలైన చేనేత, స్థానిక కళాకారుల పనితనం చిన్న వ్యాపారాలకు, సాంప్రదాయ జీవనోపాధికి మూలస్తంభాలని నొక్కి చెప్పారు. పోతన కవితల్లో ప్రతిబింబించే తెలంగాణ ప్రజల దయ, నిజాయితీ వంటి ఉన్నత విలువలను ప్రపంచానికి చాటిచెప్పాలన్నారు.

ప్రభుత్వం ప్రారంభించిన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం ఒక సాంస్కృతిక, సామాజిక విప్లవంగా మంత్రి అభివర్ణించారు. ఈ పథకం ద్వారా మహిళలు సులభంగా ప్రాంతీయ పర్యాటక, చారిత్రక ప్రదేశాలను సందర్శించడం, తద్వారా సాంస్కృతిక అవగాహన, సామాజిక సుసంపన్నత లభిస్తాయని ఆయన అన్నారు. పర్యాటకుల కోసం అత్యాధునిక మౌలిక సదుపాయాలు, భద్రత, వసతి సౌకర్యాలను కల్పించాల్సిన అవసరాన్ని మంత్రి నొక్కి చెప్పారు. లగ్జరీ నుండి బడ్జెట్ వసతి వరకు ఏర్పాట్లు, సుదీర్ఘ ప్రయాణాలకు అనుకూలమైన రోడ్డు పక్కన సౌకర్యాలు కల్పించడంపై దృష్టి సారిస్తామని పేర్కొన్నారు. నూతన పర్యాటక వెబ్‌సైట్ ద్వారా రవాణా, వసతి, భద్రత, ఆకర్షణల గురించి సమగ్ర సమాచారాన్ని అందిస్తున్నట్లు తెలిపారు.

ప్రజలు... పెట్టుబడిదారులు... పరిశ్రమ నిపుణులు... అందరూ కలిసి తెలంగాణ పర్యాటక సంపదను జాతీయ-అంతర్జాతీయ స్థాయిలో ప్రచారం చేద్దాం. సాంస్కృతికంగా సమృద్ధిగా, ఆతిథ్యంతో, భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న ప్రపంచ పర్యాటక గమ్యస్థానంగా తెలంగాణను నిలుపుదాం" అని మంత్రి జూపల్లి కృష్ణారావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పర్యాటక అభివృద్ధి సంస్థ మెనేజింగ్ డైరెక్టర్ క్రాంతి వల్లూరు, అడిషనల్ పీసీసీఎఫ్ సునీతా భగవత్, నిథమ్ డైరెక్టర్ వెంకట రమణ, ఎక్స్పిరియం చైర్మన్ రాందేవ్ రావు, ఆపరేషన్స్ (దక్షిణ అంతర్జాతీయ), ఐహెచ్‌సీఎల్ (ఇండియన్ హెూటల్స్ కంపెనీ లిమిటెడ్) ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ ప్రభాత్ వర్మ, రామోజీ ఫిల్మ్ సిటీ వైస్ ప్రెసిడెంట్ ఏ.వి.రావు, తదితరులు పాల్గొన్నారు.

# 2036 ఒలంపిక్స్ లో అత్యధిక పతకాల లక్ష్యంగా రైసింగ్ సమ్మిట్

● తెలంగాణ ఒలింపిక్ గోల్డ్ క్వెస్ట్ సదస్సులో మంత్రి వాకిటి శ్రీహరి ● క్రీడాకారులు, పారిశ్రామికవేత్తలతో కమిటీ సభ్యులుగా తెలంగాణ స్పోర్ట్స్ హబ్ ఏర్పాటు ● పలువురు అధికారులు, ప్రముఖులను సన్మానించిన మంత్రి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణ రైసింగ్ గ్లోబల్ సమ్మిట్ -2047 లో భాగంగా తెలంగాణ ఒలింపిక్ గోల్డ్ క్వెస్ట్ సదస్సు లో రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీహరి మాట్లాడుతూ రాష్ట్రం లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో క్రీడా విధానంలో సంస్కరణలు తీసుకొస్తూ క్రీడా పాలసీని ప్రకటించడం జరిగిందని తెలిపారు. 2036 ఒలంపిక్స్ లో, అంతర్జాతీయ స్థాయి పోటీలో తెలంగాణ క్రీడాకారుల ప్రాతినిధ్యం పెంచే లక్ష్యంగా పాలసీని అమలు చేస్తున్నామని తెలిపారు. క్రీడాకారులు, పారిశ్రామికవేత్తలు ప్రభుత్వ పెద్దలతో కమిటీ సభ్యులుగా తెలంగాణ స్పోర్ట్స్ హబ్ ను ఏర్పాటు చేశామన్నారు. తెలంగాణ క్రీడా వ్యవస్థను మరింత బలోపేతం చేసే దిశగా నిధుల సమీకరణ కోసం స్పోర్ట్స్ డెవలప్మెంట్ ఫండ్ ను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్ స్పోర్ట్స్ యూనివర్సిటీ, యంగ్ ఇండియా స్పోర్ట్స్ అథారిటీని నూతనంగా ఏర్పాటు చేశామని మంత్రి తెలియజేశారు. స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ ద్వారా పాఠశాల స్థాయి నుండే క్రీడా వ్యవస్థ బలోపేతానికి కృషి చేస్తున్నామన్నారు. అదేవిధంగా బాలికలకు, పారా అథ్లెట్ ల కోసం ప్రత్యేక శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. స్పోర్ట్స్ స్కూల్లోని క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో రాణించేందుకు లౌబరో యూనివర్సిటీ, కొరియా నేషనల్ స్పోర్ట్ యూనివర్సిటీ వంటి సంస్థలను భాగస్వాములుగా చేసే ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. తెలంగాణలోనే 119 నియోజకవర్గాల్లో మినీ స్టేడియాలు, గ్రామాల్లో క్రీడా మైదానాల ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. వెయ్యి ఎకరాల్లో శాటిలైట్ స్పోర్ట్స్ సిటీని ఏర్పాటు చేసి తద్వారా ఒలంపిక్, అంతర్జాతీయ స్థాయి క్రీడా ఈవెంట్లకు ఆతిథ్య కేంద్రంగా హైదరాబాదును తీర్చిదిద్దడమే లక్ష్యమన్నారు. స్పోర్ట్స్- టెక్ స్టార్టప్ లు టూరిజం లాంటివి అన్నీ టీ- హబ్, టి.ఎస్- ఐ పాస్ భాగస్వామ్యంతో ముందుకు సాగుతున్నాయన్నారు. అథ్లెట్ ల సంక్షేమానికి మా ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. వారికోసం గ్రేడెడ్ ఇంటెన్సివ్ లు, ఇన్సూరెన్సు, గురువందనం లాంటి స్కీములు ప్రవేశపెట్టడం జరిగిందని తెలిపారు. క్రీడా వ్యవస్థను బలోపేతం చేయడం కోసం కోచింగ్ మౌలిక సదుపాయాలు ఇన్నోవేషన్ అథ్లెట్ డెవలప్మెంట్ రంగాల్లో తోడ్పాటుకు భాగస్వాములు కావడానికి ఈ వేదిక ద్వారా ఆహ్వానిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా జయేష్ రంజన్, ఇతర అధికారులు, క్రీడారంగ ప్రముఖులను శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ శాఖ మంత్రి, ఇండియన్ క్రికెట్ టీం మాజీ కెప్టెన్ అజారుద్దీన్, తెలంగాణ ఒలంపిక్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఏ.పీ జితేందర్ రెడ్డి,స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ చైర్మన్ శివసేనారెడ్డి,స్పోర్ట్స్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జయేశ్ రంజన్, మాజీ క్రికెటర్లు అనిల్ కుంబ్లే,అంబటి రాయుడు, బ్యాడ్మింటన్ క్రీడాకారులు పుల్లెల గోపీచంద్ పీ.వీ సింధు, జ్వాలా గుత్తా, స్పోర్ట్స్ సీనియర్ జర్నలిస్ట్ బాలా మజుందార్, స్పోర్ట్స్ హబ్ మెంబర్ వితాదాని తదితరులు పాల్గొన్నారు.

## 17 నుంచి రాష్ట్రపతి శీతాకాల విడిది



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము దక్షిణాది శీతాకాల విడిది ఖరారైంది. ఈ నెల 17 నుంచి 22వ తేదీ వరకు హైదరాబాద్ బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో ఆమె విడిది చేయనున్నారు. 19న రామోజీ ఫిల్మ్ సిటీలో జరిగే కార్యక్రమంలో పాల్గొంటారు. 20న గచ్చిబౌలిలోని శాంతి సరోవర్లో గ్లోబల్ పీస్ కమిటీ ఆధ్వర్యంలో జరిగే కార్యక్రమాలకు హాజరవుతారు. 21న వివిధ వర్గాల ప్రతినిధులతో సమావేశం అవుతారు. అనంతరం నిర్వహించే తేనీటి విందులో పాల్గొంటారు. 22న ఉదయం ఢిల్లీకి బయలుదేరి వెళ్తారు.

## పదో తరగతి పరీక్షల షెడ్యూల్ విడుదల

● మార్చి 14 నుంచి ఏప్రిల్ 13 వరకు పదో తరగతి పరీక్షలు
● ప్రతి పరీక్షకు మూడు రోజుల గ్యాప్.. విద్యార్థుల ఒత్తిడికి చెక్
● ఉదయం 9.30 నుంచే ఎక్కువ పరీక్షలు.. సైన్స్‌కి ప్రత్యేక సమయం
● వొకేషనల్, ఓపెన్ స్కూల్ విద్యార్థులకూ అదే షెడ్యూల్




తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణలో పదో తరగతి విద్యార్థులకు కీలకమైన ఎస్ఎస్సీ పరీక్షల షెడ్యూల్‌ను రాష్ట్ర విద్యాశాఖ విడుదల చేసింది. 2026 మార్చి నెల 14వ తేదీ నుంచి ఏప్రిల్ 13వ తేదీ వరకు పదో తరగతి పబ్లిక్ పరీక్షలను నిర్వహించనున్నట్లు తెలంగాణ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ మంగళవారం అధికారికంగా ప్రకటించింది. పరీక్షల నిర్వహణకు సంబంధించి పూర్తి టైమ్‌టేబుల్‌ను విడుదల చేస్తూ, విద్యార్థులపై ఒత్తిడి తగ్గించేలా ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ షెడ్యూల్ ప్రకారం ప్రతి పరీక్షకు మధ్య మూడు రోజుల గ్యాప్‌ను కల్పించారు. దీని ద్వారా విద్యార్థులు ఒక పరీక్ష నుంచి మరో పరీక్షకు సమగ్రంగా సిద్ధమయ్యే అవకాశం ఉంటుందని బోర్డు పేర్కొంది. గతంలో ఒకటి లేదా రెండు రోజుల గ్యాప్‌తో పరీక్షలు నిర్వహించడం వల్ల విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురవుతున్నారని, ఆ పరిస్థితిని దృష్టిలో ఉంచుకునే ఈసారి గ్యాప్‌ను పెంచామని అధికారులు వెల్లడించారు.

మార్చి 14న మొదటి భాష పరీక్షతో ఎస్ఎస్సీ పరీక్షలు ప్రారంభమవుతాయి. ఆ తర్వాత రెండో భాష, మూడో భాష (ఆంగ్లం), గణితం, సైన్స్ (ఫిజికల్ సైన్స్, బయాలజికల్ సైన్స్), సామాజిక శాస్త్రం పరీక్షలు వరుసగా నిర్వహిస్తారు. ఏప్రిల్ 13న చివరిగా సోషల్ స్టడీస్ పరీక్షతో పదో తరగతి పబ్లిక్ పరీక్షలు ముగియనున్నాయి. ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు ఎక్కువ భాగం పరీక్షలు జరుగుతాయని బోర్డు స్పష్టం చేసింది. సైన్స్ అంశాలకు సంబంధించిన పరీక్షలకు నిర్ణీత సమయం కొద్దిగా భిన్నంగా ఉంటుందని అధికారులు తెలియజేశారు. వృత్తి విద్య (వొకేషనల్) విద్యార్థులు, ఓపెన్ స్కూల్ విద్యార్థులకు కూడా ఇదే షెడ్యూల్ వర్తిస్తుందని పేర్కొన్నారు.

పరీక్షల నిర్వహణలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని బోర్డు అధికారులు తెలిపారు. అన్ని పరీక్ష కేంద్రాల్లో సీసీటీవీ కెమెరాలు, ఫ్లయింగ్ స్క్వాడ్‌లు ఏర్పాటు చేయడంతో పాటు, ప్రశ్న పత్రాల గోప్యతకు ప్రత్యేక భద్రతా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. అలాగే హాల్‌టికెట్ల పంపిణీ, పరీక్ష కేంద్రాల కేటాయింపును ముందుగానే పూర్తి చేస్తామని తెలిపారు. విద్యార్థులు పరీక్షల టైమ్‌టేబుల్‌ను గమనించి, ప్రణాళికబద్ధంగా చదువు కొనసాగించాలని అధికారులు సూచించారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహించడమే లక్ష్యంగా ఈ షెడ్యూల్‌ను రూపొందించినట్లు బోర్డు స్పష్టం చేసింది.

**హైదరాబాద్‌లో నేటి నుంచి**

## బయో అగ్రి 2025 సదస్సు

● రామోజీఫిల్మ్ సిటీలో బయో-అగ్రి ఇన్‌పుట్ ప్రొఫెషనల్స్ తో ఏర్పాటు
● జీవ వ్యవసాయాన్ని ప్రొత్సహించడం కోసం రెండు రోజుల సమావేశం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : బయోఅగ్రి ఇన్‌పుట్స్ ప్రొడ్యూసర్స్ అసోసియేషన్ బయోఅగ్రి 2025 యొక్క 5వ ఎడిషన్‌ను ప్రకటించింది. ఇది స్థిరమైన జీవ వ్యవసాయాన్ని ప్రోత్సహించడం కోసం రెండు రోజుల పాటు ఈ సదస్సు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమం 2025 డిసెంబర్ 10 %-%11 తేదీలలో హైదరాబాద్‌లోని రామోజీ ఫిల్మ్ సిటీలో జరగనుంది. సొసైటీల చట్టం కింద వ్యవసాయ జీవశాస్త్రం కోసం నమోదైన పురాతన సంస్థ అయిన బీఐపీఏ , సాంప్రదాయ వ్యవసాయ రసాయనాలపై ఆధారపడటాన్ని తగ్గించే సురక్షితమైన, స్థిరమైన మరియు జీవశాస్త్రపరంగా ఉత్పన్నమైన పరిష్కారాలను ముందుకు తీసుకెళ్లడానికి కట్టుబడి ఉన్న 100 కంటే ఎక్కువ క్రియాశీల సభ్యులను సూచిస్తుంది. నిబంధనలు, ఉత్పత్తి సాంకేతికతలు మరియు విధాన వాదనలలో నిపుణుల మార్గదర్శకత్వం ద్వారా అసోసియేషన్ దాని సభ్యులకు మద్దతు ఇస్తుంది. ఈ సంవత్సరం బయోఅగ్రి 2025 వ్యవసాయ-ఇన్పుట్ పరిశ్రమ నుండి 200 మందికి పైగా ప్రతినిధులకు ఆతిథ్యం ఇస్తుంది మరియు అత్యాధునిక సాంకేతికతలు వినూత్న జీవ పరిష్కారాలను ప్రదర్శించే 40 ప్రదర్శన స్టాళ్లను ఏర్పాటు చేస్తున్నారు. ప్రఖ్యాత నిపుణులు స్థిరమైన వ్యవసాయ పద్ధతులు, బయోటెక్నాలజీ ఆవిష్కరణలు, వాతావరణ స్థితిస్థాపకత అభివృద్ధి చెందుతున్న మార్కెట్ ధోరణులపై సెషన్లను అందిస్తారు. ఈ సమావేశం ప్రపంచ వాటాదారులు, పరిశ్రమ నాయకులు మరియు ఆవిష్కర్తలకు సమృద్ధిగా నెట్‌వర్కింగ్ అవకాశాలను అందిస్తుంది. వ్యవసాయ రంగాన్ని మార్చే తాజా సాంకేతికతలు, ఉత్పత్తులు మరియు సేవలను ఈ ఎక్స్‌పో హైలైట్ చేయనుంది.




# తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్..

### మూడు వేల డ్రోన్లతో గిన్నీస్ వరల్డ్ రికార్డు

హైదరాబాద్ : తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025 ముగింపు వేడుకలు.. ప్రపంచ దృష్టిని ఆకర్షించాయి. అత్యాధునిక సాంకేతికతను కేంద్రబిందువుగా చేసుకుని నిర్వహించిన మెగా డ్రోన్ షో తెలంగాణకు గిన్నీస్ వరల్డ్ రికార్డును తెచ్చిపెట్టింది. మొత్తం 3,000 డ్రోన్లు ఆకాశాన్ని అలంకరించడంతో, ఇప్పటి వరకూ ప్రపంచంలో ఎవ్వరూ సాధించని విజయం తెలంగాణ సాధించింది.




ఈ భారీ డ్రోన్ లైట్ షోను ప్రత్యేకంగా తెలంగాణ రైజింగ్2047 విజన్ ఆధారంగా రూపొందించారు. మొత్తం ప్రదర్శనలో ఒక దశ నుంచి మరో దశకు మారే విధంగా డ్రోన్లకు ఏఐ ఆధారిత ఆటో-సింక్ టెక్నాలజీని ప్రయోగించారు. అంతర్జాతీయ ప్రమాణాలలో నిర్వహించిన ఈ షో కేవలం టెక్నాలజీ ప్రదర్శన మాత్రమే కాకుండా, ప్రపంచానికి తెలంగాణ సామర్థ్యాలను చాటిచెప్పే ఒక గొప్ప ఉదాహరణగా నిలిచింది. ఇంతకుముందు గిన్నీస్ వరల్డ్ రికార్డు అబుదాబి పేరిట నమోదైంది. అక్కడ 2,131 డ్రోన్లు వినియోగించారు. ఆ రికార్డును అధిగమించేందుకు తెలంగాణ ప్రభుత్వం, టెక్ పార్ట్నర్ కంపెనీలు, స్టార్టప్స్ కలిసి క్రమపద్ధతిలో పనిచేశాయి.




ప్రదర్శన పూర్తయ్యాక గ్లోబల్ సమ్మిట్ ముగింపు కార్యక్రమానికి హాజరైన గిన్నీస్ వరల్డ్ రికార్డ్స్ అధికారుల బృందం తెలంగాణ డ్రోన్ షో ను రికార్డు బ్రేకింగ్ ఈవెంట్ గా అంగీకరించి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అధికారిక ధ్రువపత్రాన్ని అందజేసింది.

డ్రోన్ షో తర్వాత ఆకాశాన్ని ప్రకాశింపచేసిన గ్రాండ్ ఫైర్వర్క్స్ ప్రజలను ఆకట్టుకున్నాయి. అంతర్జాతీయ ప్రతినిధులు, టెక్ దిగ్గజాల ప్రతినిధులు, విద్యార్థులు వేల సంఖ్యలో పాల్గొని ఈ అద్భుత క్షణాలను కెమెరాల్లో బంధించారు.

# బీసీలు హక్కుదారులు

● పోరాటాల తోనే బీసీ ల డిమాండ్లు సాధిస్తాం ● తెలంగాణ బీసీ సంఘం గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడిగా మేడల అభిలాష్ గౌడ్ ● నియమించినట్లు ప్రకటించిన ఎంపి ఆర్ కృష్ణయ్య



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : బీసీలకు రాజ్యాంగ బద్ధమైన హక్కులు కల్పించాలని, బీసీలు బిచ్చగాళ్ళు కాదని హక్కుదారులని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్. కృష్ణయ్య అన్నారుజాతీయ బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్య ఆదేశాల మేరకు రాష్ట్ర అధ్యక్షుడు గవ్వల భారత్ కుమార్ మేడల అభిలాష్‌ను అధ్యక్షుడిగా నియమించారు. మంగళవారం హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో ఎంపీ కృష్ణయ్య, రాష్ట్ర అధ్యక్షుడు గవ్వల భారత్ కుమార్ ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు.

బీసీల హక్కుల సాధన కోసం కృషి చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతామని రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్య నేతృత్వంలో పని చేస్తామని తెలంగాణ బీసీ సంఘం గ్రేటర్ హైదరాబాద్ కొత్త అధ్యక్షుడు మేడల అభిలాష్ గౌడ్ తెలిపారు.

ఈ సందర్భంగా మాట్లాడిన అభిలాష్ గౌడ్ తమపై విశ్వాసం ఉంచి బాధ్యతలు అప్పగించిన జాతీయ అధ్యక్షుడు కృష్ణయ్య, జాతీయ కో ఆర్డినేటర్ ర్యాగ అరుణ్ కుమార్, రాష్ట్ర అధ్యక్షుడు గవ్వల భారత్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రవీణ్ కుమార్‌కి ధన్యవాదాలు తెలిపారు. బీసీ ఓట్లతో అధికారంలోకిచ్చుకున్న ప్రభుత్వం ఇప్పుడు వారిని అణగదొక్కడానికి చూస్తోందని ఆయన విమర్శించారు. బీసీలను విస్మరించే విధానాన్ని కొనసాగిస్తే రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ డిపాజిట్లు కూడా దక్కకుండా ఉంటాయని అభిలాష్ గౌడ్ హెచ్చరించారు. బీసీ హక్కుల కోసం పోరాటం మరింత ఉధృతం కానుందని స్పష్టం చేశారు.

### ముగిసిన తొలి విడత పంచాయతీ

# ఎన్నికల ప్రచారం

● తొలి విడత పంచాయతీ ఎన్నికల ప్రచారం ముగింపు
● ఎల్లుండి ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్
● 56 లక్షల మందికి పైగా ఓటర్లతో ఎన్నికల సమరం
● తొలి విడతలోనే 395 గ్రామ పంచాయతీలు ఏకగ్రీవం




తెలంగాణ బ్యూరో ప్రతినిధి : రాష్ట్రంలో గ్రామ పాలనకు సంబంధించి నిర్వహిస్తున్న పంచాయతీ ఎన్నికల తొలి విడత ప్రచారం సోమవారంతో ముగిసింది. ఎన్నికల ప్రచారం ముగియడంతో గ్రామాల్లో ఎన్నికల వాతావరణం నెలకొంది. తొలి విడత పోలింగ్ ఎల్లుండి ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు జరగనుంది. ఈ ఎన్నికల నిర్వహణకు ఎన్నికల అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. మొదటి విడతలో రాష్ట్రవ్యాప్తంగా 189 మండలాల్లోని 4,235 గ్రామ పంచాయతీలకు పోలింగ్ జరగనుంది. ఈ విడతలో మొత్తం 56 లక్షల 19వేల 430 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. వీరిలో 27 లక్షల 41 వేల 70 మంది పురుష ఓటర్లు ఉండగా, 28 లక్షల 78 వేల 159 మంది మహిళా ఓటర్లు ఉన్నారు. అదేవిధంగా 201 మంది ఇతర (థర్డ్ జెండర్) ఓటర్లు కూడా ఉన్నట్లు అధికారులు తెలిపారు.

ఎన్నికల నిర్వహణ కోసం 37,562 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఓటర్లు సులభంగా ఓటు వేయడానికి అవసరమైన అన్ని మౌలిక వసతులు కల్పించినట్లు ఎన్నికల సంఘం వెల్లడించింది. పోలింగ్ ప్రక్రియ పూర్తయిన అదే రోజు మధ్యాహ్నం ఓట్ల లెక్కింపు చేపట్టి, అనంతరం ఫలితాలను ప్రకటించనున్నారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా కఠిన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ నేపథ్యంలో ఈరోజు సాయంత్రం 6 గంటల నుంచి ఎల్లుండి సాయంత్రం 6 గంటల వరకు మద్యం దుకాణాలు, బెల్ట్ షాపులను మూసివేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఇదిలా ఉండగా, తొలి విడతలోనే 395 గ్రామ పంచాయతీలు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు అధికారులు వెల్లడించారు. ఎక్కడా పోటీ లేకుండా గ్రామ పాలక మండళ్లు ఎంపిక కావడంతో ఆయా గ్రామాల్లో ఎన్నికల నిర్వహణ అవసరం లేకుండా పోయింది. మిగిలిన గ్రామ పంచాయతీలలో పోలింగ్ జరగనుండగా, ప్రజల తీర్పుతో గ్రామ పాలనలో కొత్త అధ్యాయానికి నాంది పడనుంది.

## రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టుల జనచైతన్య యాత్రలు

### -టీడబ్ల్యూజేఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షుడు మామిడి సోమయ్య




తెలంగాణ బ్యూరో ప్రతినిధి : జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్)వ్యవస్థాపక అధ్యక్షుడు, రాష్ట్ర కన్వీనింగ్ కమిటీ కన్వీనర్ మామిడి సోమయ్య డిమాండ్ చేశారు. జర్నలిస్టుల కనీస సమస్యలను ఈ నెలాఖరుగా పరిష్కరించకపోతే జనవరిలో రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టుల జనచైతన్య యాత్ర నిర్వహించి, వందలాది మందితో ఛలో హైదరాబాద్ కార్యక్రమం చేపడతామని ఆయన హెచ్చరించారు. మంగళవారం కుత్బుల్లాపూర్ మండలంలోని సూరారం అంబేద్కర్ భవన్ లో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ మేడ్చల్-మల్కాజ్ గిరి జిల్లా మూడవ మహాసభ ఘనంగా జరిగింది. ఫెడరేషన్ రాష్ట్ర కో-కన్వీనర్ తన్నీరు శ్రీనివాస్ అధ్యక్షత జరిగిన ఈ మహాసభలో మామిడి సోమయ్య ముఖ్యఅతిథిగా పాల్గన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జర్నలిస్టుల హక్కుల సాధనే ధ్యేయంగా ఏర్పడిన టీడబ్ల్యూజేఎఫ్ ఏ ఒక్క వ్యక్తికి సంబంధించినది కాదనీ,ఏ ఒక్క రాజకీయ పార్టీకి,పత్రికకు అనుబంధం కాదని స్పష్టం చేశారు. ఫెడరషషన్ లో జర్నలిస్టులందరికీ సమాన హక్కులు, బాధ్యతలున్నాయని చెప్పారు. ఈమధ్య కొంతమంది స్వార్థపరులు సంఘాన్ని విచ్ఛిన్నం చేయడానికి కుట్రలు పన్నుతున్నారని, సంఘం మనుగడకే ప్రశ్నార్థకంగా మారుతున్నారని ఆయన ధ్వజమెత్తారు. ఈ మహాసభలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జెమినీ నాగరాజు గౌడ్, జగదీశ్వర్ గుప్తా, కుత్బుల్లాపూర్ కార్యదర్శి గోవింద రావు, వర్కింగ్ ప్రసిడెంట్ శివ,మాజీ సర్పంచ్ కావలి గణేష్, తదితరులు పాల్గన్నారు.

# 90 శాతం సర్పంచ్ సీట్లు కాంగ్రెస్‌దే...

### టీపీసీసీ చీఫ్ సంచలన వ్యాఖ్యలు!

హైదరాబాద్ : గ్రామ సర్పంచ్ ఎన్నికల్లో 90 శాతం కాంగ్రెస్ అభ్యర్థులే విజయం సాధించబోతున్నట్టు చెప్పారు.. టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్. మా స్వగ్రామంలోనూ సర్పంచ్ పదవి ఏకగ్రీవం అయ్యిందనీ.. గ్రామాల్లో మరిన్ని ఏకగ్రీవాలు పెరుగుతాయని అన్నారాయన. ఇక గ్లోబల్ సమ్మిట్ అనుకున్న దానికంటే ఎక్కువ పెట్టుబడులు సాధిస్తోందని అన్నారు. రాష్ట్రానికిది శుభ సూచికంగా దీన్ని భావిస్తున్నట్టు చెప్పారు మహేష్ గౌడ్. దూరదృష్టితో సీఎం రేవంత్ ఫ్యూచర్‌సిటీ నిర్మిస్తున్నారనీ.. ఎన్నో పెద్ద పెద్ద సంస్థలు ఇక్కడి పెట్టుబడులు పెట్టడానికి పోటీ పడుతున్నట్టు చెప్పారు మహేష్ గౌడ్. ప్రపంచ దేశాలు నివ్వెర పోయేలా.. గ్లోబల్ సమ్మిట్ జరుగుతున్నట్టు చెప్పుకొచ్చారాయన. సీఎం రేవంత్ రెడ్డి రూపొందిస్తున్న భారత్ ఫ్యూచర్ సిటీ ప్రాజెక్టుపై ప్రత్యేకంగా ప్రస్తావిస్తూ, ఇది తెలంగాణ అభివృద్ధి పథకంలో మైలురాయిగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఆధునిక మౌలిక సదుపాయాలతో, ప్రపంచ స్థాయి సాంకేతికతతో కూడిన ఈ ఫ్యూచర్ సిటీకి అనేక అంతర్జాతీయ కంపెనీలు ఆసక్తి చూపుతున్నాయని తెలిపారు. ఈ సమ్మిట్ తెలంగాణ ఆర్థిక వ్యవస్థకు బలమైన పునాది వేస్తుందని, భవిష్యత్తు ఉద్యోగావకాశాలకు పెద్ద దిక్సూచి అవుతుందని వ్యాఖ్యానించారు. ప్రతి జిల్లాలో తెలంగాణ తల్లి విగ్రహాల ప్రతిష్టాపనపై స్పందిస్తూ, ఇది తెలంగాణ ప్రజల గౌరవానికి ప్రతీక అని, ఈ నిర్ణయాన్ని అందరూ స్వాగతిస్తున్నారని ఆయన అన్నారు. అయితే బీఆర్ఎస్ పది సంవత్సరాలు అధికారంలో ఉన్నా తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేయలేదని ప్రశ్నించారు. తెలంగాణ సాంప్రదాయం, గౌరవం, స్వాభిమానాన్ని కాపాడాల్సిన బాధ్యత ఉన్నప్పుడు, ఎందుకు విగ్రహాన్ని ప్రతిష్ఠించలేకపోయారో అడగాలని ఆయన పేర్కొన్నారు.తెలంగాణ ఉద్యమ గీతం అయిన 'జయ జయహే తెలంగాణ'ను అధికారంలో ఉన్న బీఆర్ఎస్ గౌరవించలేదని, దానిని విస్మరించి చరిత్రలో తప్పు చేశారని మహేష్ గౌడ్ విమర్శించారు. టీఆర్ఎస్ ఇప్పుడు బీఆర్ఎస్‌గా మారినా ప్రజల్లో ప్రభావం కోల్పోయిందని, బీఆర్ఎస్ పార్టీ ఖేల్ ఖతం దుకాణం బంద్ అంటూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు గురించి మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ చేసిన చారిత్రక నిర్ణయాన్ని గుర్తు చేశారు. సోనియా గాంధీ సంకల్పం లేకపోతే తెలంగాణ కల సాకారమయ్యేదేమీ కాదని చెప్పారు. ఆ సమయంలో బీఆర్ఎస్‌కు ఉన్న ఇద్దరు ఎంపీలు మాత్రమే పోరాడితే రాష్ట్రం వచ్చేదా? అని ప్రశ్నించారు. యూపీఏ ప్రభుత్వం మొత్తం కలిసి పోరాడినందువల్లే తెలంగాణ ఆవిర్భవించిందని మహేష్ గౌడ్ పేర్కొన్నారు.

# మీ సేవలో ఫేక్ సర్టిఫికెట్ డ్రామా

### ఎన్నికల హడావుడిలో సంతకం చేశానన్న తహాశీల్దార్!

హైదరాబాద్ తెలంగాణలో లోకల్ బాడీ ఎలక్షన్‌లో చిత్ర విచిత్రాలు చోటు చేసుకుంటున్నాయి. నామినేషన్ల పర్వంలో అధికారుల తప్పిదాలు బయటికి వస్తున్నాయి. తెలంగాణలో లోకల్ బాడీ ఎలక్షన్‌లో చిత్ర విచిత్రాలు చోటు చేసుకుంటున్నాయి.

నామినేషన్ల పర్వంలో అధికారుల తప్పిదాలు బయటికి వస్తున్నాయి. కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో తప్పుడు కుల సర్టిఫికెట్ వ్యవహారం కలకలం రేపింది. కాగజ్‌నగర్ మండలం కోసిని గ్రామ పంచాయతీలో మూడో విడత ఎన్నికలు జరగనున్నాయి.

సర్పంచ్ అభ్యర్థిగా అక్తర్ బేగమ్ బీసీడి మాలీ కులం సర్టిఫికెట్ ఇచ్చింది. ముస్లిం మహిళకు బీసీ ఈ ముస్లిం అని ఉండాలి. దీంతో ఆమెను అధికారులు తిప్పి పంపించారు. గంట వ్యవధిలో ఆ మహిళ బీసీఈ సర్టిఫికెట్‌తో నామినేషన్ వేయడానికి వచ్చింది. ఇంత తొందరగా కులం సర్టిఫికెట్ రావడంపై అధికారులు ఉన్నతాధికారులకు సమాచారం అందించారు.

సర్టిఫికెట్‌పై అధికారులు విచారణ చేపట్టారు. మీసేవలో బీసీ డీగా తప్పుడు అప్‌లోడ్ చేసినట్లు గుర్తించారు. కాగజ్ నగర్ తాహాశీల్దార్ మధుకూర్ ఆ సర్టిఫికెట్ జారీ చేశారు. ముస్లిం పేరు ఉన్నా చూడకుండా మాలి కులం సర్టిఫికెట్ ఇచ్చారు. నామినేషన్ వేయకుండా ఆ మహిళ మీ సేవ వద్దకు వెళ్లింది. మీసేవ నిర్వాహకుడు ఫేక్ సర్టిఫికెట్ బీసీ అని వెంటనే తయారు చేసి ఇచ్చాడు. ఎన్నికల్లో బిజీగా ఉండటంతో చూడకుండా సంతకం చేశామని కాగజ్ నగర్ ఎమ్మార్వో మధుకర్ వివరణ ఇచ్చారు. మీసేవ కేంద్రాలతో అధికారులు కుమ్మక్కై తప్పుడు కులం సర్టిఫికెట్లు జారీ చేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.

## దళితులకు అన్యాయం జరిగినా పట్టించుకోని పోలీసులు

● అట్రాసిటీ కేసు నమోదు చేయకుండా ఎందుకు నిర్లక్ష్యం చేశారు
● ఫిర్యాదు చేసినప్పటికీ ఏసిపి నిర్లక్ష్యంగా వ్యవహరించారు
● పోలీసు అధికారుల తీరుపై నిరసన వ్యక్తం అవుతుంది
● రాష్ట్ర బిజెపి ఎస్సీ సెల్ అధ్యక్షుడు క్రాంతి కిరణ్




తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: రైజింగ్ తెలంగాణ" పేరుతో గ్లోబల్ సమ్మిట్ నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెద్ద పెద్ద భవనాలు చూపిస్తూ, విదేశీ పెట్టుబడులంటూ ప్రజలను మోసం చేస్తున్నారే తెలంగాణ బిజెపి ఎస్సీ సెల్ అధ్యక్షుడు క్రాంతి కిరణ్ విమర్శించారు. సోమవారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ రాష్ట్రంలో దళితులపై జరుగుతున్న అన్యాయం, వివక్ష, వేధింపులపై మాత్రం పట్టించుకునే పాపానపోలేదన్నారు. దళిత సంక్షేమం, దళిత మహిళల భద్రత- ఇవన్నీ ఈ "రైజింగ్ తెలంగాణ"లో పూర్తిగా సింకింగ్ అవుతున్న వాస్తవాలు తెలిపారు. జూన్ నెలలో ఎన్. మల్లిక అనే షెడ్యూల్డ్ కులాల (మాదిగ) మహిళ మీర్‌చౌక్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు ఇవ్వడానికి ప్రయత్నించిందన్నారు. ఆమె భర్త బీసీ (యాదవ) కులానికి చెందినవారు. వీరి కులాంతర వివాహాన్ని కారణంగా చూపుతూ.., స్థానికంగా జైన్ సమాజానికి చెందిన జగ్జీవన్ జైన్, అమిత్ జైన్ తదితరులు ఆమెను నిరంతరం వేధించగా, బెదిరింపులకు గురిచేస్తున్నారని ఆమె స్పష్టంగా వెల్లడించిందన్నారు. మల్లిక అనేక సార్లు పోలీస్ స్టేషన్‌కు వెళ్లి, తాను షెడ్యూల్డ్ కులానికి చెందిన మహిళనని, తనపై జరుగుతున్న వేధింపులు%-%అత్యాచారాలను అట్రాసిటీ చట్టం కింద నమోదు చేయాలని పదేపదే విజ్ఞప్తి చేసింది. అయినా కూడా, స్థానిక పోలీస్ ఇన్స్పెక్టర్ ఆరు నెలలుగా కేసు నమోదు చేయకుండా కాలయాపన చేస్తున్నాడని తెలిపారు. ఇంతకుమించి, అదే మీర్‌చౌక్ పరిధి ఏసిపి ఆమెకు స్పష్టంగా, "బాధిత మహిళ షెడ్యూల్డ్ కులానికి చెందిన వ్యక్తి కాదని%"% అందుకే కేసు బుక్ చేయడం లేదని చెప్పాడనే విషయాన్ని ఆమె బాధతో వెల్లడించిందన్నారు. నిన్న టీవీ డిబేట్‌లో పాల్గొన్న బాధిత మహిళ, ఏసిపి తనపై చేసిన అనుచిత వ్యాఖ్యలు మరియు బెదిరింపుల అంశాన్ని బహిర్గతం చేసింది. ఆమె చెప్పిన ప్రకారం, తన సమస్యపై మాట్లాడేందుకు %బాజూ% నేరుగా ఫోన్ చేసి, తన దగ్గరకు నేరుగా రావాలని, అప్పుడే సమస్యను పరిష్కరిస్తానంటూ సూచించినట్లు తెలిపిందన్నారు. ఈ ఆరోపణల నేపథ్యంలో, స్థానిక పోలీస్ అధికారుల ధోరణిపై తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. ఏసీబీ చేసిన అసహ్యకరమైన, లైంగిక వేధింపుల వ్యాఖ్యలతో బాధిత మహిళ తీవ్రంగా మానసికంగా కుంగిపోయి, నిన్న న్యూస్ ఛానల్ ముందు తన ఆవేదనను వెల్లడించిందన్నారు. తరువాత, భారతీయ జనతా పార్టీ %బాజ% మోర్చా ప్రతినిధి బృందం ఆమెను కలిసి పరిస్థితుల గురించి వివరంగా తెలుసుకుంది. బాధిత మహిళ చూపించిన సాక్ష్యాల ప్రకారం- పోలీస్ డిపార్ట్‌మెంట్ కావాలనే ఆమెను షెడ్యూల్డ్ కులానికి చెందని వ్యక్తిగా చూపిస్తూ, అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేయకుండా ఆరు నెలలుగా ఉద్దేశపూర్వకంగా ఆలస్యం చేస్తోందన్నారు., ఒక దళిత మహిళను బీసీ సామాజిక వర్గానికి చెందిన వారని తప్పుడు ప్రచారం చేస్తూ కేసు నమోదు చేయకుండా ఉద్దేశపూర్వకంగా ఆలస్యం చేసిన సంబంధిత పోలీసు అధికారులపై కూడా తక్షణ చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని డిమాండ్ చేశారు.

## తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్

### దేవాదాయ శాఖ సేవలకు మంత్రి సురేఖ అభినందన



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025లో దేవాదాయ శాఖ తరపున విశేష సేవలు అందించిన స్టేట్ ఎండోమెంట్ డిపార్టుమెంట్ సిబ్బందిని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అభినందించారు. ప్యానెల్ డిస్కషన్ అనంతరం మంగళవారం ఎండోమెంట్ కమిషనర్ హరీష్ నేతృత్వంలో పనిచేసిన సిబ్బందిని మంత్రి ప్రత్యేకంగా పలకరించి శ్లాఘించారు. సమ్మిట్ నిర్వహణలో శాఖ తీసుకున్న బాధ్యతలకు ప్రశంసలు అందుతూ, భవిష్యత్తులో కూడా ఇదే ఉత్సాహంతో పనిచేసి డిపార్టుమెంటుకు మరింత పేరు తీసుకురావాలని సురేఖ సూచించారు. మంత్రి ఆత్మీయతకు కృతజ్ఞతలు తెలుపుతూ కమిషనర్ హరీష్‌తో పాటు సిబ్బంది మంత్రి సురేఖకు నమస్కారం తెలిపారు. దేవాదాయ శాఖ కృషి గ్లోబల్ సమ్మిట్ విజయానికి తోడ్పడిందని అధికారులు భావిస్తున్నారు.

## మహా లక్ష్మీ స్కీమ్‌కు రెండు ఏళ్లు

● ఆర్టీసీలో ఉచిత ప్రయాణం 251 కోట్ల మహిళలకు ప్రయోజనం
● శుభాకాంక్షలు తెలియజేసిన మంత్రి పొన్నం ప్రభాకర్

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రముఖ సామాజిక సంక్షేమ కార్యక్రమం 'మహా లక్ష్మీ' పథకం అమలు ప్రారంభమై నేడు రెండేళ్లు పూర్తి చేసుకుంది. డిసెంబర్ 9, 2023న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రారంభమైన ఈ పథకం, రాష్ట్రంలోని మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణాన్ని అందిస్తోంది.

ఈ రెండు సంవత్సరాల్లో మొత్తం 251 కోట్ల ప్రయాణాలు నమోదయ్యాయని, వాటి విలువ సుమారు ?8459 కోట్లకు చేరిందని ప్రభుత్వం వెల్లడించింది. ప్రముఖమైన ఈ పథకం లక్షలాది కుటుంబాల్లో జీవన నాణ్యత, సంచలనాత్మక మార్పుకు దారి తీసిందని రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.

సమాజ మార్పుకు దారి తీసిన మహా లక్ష్మీ యోజన

ఉచిత బస్సు ప్రయాణం ద్వారా మహిళలు ఉద్యోగాలు, విద్య, వైద్యం, మార్కెట్ యాక్సెస్, దేవాలయ దర్శనాలు, కుటుంబ బంధాల బలపరిచే అవకాశాలను పొందగలుగుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. మహిళల అడుగు బయటికి రావడం పెరిగి, ఆత్మవిశ్వాసం మరింత బలపడిందని తెలిపారు.

"బస్సుల్లో ప్రయాణించే మహిళలు మాత్రమే కాదు, బస్సుల యజమానులుగా మారుతున్న మహిళల కాలాన్ని తెలంగాణ ప్రారంభించింది" అని మంత్రి అన్నారు. ఈ పథకం మహిళా సాధికారతకు ప్రతీకగా నిలిచిందని పేర్కొన్నారు.

### జీఎంహెచ్ఎంసీ వార్డుల సంఖ్య పెంపు

# తెలంగాణ సర్కార్ కీలక నిర్ణయం

### 150 నుండి 300 డివిజన్లకు పెంపు

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. జీహెచ్ఎంసీ వార్డులను 300కు పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం జీహెచ్ఎంసీలో 150 వార్డులు ఉండగా.. 300కు పెంచుతూ గెజిట్ నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. ఇటీవలే నగర పరిధిలోని 27 మున్సిపాలిటీలను జీహెచ్ఎంసీలో విలీనం చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో జీహెచ్ఎంసీ కమిషనర్ వార్డు రీఆర్గనైజేషన్ స్టడీ రిపోర్టు ఆధారంగా ప్రభుత్వం వార్డుల సంఖ్య పెంచుతూ నిర్ణయం తీసుకుంది. 27 అర్బన్ లోకల్ బాడీల డేటాను పరిశీలించి ప్రభుత్వానికి నివేదికను కమిషనర్ సమర్పించారు. ఈ అధ్యయనం సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ ఆధ్వర్యంలో చేపట్టింది.

జీహెచ్ఎంసీ పరిధిలో పెరిగిన జనాభా, పట్టణ విస్తరణను పరిగణనలోకి తీసుకుని జీహెచ్ఎంసీ చట్టం 1955(సెక్షన్ 8, సెక్షన్ 5) నిబంధనల ప్రకారం కొత్త వార్డుల సంఖ్యను ఖరారు చేసింది. ముద్రణ శాఖకు 500 ప్రతులను అందించాలని కూడా సూచించారు. జీహెచ్ఎంసీలో వార్డుల పునర్విభజన, భవిష్యత్తులో జరగబోయే కార్పొరేషన్ ఎన్నికలకు కీలకంగా మారనుంది. గెజిట్ విడుదల అయిన తర్వాత వారం పాటు అభ్యంతరాలకు అవకాశం ఇవ్వనుంది. ఆ తర్వాత మార్పులు, చేర్పులు చేసి నోటిఫికేషన్ ఫైనల్ చేయనుంది.

## గ్లోబల్ సమ్మిట్‌లో లోకల్ అట్రాక్షన్

### ఇందిరమ్మ చీరతో మంత్రి కొండా సురేఖ



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణ రైజింగ్... గ్లోబల్ సమ్మిట్ లో రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ లోకల్ అట్రాక్షన్ గా నిలిచారు. గ్లోబల్ సమ్మిట్‌లోకి మంత్రి సురేఖ ఇందిరమ్మ చీరలో అడుగు పెట్టిన క్షణం మొదలు... అందరూ ఆత్మీయంగా ఆమెను పలకరించారు. తొలుత డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, పొంగులేటి, జూపల్లి కృష్ణారావు తదితరులు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి, ఇతర మంత్రివర్గ సహచరులుతో తెలంగాణ తల్లి విగ్రహం లాంఛ్ చేసిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమెను కలిసిన ప్రతి ఒక్కరూ... సురేఖక్క... ఇందిర్మమ్మ చీర బాగుంది అంటూ కితాబిచ్చారు. అటుతర్వాత మంత్రి సురేఖ దేవాదాయ, అటవీ, పర్యావరణ విభాగానికి సంబంధించిన ప్యానెల్ డిస్కషన్ లో పాల్గొన్నారు. సమ్మిట్ తర్వాత వివిధ స్టాల్స్ ను పరిశీలిస్తున్న సందర్భంలో మంత్రి సురేఖతో... అందరూ సెల్ఫీలు తీసుకునేందుకు ఆసక్తి చూపించారు. సురేఖమ్మ... ఇందిరమ్మ చీర అదుర్స్ అంటూ చెప్పుకొచ్చారు.

## ఎమ్మెల్సీ కవిత నీకు ఆత్మహత్యే శరణ్యం

● బంగారం షాపులో నీ వసూల్ గురించి ఎవరికి తెలియదు
● నీ భర్త వేలకోట్ల భూకుంభకోణానికి పాల్పడ్డాడు ● ఏం రేవంత్ రెడ్డి ఎమ్మెల్సీ కవితపై దృష్టి సారించాలి ● మాజీ మంత్రి హరీష్ రావును పార్టీ నుండి పంపించే యత్నం ● కేటీఆర్ ను జైలుకు పంపించి పార్టీ కబ్జా చేయాలని చూస్తున్నావు

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత కామెంట్స్ పై కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై ఎమ్మెల్సీ కవిత వాస్తవపు ఆరోపణలు చేశారని విమర్శించారు. కవిత వ్యాఖ్యలను ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఖండించారు. తెలంగాణాలో తిరిగేందుకు ఏం హక్కు ఉందని ప్రశ్నించారు ఢిల్లీలో అప్పటి ముఖ్యమంత్రి కేజ్రీవాల్ ను నాశనం చేశావ్ అని అన్నారు. చివరికి ఇంట్లో కుక్క పేరు కూడా విస్కీ అని పెట్టుకున్నావ్ తను నీకేమైనా సిగ్గు ఉందా అని ప్రశ్నించారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సహాయంతో కేటీఆర్ ను జైలుకు పంపించడానికి ప్రయత్నిస్తుందన్నారు. ఆ తర్వాత బిఆర్ఎస్ పార్టీ నుండి గెలిచి రాష్ట్రాన్ని దోచుకోవాలి అని కవిత ప్రయత్నిస్తుందన్నారు. ఇక్కడ కేసీఆర్, కేటీఆర్ లను నాశనం చేయాలని చూస్తున్నావన్నారు. పదేళ్ళలో కవితకు బీసీలు గుర్తుకు రాలేదు పార్టీ నుండి బహిష్కరించగానే బీసీ వాదాన్ని ఎత్తుకొని ఊరేగుతుందన్నారు.కేవలం బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలను టార్గెట్ చేసి, ఎవరిని కాపాడుతున్నావ్ అని ప్రశ్నించారు.నన్ను వ్యక్తిగతంగా టార్గెట్ చేస్తే, నీ చిట్టా మొత్తం బయట పెడతానన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గంలోని బాలానగర్ లోని 20,21 సర్వే నంబర్ లో నీ భర్తకు స్థలం ఎలా వచ్చిందని ప్రశ్నించారు. పదేళ్ళలో జాగృతి పేరుతో బంగారు బతుకమ్మ పేరుతో కోట్ల రూపాయలు దోచుకుంది,హైదరాబాద్ ఎమ్మెల్యేలు దొంగలు అంటున్నావు, నువ్వు ఏమైనా సొక్కమైన దానివా అని ప్రశ్నించారు.

లిక్కర్ కుంభకోణంలో జైలుకు వెళ్లిందా నువ్వా మేమా అని ఎదురు సవాల్ విసిరారు.గతంలో తండ్రిని అడ్డం పెట్టుకొని సంపాదించావు, ఇప్పుడు రేవంత్ రెడ్డిని అడ్డం పెట్టుకొని సంపాదిస్తున్నావు అయితే దీనిని రేవంత్ రెడ్డి గమనించాలని సూచించారు.హైదర్ నగర్ లోని 163 సర్వే నంబర్ లో స్థలాన్ని పేదల కొరకు రెగ్యులరైజ్ చేయటానికి అడ్డంపడింది నువ్వు కాదా అని ప్రశ్నించారు. చిత్త శుద్ధి ఉంటే, కేసీఆర్ బిడ్డ అయ్యి ఉంటే డైరెక్ట్ గా స్పీకర్ ను కలిసి ఎమ్మెల్సీ రాజీనామా చేసిన పదవికి ఆమోదించుకోవాలని డిమాండ్ చేశారు. అమెరికా నుండి దోచుకొని తినటానికి వచ్చింది నువ్వు,అధికారంలో ఉన్న కాంగ్రెస్ గురించి మాట్లాడకుండా, ప్రతిపక్షంలో ఉన్న బిఆర్ఎస్ ఎమ్మెల్యేలను టార్గెట్ చేసుకుని మాట్లాడుతున్నావ్ అన్నారు.హైదరాబాద్ నగరంలో నువ్వు చేసిన కబ్జాల పై పోరాటం చేస్తాని, తెలంగాణ ఉద్యమం చేసినట్లు మేము ఏనాడు చెప్పుకోలేదన్నారు. కవిత ఇప్పటికైనా పద్ధతి మార్చుకోవాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సూచించారు.

## జనరల్ స్థానాలలో బీసీ అభ్యర్థులు

● పార్టీలకతీతంగా అందరినీ గెలిపించాలి ● మోసం చేసిన పార్టీలకు బుద్ధి చెపుదాం ● సర్పంచ్ సీట్లను అత్యధికంగాగెలుచుకుని బీసీల ఐక్యత చాటుదాం
● బీసీ శ్రేణులకు బిసి జేఏసీ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ పిలుపు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: బీసీలను మోసం చేసిన రాజకీయ పార్టీలకు బుద్ధి చెప్పాలంటే, బీసీలకు రాజకీయ అధికారం దక్కాలంటే ప్రస్తుతం జరిగే గ్రామ పంచాయతీ ఎన్నికలలో జనరల్ స్థానాల్లో పోటీ చేస్తున్న బీసీ అభ్యర్థులను రాజకీయ పార్టీలకతీతంగా బీసీలు ఐక్యమత్యంతో బీసీల ఓటు బీసీలకే అనే నినాదంతో బీసీ అభ్యర్థులకు ఓటు వేసి అత్యధిక స్థానాలలో గెలిపించుకొని బీసీల రాజకీయ చైతన్యన్నీ చాటి చెప్పాలని బీసీ జేఏసీ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ రాష్ట్రంలోని బీసీలకు పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 9 ద్వారా బీసీలకు రాజకీయరంగంలో రిజర్వేషన్లు అమలు చేస్తే రాష్ట్రవ్యాప్తంగా బీసీలకు 5380 సర్పంచ్ స్థానాలు దక్కేవని, అలా కాకుండా జీవో నెంబర్ 46 ద్వారా బీసీ రిజర్వేషన్లను 17 శాతం కు తగ్గించి మోసం చేశార న్నారు, బీసీలకు రావలసిన 3,400 బీసీ రిజర్వు స్థానాలను జనరల్ స్థానాలుగా మార్చారని దీనితో జనరల్ స్థానాలు అంటే అగ్రకులాలవే అని భ్రమలలో ఉండి అక్రమంగా కూడబెట్టిన డబ్బుతో బీసీల ఓట్లను తమ నోట్లతో కొనుగోలు చేసి బీసీ అభ్యర్థులని ఓడించాలని కుట్రలు చేస్తున్నారని, అత్యధిక జనాభా ఉంది కూడా అగ్రకులాల అభ్యర్థులు విడిచి ఎంగిలి మెతుకుల కోసం ఆశపడి వజ్రాయుధం లాంటి ఓటును అగ్రకులాలకు వేసి మోసపోవద్దని, బీసీల తలరాతలు మారాలంటే బీసీల ఓటు బీసీలకే వేసుకుని ఓటు మనదే సీటు మనదే అనే స్ఫూర్తితో ఎన్నికల్లో బీసీలంతా వ్యవహరించాలని ఆయన కోరారు. గ్రామీణ ప్రాంతాలలో 90% నివసించేది బీసీ ఎస్సీ ఎస్టీ లేనని, 90 శాతం జనాభా ఉన్న బహుజనులు 9% ఉన్న అగ్రకులాలకు ఓటు వేయవద్దని, జనరల్ స్థానాలలో నిలబడిన బీసీ అభ్యర్థులకు ఎస్సీ ఎస్టీలు మైనార్టీలు కూడా అండగా నిలబడి సహకరించాలని, అంతిమంగా తెలంగాణ రాష్ట్రంలో పల్లె నుండి పట్నం వరకు బహుజన రాజ్యాధికారానికి బాటలు వేయాలని జాజుల శ్రీనివాస్ గౌడ్ విజ్ఞప్తి చేశారు.

## 'భారత్-చైనా-రష్యా' బంధం!

ప్రపంచ రాజకీయాల్లో శక్తుల సమతుల్యత మారుతోంది. ప్రపంచంలో ఒకే ఒక్క దేశం ఆధిపత్యం చెలాయించే 'ఏక ధ్రువ వ్యవస్థ' నుంచి, పలు దేశాల ప్రభావం ఉండే 'బహుళ ధ్రువ వ్యవస్థ' వైపు ప్రపంచం పయనిస్తోంది. ఈ మార్పుకు ప్రధాన కారణం భారత్, చైనా, రష్యా మధ్య పెరుగుతున్న వ్యూహాత్మక సహకారం. ఈ మూడు దేశాల మధ్య సరిహద్దు సమస్యలు, చారిత్రక విభేదాలు ఉన్నప్పటికీ, ఉమ్మ డి ఆర్థిక, భద్రతా ప్రయోజనాలు వీరిని ఒక బలమైన కూటమిగా తీర్చిదిద్దుతు న్నాయి. ఈ సంవత్సరం జరిగిన కీలక పర్యటనలు, ఒప్పందాలు ఈ త్రయం బలమైన బంధానికి నిదర్శనంగా నిలిచాయి. ఆర్థికంగా, సైనికంగా, సాంకేతికంగా ప్రపంచంలో తమ ఆధిపత్యాన్ని నిలబెట్టుకోవడానికి ఈ త్రయం సమష్టిగా పనిచేస్తోంది. ఈ సంవత్సరంలో జరిగిన ఉన్నత స్థాయి పర్యటనలు, ఒప్పందాలు ఈ మూడు దేశాల మధ్య సంబంధాలలో ఒక కొత్త అధ్యాయాన్ని ప్రారంభిం చాయి. ఏడేళ్ల సుదీర్ఘ విరామం తర్వాత భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చైనా లో పర్యటించడం ఈ సంవత్సరంలో అతిపెద్ద దౌత్యపరమైన పరిణామం. ఆగస్టు లో చైనాలోని తియాంజిన్లో జరిగిన షాంఘై సహకార సంస్థ శిఖరాగ్ర సమావేశం లో మోదీ పాల్గొన్నారు. అక్కడ చైనా అధ్యక్షుడు జిన్పింగ్తో ద్వైపాక్షిక చర్చలు జరిపారు. సరిహద్దు సమస్యలు తీవ్రంగా ఉన్నప్పటికీ, ద్వైపాక్షిక సంబంధాలను సాధారణ స్థితికి తీసుకురావడానికి ఇద్దరు నాయకులు కట్టుబడి ఉన్నట్లు ప్రకటిం చారు. ఇరు దేశాల మధ్య విమాన సేవలు పునఃప్రారంభం చేయాలని, కైలాస్ మానసరోవర్ యా తను తిరిగి ప్రారంభించాలని ఈ చర్చల్లో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ డిసెంబరులో రెండు రోజుల పర్యటన నిమిత్తం భారత్కు రావడం ఈ త్రయం బలపడుతున్న సంకేతంగా ప్రపంచం గుర్తించింది. ఈ పర్యటనలో ప్రధాని మోదీ, పుతిన్లు అత్యంత ఆత్మీయంగా మెలిగారు. ఇరు దేశాల మధ్య జరిగిన 23వ వార్షిక శిఖరాగ్ర సమావేశంలో రక్షణ, ఇంధనం, సాంకేతికత రంగాల్లో 11 కీలక ఒప్పందాలపై సంతకాలు జరిగాయి. వీటిలో ఎస్-400 వాయు రక్షణ వ్యవస్థల సరఫరా, కొత్త ఆయుధాల కొనుగోలుపై చర్చ లు కీలకం. కుడంకుళం అణు విద్యుత్ కేంద్రానికి సహకారం, భారత్కు నిరంత రాయంగా ముడి చమురు సరఫరా చేయడానికి రష్యా కట్టుబడి ఉండటం ఆర్థిక సహకారానికి నిదర్శనం. ఈ పర్యటన విజయవంతమైన తర్వాత, చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ ఈ అంశాన్ని ప్రత్యేకంగా ప్రశంసించింది. రష్యా-భారత్ మధ్య బలమైన బంధం ఈ ప్రాంతంలో శాంతి, స్థిరత్వానికి ముఖ్యమని చైనా పేర్కొంది. ఈ ప్రకటన భారత్, చైనా మధ్య ఉద్రిక్తతలు ఉన్నప్పటికీ, రష్యా ద్వారా ఈ మూడు దేశాల వ్యూహాత్మక ప్రయోజనాలు ఒకే తాటిపై ఉన్నాయని సూచిస్తుంది.

భారతదేశం ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా మరియు సాంకేతిక కేంద్రంగా బలమైన స్థానాన్ని కలిగి ఉంది. ఐటీ సేవలు మరియు డిజిటల్ చెల్లింపుల వ్యవస్థలలో ప్రపంచానికి మార్గదర్శిగా నిలుస్తోంది. రక్షణ రంగంలో, భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద సైన్యాలలో ఒకటి. స్వదేశీ సాంకేతికతతో అభివృద్ధి చేసిన అగ్ని-5 వంటి ఖండాంతర బాలిస్టిక్ క్షిపణులను కలిగి ఉన్న అణ్వస్త్ర శక్తిగా గుర్తింపు పొందింది. అలాగే, అంతరిక్ష పరిశోధనలో (చంద్రయాన్ వంటి విజయాలు) అపారమైన మానవ వనరుల బలం భారతదేశ సొంతం. చైనా తన అపారమైన ఆర్థిక, వాణిజ్య బలం ద్వారా ప్రపంచ శక్తిగా ఆవిర్భవించింది. ప్రపంచంలో రెండో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉన్న చైనా, గ్లోబల్ మాన్యుఫ్యాక్చరింగ్ హబ్గా ఉంది. ప్రపంచ వాణిజ్యాన్ని ప్రభావితం చేయగల సామర్థ్యం దీనికి ఉంది. సాంకేతికంగా, చైనా 5జీ టెక్నాలజీ మరియు కృత్రిమ మేధస్సు రంగంలో ప్రపంచ అగ్రగామిగా ఉంది. సైనిక పరంగా, చైనా రెండో అతిపెద్ద రక్షణ బడ్జెట్ను కలిగి, యుద్ధ విమానాలు, హైపర్సోనిక్ క్షిపణులతో బలమైన సైనిక, అణ్వస్త్ర సామర్థ్యం కలిగి ఉంది. రష్యా ప్రధానంగా రక్షణ మరియు అణ్వస్త్ర రంగాలలో తిరుగులేని శక్తిగా నిలుస్తోంది. రక్షణ రంగ పరిజ్ఞానంలో, ఆయుధాల తయారీలో రష్యా అగ్రగామి. ప్రపంచంలోనే అత్యధిక అణ్వస్త్రాలను కలిగి ఉన్న దేశం రష్యానే. ఎస్-400 వంటి అధునాతన రక్షణ వ్యవస్థలను ఉత్పత్తి చేస్తుంది. ఆర్థికంగా, సహజ వనరులు, ముఖ్యంగా చమురు, సహజ వాయువు నిల్వలపై ఆధారపడిన బలమైన ఆర్థిక వ్యవస్థను రష్యా కలిగి ఉంది. ప్రపంచ ఇంధన భద్రతను ప్రభావితం చేయగల సామర్థ్యం రష్యా సొంతం. ఈ విధంగా, ప్రతి దేశం యొక్క ప్రత్యేక బలం ఈ త్రయాన్ని ప్రపంచంలో తిరుగులేని కూటమిగా మారుస్తోంది. భారత్, చైనా, రష్యా దేశాలు వ్యూహాత్మకంగా బలోపేతం అవుతున్న నేపథ్యంలో, ప్రపంచ రాజకీయాల్లో తన స్థానాన్ని నిలుపుకోవడానికి అమెరికా, భారతదేశాన్ని అత్యంత కీలకమైన భాగస్వామిగా పరిగణించడం పెరిగింది. ఈ త్రయం యొక్క సహకారం, ముఖ్యంగా రక్షణ, ఇంధన రంగాలలో జరుగుతున్న ఒప్పందాలు అమెరికా ఏకధ్రువ ఆధిపత్యానికి సవాలు విసురుతున్నాయి. రష్యా-భారత్ మధ్య బలమైన బంధం, చైనా-రష్యా రక్షణ సహకారం అమెరికాను ఆందోళనకు గురిచేస్తున్నాయి. ఈ నేపథ్యంలో, అమెరికా కాంగ్రెస్ ఆమోదించిన నేషనల్ డిఫెన్స్ ఆథరైజేషన్ యాక్ట్ లో ఇండో-పసిఫిక్ ప్రాంతాన్ని స్వేచ్ఛాయుత, బహిరంగ ప్రాంతంగా ఉంచడానికి భారతదేశం యొక్క కీలక పాత్రను స్పష్టంగా గుర్తించింది. చైనా యొక్క దూకుడు చర్యలకు ప్రతిఘటనగా అమెరికా, భారత్ను కీలక భద్రతా భాగస్వామిగా చూస్తోంది, క్వాడ్ వంటి కూటముల ద్వారా సహకారాన్ని విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. అలాగే, పదేళ్ల రక్షణ ఫ్రేమ్వర్క్ ఒప్పందంతో పాటు, అధునాతన ఆయుధాలను, జావెలిన్ క్షిపణి వ్యవస్థ వంటి వాటిని భారత్కు విక్రయించడానికి అమెరికా అనుమతి ఇచ్చింది. ఈ చర్యలన్నీ, చైనాతో భౌగోళిక రాజకీయ పోటీలో నెగ్గడానికి మరియు ఈ మూడు దేశాల త్రయం యొక్క ఐక్యతను దెబ్బతీయడానికి భారత్ను తమ వైపుకు తిప్పుకోవడంపై అమెరికా ప్రధానంగా దృష్టి పెట్టిందని స్పష్టం చేస్తున్నాయి.

భారత్ బలమైన అంతర్జాతీయ మిత్రదేశాల మద్దతుతో, ప్రపంచ శక్తిగా మారాలంటే, అంతర్గత ఆర్థిక వ్యవస్థపై తక్షణమే దృష్టి సారించాలి. దీనికి ప్రధానంగా ఆరు అంశాలపై సంస్కరణలు అవసరం. మొదటిది, జీడీపీ వృద్ధి రేటును స్థిరంగా పెంచడంబీ ఇందుకోసం ప్రభుత్వ వ్యయాన్ని పెంచడం, ప్రైవేట్ పెట్టుబడులను ప్రోత్సహించడం కీలకం. రెండవది, అంతర్జాతీయ వాణిజ్యంలో వాటాను పెంచడానికి ఎగుమతులను భారీగా పెంచాలి. కేవలం సేవల రంగంపైనే కాకుండా, తయారీ రంగంలో కూడా నాణ్యత, ప్రమాణాలు పెంచి, ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహక పథకాలు వంటివి విస్తరించాలి. మూడవది, రోడ్లు, రైల్వేలు, విద్యుత్ వంటి మౌలిక సదుపాయాలపై పెద్ద ఎత్తున పెట్టుబడులు పెట్టడం ద్వారా వస్తువుల రవాణా ఖర్చు తగ్గించి, పరిశ్రమలను ఆకర్షించాలి. నాల్గవది, విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు లను పెంచడానికి పారిశ్రామిక విధానాలు, పన్ను విధానాలలో స్థిరత్వం, పారదర్శకత తీసుకురావాలి, అలాగే వ్యాపార అనుమతులకు సంబంధించిన సులభతర వాణిజ్యం ప్రక్రియలను వేగవంతం చేయాలి. ఐదవది, క్రిప్టోకరెన్సీల వంటి కొత్త డిజిటల్ ఆస్తుల కోసం స్పష్టమైన క్రిప్టో సంస్కరణలు మరియు నియంత్రణ ఫ్రేమ్వర్క్లు రూపొందించాలి, తద్వారా సాంకేతిక ఆవిష్కరణలను, పెట్టుబడులను ఆకర్షించవచ్చు. చివరగా, పారదర్శకత, వేగం కోసం పరిపాలనలో, ముఖ్యంగా కాంట్రాక్ట్ వివాదాల పరిష్కారంలో, న్యాయ వ్యవస్థలో సంస్కరణలు తీసుకురావడం ద్వారా దేశీయంగా పెట్టుబడిదారుల విశ్వాసాన్ని పెంచాలి. బలమైన మిత్రదేశాల మద్దతు ఒక రక్షణ మాత్రమే, కానీ పటిష్టమైన ఆర్థిక పునాది మరియు సరళమైన పాలన మాత్రమే భారత్ను నిజమైన ప్రపంచ శక్తిగా నిలబెడుతుంది.

భారత్, చైనా, రష్యా మధ్య పెరుగుతున్న ఈ వ్యూహాత్మక కూటమి, ప్రపంచ రాజకీయాలలో ఒక కీలకమైన నిర్ణయాధికార కేంద్రంగా ఆవిర్భవిస్తోంది. మూడు దేశాలు సైనిక, ఆర్థిక, సాంకేతిక రంగాలలో తమ బలాన్ని పెంచుకుంటూ, బహుళ ధ్రువ ప్రపంచం అనే లక్ష్యాన్ని ముందుకు తీసుకువెళు న్నాయి. ఈ కూటమి ప్రపంచ వేదికపై తమ ఉమ్మడి ప్రయోజనాలను కాపాడుకోవడం, పాశ్చాత్య దేశాల ఏకపక్ష విధానాలను ఎదుర్కోవడం ద్వారా తమ శక్తిని నిరూపించుకుంటోంది. ఈ త్రయం యొక్క సహకారం భవిష్యత్తులో ప్రపంచ భద్రత, వాణిజ్యం మరియు శక్తి సమతుల్యత పై గణనీయమైన ప్రభావాన్ని చూపనుంది.

# జాతీయ ఐక్యతకు దివ్య మంత్రం 'వందేమాతరం'

● 'వందేమాతరం' గీతం రచించి 150 ఏళ్లు పూర్తి ● భారతీయులలో నూతన చైతన్యాన్ని నింపి బానిస సంకెళ్లు తెంపిన గీతం ● 'గాడ్ సేవ్ ది క్వీన్'ను ప్రతి ఇంటికి ప్రచారం చేయడానికి కుట్ర తిప్పికొట్టిన వైనం ● శీతాకాల పార్లమెంటు సమావేశాలలో 'వందేమాతరం'పై ప్రత్యేక చర్చ ● 'వందేమాతరం' గీత రచయిత బంకించంద్రకు ఉభయ సభలు ఘన నివాళి

తేజస్విని
హైదరాబాద్

భారత స్వాతంత్ర్య పోరాటంలో వందేమాతరం కేవలం ఒక గీతం మాత్రమే కాదు, అది ఒక స్ఫూర్తిమంతమైన రణ నినాదం, శక్తివంతమైన మంత్రం. బంకించంద్ర చటర్జీ రచించిన ఈ గీతం, బానిస సంకెళ్లలో ఉన్న భారతీయులలో నూతన చైతన్యా న్ని, దేశభక్తిని నింపి, స్వాతంత్ర్య ఉద్యమానికి ఊపిరి పోసింది. 'సుజలాం సుఫలాం మలయజ శీతలాం' అంటూ భారతమాత ప్రకృతి సౌందర్యాన్ని, శక్తి సామర్థ్యాలను కీర్తించే ఈ గీతం... మతాలు, ప్రాంతాలకు అతీతంగా ప్రతి భారతీయుడి గుండెల్లో మాతృభూమి పట్ల ప్రేమను, ఆత్మవిశ్వాసాన్ని రగిలించింది. స్వాతంత్ర్యం సిద్ధించిన తర్వాత, 1950లో రాజ్యాంగ పరిషత్ దీనికి జాతీయ గీతం 'జన గణ మన'తో సమానమైన హోదాను కల్పించింది.

**లోక్ సభలో 'వందేమాతరం'పై చర్చ:** 'వందేమాతరం' గీతం రచించి 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా, ఎన్డీయే ప్రభుత్వం లోక్‌సభలో దీనిపై ప్రత్యేకంగా 10 గంటల చర్చకు నిర్ణయించడం ద్వారా ఈ అంశం వార్తల్లోకి వచ్చింది. వందేమాతరం చారిత్రక, సాంస్కృతిక ప్రాముఖ్యతపై, దేశ స్వాతంత్ర్య పోరాటంలో దాని పాత్రపై చర్చ జరపాలని ప్రభుత్వం భావించింది.

**'వందేమాతరం' పై ప్రధాన నాయకుల వ్యాఖ్యలు:**

**నరేంద్రమోదీ( (ప్రధానమంత్రి, బీజేపీ):** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రసంగంలో ఈ చారిత్రక సందర్భాన్ని గత సంఘటనలతో పోల్చుతూ, వందేమాతరం స్ఫూర్తిని వివరించారు. "చరిత్రలో అనేక స్ఫూర్తిదాయక అధ్యాయాలు తిరిగి మన కళ్ల ముందు ఆవిష్కృతమవుతున్న తరుణమిది. మనం రాజ్యాంగం 75 ఏళ్లు, సర్దార్ వల్లభాయ్ పటేల్, భగవాన్ బిర్సా ముండా 150వ జయంతి ఉత్సవాలు, గురు తేగ్ బహదూర్ జీ 350వ అమరవీరుల దినోత్సవం జరుపుకుం టున్నాం. వందేమాతరం 150 ఏళ్లు పూర్తి చేసుకున్న ఈ ప్రయాణం అనేక మైలు రాళ్లను దాటింది. వందేమాతరం 50 ఏళ్లు పూర్తి చేసుకున్నప్పుడు దేశం వలస పాలనలో ఉంది. అది100 ఏళ్లకు చేరుకున్నప్పుడు, దేశం ఎమర్జెన్సీ సంకెళ్లలో చిక్కు కుంది. ఆ సమయంలో రాజ్యాంగాన్ని గొంతు నులిమిన పరిస్థితిని చూశాం. దేశ స్వాతంత్ర్యానికి శక్తినిచ్చిన పాట 100 ఏళ్లు పూర్తి చేసుకున్నప్పుడు, దురదృ ష్టవశాత్తూ మన చరిత్రలో ప్రజాస్వామ్యం తీవ్ర ఒత్తిడికి గురైన చీకటి అధ్యాయం నెలకొంది. ఇది కేవలం ఒక గీతం బ్రిటిష్ వారి జాతీయ గీతం 'గాడ్ సేవ్ ది క్వీన్'ను ప్రతి ఇంటికి ప్రచారం చేయడానికి కుట్ర జరుగుతున్న సమయంలో, బంకిం చంద్ర చటర్జీ ఒక సవాలును స్వీకరించి, మరింత బలంతో ప్రతిస్పందించారు. ఆ ధిక్కారం నుంచే వందేమాతరం పుట్టింది. వందేమాతరం వేల సంవత్సరాల భారతీయ సంస్కృతికి, వేదాల సారానికి ఆధునిక ప్రతిరూపం. భారతమాత జ్ఞానం, సంపద లకు దేవత అని, అదే సమయంలో శత్రువులపై ఆయుధాలు ధరించే భయంకంమైన చండిక అని ఉద్ఘాటించారు. కాదు, అది ఒక మంత్రం, ఒక కల, ఒక శక్తి. వందేమాతరం నుంచే స్వాతంత్ర్య పోరాటానికి భావోద్వేగ నాయకత్వం వచ్చింది. 2047 నాటికి వికసిత్ భారత్ (అభివృద్ధి చెందిన భారత్) సాధించాలనే లక్ష్యాన్ని వందేమాతరం స్ఫూర్తితో పునరుద్ఘాటించాలి. మహమ్మద్ అలీ జిన్నా అభ్యర్థన మేరకు అప్పటి ప్రధాని నెహ్రూ వందేమాతరం చరణాలను తొలగించడం ద్వారా విభజన రాజకీయాలకు దారితీసింది.'

**అఖిలేష్ యాదవ్ (సమాజ్‌వాదీ పార్టీ అధినేత) :** 'వందేమాతరం ఒక ఐక్యత శక్తి. అది కేవలం పాడటానికి కాదు, జీవించడానికి. నేడు అధికారంలో ఉన్న మంత్రు లను నేను అడుగుతున్నాను, మీరు ఎంత లౌకికవాదులు, ఎంత సామ్యవాదులు? మీ పూర్వీకులు స్వాతంత్ర్య సమరయోధులు కాదు, బ్రిటిష్ వారికి సమాచారం అం దించినవారు. వందేమాతరం ఐక్యతను కోరుకుంటే, మీ రాజకీయాలు విద్వేషాన్ని పెంచేవి. వందేమాతరం మీసహకారం అన్నట్టుగా మీరు ఈరోజు నటిస్తున్నారు. మీ చరిత్రను పరిశీలిస్తే, మీరు వందేమా తరం ఎప్పుడూ పాడలేదని తెలుస్తుంది. అంత కాకుండా, మీరు అనేక సంవత్స రాల వరకు బాబాసాహెబ్ అంబేద్కర్ ఫోటోలను కూడా మీ ర్యాలీలలో ఉపయోగిం చలేదు. బ్రిటిష్ కాలంలో వందేమాతరం పాడినందుకు పిల్లలను జైలుకు పంపారని ప్రధాని అన్నారు. మరి మీరు ఈరోజు ఉత్తరప్రదేశ్‌లో ఏం చేస్తున్నారు? చదువు తున్న పిల్లలను జైలుకు పంపి, కేసుల్లో ఇరికిస్తున్నారు.'

**గౌరవ్ గొగోయ్ (కాంగ్రెస్ లోక్‌సభ ఉపనేత):** 'ప్రధాని మోదీ ప్రతిసారీ లోక్‌సభలో నెహ్రూ పేరును పదేపదే ప్రస్తావిస్తూ, చరిత్రను వక్రీకరించి తిరగరాయడానికి ప్రయ త్నిస్తున్నారు. బీజేపీ ఎంతగా ప్రయత్నించినా, నెహ్రూ దేశానికి అందించిన సేవలు, ఆయన ఘనతలపై చిన్న మరక కూడా అంటించలేదు. వందేమాతరం గీతానికి జాతీయ గీతం హోదా కల్పించింది కాంగ్రెస్ పార్టీయే. ఈ పాటలోని కొన్ని చరణా లను తొలగించాలనే నిర్ణయం, మత సామరస్యాన్ని, ఐక్యతను కాపాడటం కోసమే తీసుకున్నారు. రవీంద్రనాథ్ ఠాగూర్ వంటి మహనీయుల సలహాల మేరకు ఆ నిర్ణ యం తీసుకున్నారు, దేశాన్ని విభజించడానికి కాదు. స్వాతంత్ర్య పోరాటంతో ఏ మాత్రం సంబంధం లేని వ్యక్తులు వందేమాతరం గురించి మాట్లాడుతున్నారు. దేశంలో నేడు బ్రిటిష్ పాలన లేకపోయినా, మోదీ పాలనలో 'విభజించు, పాలించు' విధానం అమలవుతోంది. ప్రధాని ప్రజల సమస్యల గురించి మాట్లాడకుండా, పాత విషయాలు చెప్పి పక్కదారి పట్టిస్తున్నారు.

**ప్రియాంక గాంధీ వాద్రా (కాంగ్రెస్ ఎంపీ):** 'వందేమాతరం దేశ ఆత్మలో భాగం అయినప్పుడు, దాని గురించి చర్చ ఎందుకు అవసరం? ఈ చర్చ యొక్క ముఖ్య ఉద్దేశాలు: పశ్చిమ బెంగాల్ ఎన్నికలు మరియు నిరుద్యోగం, పేపర్ లీక్‌ల వంటి ముఖ్యమైన సమస్యల నుంచి ప్రజల దృష్టిని మరల్చడమే. వందేమాతరం ఖండన అనేది రాజ్యాంగ సభ తీసుకున్న నిర్ణయం. ఈ నిర్ణయాన్ని అంగీకరించిన గొప్ప నాయకులు డా. బి.ఆర్. అంబేద్కర్, జవహర్‌లాల్ నెహ్రూ వంటివారు. ఈ నిర్ణయా న్ని ప్రశ్నించడం అంటే రాజ్యాంగ సభనే అవమానించడమే. నెహ్రూపై ఉన్న అన్ని ఫిర్యాదులపై ఒకేసారి చర్చ పెట్టి ఆ అధ్యాయాన్ని ముగించాలని, ఆ తర్వాత సభ సమయాన్ని ప్రజల సమస్యలపై చర్చించడానికి ఉపయోగించాలి.'

**డా. కాకోలి ఘోష్ దస్తిదార్ (తృణమూల్ కాంగ్రెస్ – టీఎంసీ) :**"ప్రధానమంత్రి తన ప్రసంగంలో బంకిం చంద్ర చటోపాధ్యాయను 'బంకిం దాస్' అని, ఒక టీ అడ్డాలో కూర్చున్న వ్యక్తి గురించి మాట్లాడినట్లుగా పేర్కొన్నారు. దీనిని బెంగాలీలు అంగీకరించరు. ఇదే పార్టీ కార్యకర్తలు గతంలో విద్యాసాగర్ విగ్రహాన్ని ధ్వంసం చేసి, రాజా రామ్మోహన్ రాయ్ను అవమానించారు. అప్పుడు వారు ఆ చర్యలను అంగీకరించలేదు, ఇప్పుడు బంకిం చంద్ర చటోపా ధ్యాయను 'దా' అని సంబోధిం చడాన్ని కూడా అంగీకరించరు."



**'వందేమాతరం'-యువతకి స్ఫూర్తి! :** భారత స్వాతంత్ర్య సంగ్రామానికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచిన 'వందేమాతరం' గీతాన్ని 1875లో ప్రముఖ బెంగాలీ రచయిత బంకించంద్ర చటర్జీ రచించారు. 1857 సిపాయిల తిరుగుబాటు తర్వాత బ్రిటిష్ పాలన మరింత క్రూరంగా మారిన సమయంలో, భారతీయులలో ఆత్మవిశ్వాసాన్ని నింపాల్సిన అవసరాన్ని ఆయన గుర్తించారు. బ్రిటిష్ జాతీయ గీతం 'గాడ్ సేవ్ ది క్వీన్'ను దేశమంతా బలవంతంగా వ్యాపింపజేయాలని ప్రయత్నించినప్పుడు, దానికి ధీటుగా భారతీయ సంస్కృతి, శక్తిని ప్రతిబింబిస్తూ వందేమాతరాన్ని సృష్టించారు. 1882లో ఆయన రచించిన 'ఆనంద మఠం' నవలలో ఈ గీతాన్ని చేర్చారు. బంకించంద్ర చటర్జీ రచించిన ఈ గీతం త్వరలోనే స్వాతంత్ర్య సమరయోధులకు శక్తివంతమైన 'రణ నినాదం'గా మారింది. ఈ పాట కేవలం సాహిత్యం కాదు, ఇది మాతృభూమి పట్ల భక్తిని, త్యాగాన్ని, ధైర్యాన్ని ప్రోత్సహించింది. 1905లో జరిగిన వంగదేశ విభజన వ్యతిరేక ఉద్యమంలో ఈ నినాదం అఖండ శక్తిని ప్రదర్శించింది. ఈ గీతం యొక్క శక్తిని, ఇది ప్రజల్లో రేపుతున్న జాతీయ స్ఫూర్తిని చూసి బ్రిటిష్ పాలకులు తీవ్రంగా భయపడ్డారు. వందేమాతరం నినాదం చేస్తూ వీధుల్లోకి వచ్చిన లక్షలాది మంది ప్రజలు బ్రిటిష్ అధికారానికి సవాలు విసిరారు.

ఈ నినాదాన్ని అణచివేయడానికి బ్రిటిష్ ప్రభుత్వం అనేక క్రూరమైన చర్యలు చేపట్టింది. బహిరంగ సభల్లో, ర్యాలీల్లో 'వందేమాతరం' అని నినదించడాన్ని నిషేధించింది. ఈ పాట పాడినందుకు, ఈ నినాదం చేసినందుకు ఎందరో యువకులు, పిల్లలు కూడా జైలు పాలయ్యారు, లాఠీ దెబ్బలు తిన్నారు. అయినా కూడా, ఎంతగా అణచివేయడానికి ప్రయత్నిస్తే, అంతగా ఈ పాట దేశభక్తిని, స్వాతంత్ర్య కాంక్షను రగిలించింది. ఈ విధంగా, బ్రిటిష్ వారికి వందేమాతరం కేవలం ఒక పాటగా కాక, వారి పాలనకు ముప్పు తెచ్చే పీడకలగా మారింది.



వందేమాతరం యొక్క స్ఫూర్తి భారతదేశ సరిహద్దులను దాట ంది. మహాత్మా గాంధీ 1905లో దీనిని 'జాతీయ గీతం'గా అభివర్ణించారు. లండన్‌లోని వీర్ సావర్కర్ స్థాపించిన 'ఇండియా హౌస్'లో ఈ గీతం నిత్యం వినిపించేది. బిపిన్ చంద్రపాల్, మేడమ్ భికాజీ కామా వంటి నాయకులు 'వందే మాతరం' పేరుతో పత్రికలు నడిపా రు. ఈ నినాదం స్వదేశీ ఉద్యమానికి కూడా మంత్రంగా మారింది. ఈ విధంగా, వివిధ సిద్ధాంతాలు, ప్రాంతీయ అడ్డంకులను దాటి, స్వాతంత్ర్య పోరాటానికి ఈ గీతం జీవనాడిలా నిలిచిం ది. వందేమాతరం 150 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా లోక్‌సభలో జరిగిన ప్రత్యేక చర్చకు రాజకీయ కోణాలు ఉన్నప్పటికీ, ఇది ఈ తరం యువతకు చాలా ముఖ్య మైన సంకేతాన్ని ఇచ్చింది. ఈ చర్చల ద్వారా గతం, చరిత్ర, త్యాగాల గురించి తెలు సుకోవాల్సిన బాధ్యతను యువతకు గుర్తుచేసింది. అధికార, ప్రతిపక్షాలు ఈ గీతం లోని 'ఐక్యత' మరియు 'సాంస్కృతిక వారసత్వం' గురించి మాట్లాడాయి. ఇది నేటి యువత దేశభక్తిని కేవలం నినాదాలకే పరిమితం చేయకుండా, దాని చరిత్రను అధ్యయనం చేయాలని చెబుతోంది. వందేమాతరం నేటి యువతకు కేవలం పాత గీతం కాదు. ఇది 'ఆత్మగౌరవం' మరియు 'ఆత్మనిర్భరత'కు (స్వావలంబన) చిహ్నం. గీతం లో చెప్పబడిన మాతృభూమి యొక్క శక్తి, జ్ఞానం, సంపద నేటి యువతలో కూడా ఉండాలి. దేశం ఎదుర్కొంటున్న ఆర్థిక, సామాజిక సవాళ్లను ఎదుర్కోవ డానికి, సాంస్కృతిక విలువలను కాపాడుకోవడానికి ఈ గీతం స్ఫూర్తిని ఇస్తుంది. లక్షలాది మంది జీవితాలను ప్రభావితం చేసిన ఈ మంత్రం నేటి యువతను కూడా 'వికసిత్ భారత్ 2047' లక్ష్యం వైపు నడిపించడానికి శక్తిని అందిస్తుంది. వందేమా తరం నినాదం ఇచ్చిన స్ఫూర్తిని అనుసరించి, ఈ తరం యువత దేశ నిర్మాణంలో చురుకుగా పాల్గొనాలి. వందేమాతరం కేవలం గతం గురించి మాట్లాడటమే కాదు, భవిష్యత్తు గురించి కూడా మాట్లాడుతుంది. ఇది దేశాన్ని ఐక్యంగా, అభివృద్ధి చెందిన దేశంగా ఉంచడానికి యువతకు ఒక బాధ్యతను గుర్తుచేస్తుది. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ, రాజ్యాంగ విలువలు గౌరవిస్తూ, ఈ ఐక్యతా శక్తిని కాపాడుకోవడమే నేటి యువతకు వందేమాతంం ఇచ్చే గొప్ప సందేశం.




# ఇండిగో ఉదంతం: భవిష్యత్తుకు పాఠాలు....

● డీజీసీఏ రూపొందించిన ఫ్లైట్ డ్యూటీ టైం పరిమితులు ప్రయాణ భద్రతకే ● శ్రాంతి నియమాలు అమలులోకి రాగానే ఇండిగో విమానాల్లో అనేక రద్దులు ● విమాన యాన రంగంలో గుత్తాధిపత్యం చెలాయించాలని చూస్తున్న ఇండిగో ● ఇప్పటికీ తన క్రూ రోస్టరింగ్ - సిబ్బంది మేనేజ్మెంట్లో సరైన ప్రణాళికను రూపొందించకపోవడం దేనికి సంకేతం ● భద్రతా ప్రమాణాల కన్నా వ్యాపార ప్రణాళికలు అమలు చేయడం బాధాకరం

అప్పన్న గొనప
9440733620

భారతీయ విమానయాన రంగంలో ఇటీవల జరిగిన ఇండిగో విమానాల విపత్తు, దేశవ్యాప్తంగా ప్రయాణికులకు తీవ్ర అసౌకర్యాన్ని కలిగించింది. డీజీసీఏ రూపొందించిన ఫ్లైట్ డ్యూటీ టైం పరిమితులు మరియు విశ్రాంతి నియమాలు అమలులోకి రాగానే, ఇండిగో విమానాల్లో అనేక రద్దులు మరియు మార్పులు చోటు చేసుకున్నాయి. ఈ పరిస్థితి దేశంలోని ప్రధాన విమానయాన కంపెనీ అయిన ఇండిగోపై సవాళ్లను తెచ్చింది. ఈ సందర్భంలో, ముఖ్యమైన భూమికను నిర్వర్తించినవారు కేంద్ర విమానయాన మంత్రి రామ్ మోహన్ నాయుడు. ఆయన వ్యవహారంలో చూపిన సక్రియత, నియంత్రణ విధానం, సమస్యకు సమాధానం, మరియు భవిష్యత్తులో ఇదే తరహా సమస్యలు కలగకుండా తీసుకున్న చర్యలు విమానయాన రంగానికి ఒక ఉదాహరణగా నిలిచాయి.

ఈ సమస్యకు ప్రధాన కారణం ఇండిగో యొక్క అంతర్గత ఆపరేషనల్ ప్లానింగ్ లోపాలు. కొత్త ఫ్లైట్ డ్యూటీ టైం నియమాలు అమలు కావడానికి ముందుగా అన్ని విమానయాన సంస్థలు తగినంత ఏర్పాట్లు చేయాల్సిన పరిస్థితి ఉండింది. అయితే, ఇండిగో సంస్థ తన క్రూ రోస్టరింగ్ మరియు సిబ్బంది మేనేజ్మెంట్లో సరైన ప్రణాళికను రూపొందించకపోవడం వల్ల ఇది విపత్తుగా మారింది. అనేక విమానాలు రద్దు కావడం, ప్రయాణికుల ప్రయాణ ప్లాన్లలో విఘాతం కలగడం, మరియు విమానాశ్రయాల్లో కలతకు కారణమయ్యాయి.

ఈ సందర్భంలో కేంద్ర మంత్రి రామ్ మోహన్ నాయుడు పార్లమెంట్ లో వ్యాఖ్యానిస్తూ, సమస్యపై ప్రభుత్వం యొక్క దృఢస్థితిని స్పష్టం చేశారు. ఆయన అభిప్రాయానుసారంగా, విమానయాన భద్రత అత్యంత ప్రధానమైన అంశం, దానిపై తేడా లేకుండా పాలన అవసరం. సిబ్బంది సమస్యల కారణంగా కలిగిన అంతరాయం పూర్తిగా ఇండిగో సంస్థలోని నిర్వాహకుల లోపాల కారణంగా ఉద్భవించిందని మంత్రి స్పష్టంచేశారు. ఆయన ప్రస్తావన ప్రకారం, భద్రతా ప్రమాణాలను దాటి వ్యాపార ప్రణాళికలు అమలు చేయడం కుదరదు.

మంత్రి రామ్ మోహన్ నాయుడు తీసుకున్న చర్యలలో ముఖ్యంగా, విపత్తుకు కారణమైన ఇండిగోపై పూర్తి పరిశీలనను చేపట్టడం ఉంది. కంపెనీకి షోకాజ్ నోటీసులు ఇవ్వడం ద్వారా, పైస్థాయి నిర్వాహకుల బాధ్యతను గుర్తించగా, భవిష్యత్తులో ఇలా జరిగేందుకు అడ్డుకట్ట వేయడం జరిగింది. అలాగే, ప్రయాణికుల హక్కులను రక్షించడానికి రిఫండ్ మరియు బ్యాగేజ్ క్లెయిమ్ ప్రక్రియలను వేగవంతం చేయడం, ఎలాంటి ధర పెరుగుదలను నిరోధించడానికి ప్రత్యేక పర్యవేక్షణ విధించడం వంటి చర్యలు కూడా చేపట్టబడ్డాయి.

విమానయాన రంగంలోని దీర్ఘకాలిక ప్రభావాల విషయంలో కూడా రామ్ మోహన్ నాయుడు తీసుకున్న నిర్ణయాలు గమనార్హంగా ఉన్నాయి. ఇండిగో మాదిరిగా ఒకే కంపెనీ పై అధిక ఆధారపడి ఉండటం ద్వారా ప్రయాణికులు అనుభవించే ప్రమాదాలను ఈ వివాదం ప్రదర్శించింది. సిబ్బంది నిల్వను పెంచడం, రోస్టర్లు తగినంత రీతిలో రూపొందించడం వంటి చర్యలు, భవిష్యత్తులో మరింత భద్రతా ప్రమాణాలు పాటించడానికి విమానయాన సంస్థలకు మోడల్ గా నిలుస్తాయి. ప్రభుత్వం తీసుకున్న కఠినపాలన విధానం ద్వారా ఇతర విమానయాన సంస్థలకు కూడా ఒక హెచ్చరికగా నిలిచింది, ఇది భవిష్యత్తులో అంతరాయం తక్కువగా ఉండేలా చేస్తుంది.

ముఖ్యంగా, మంత్రి రామ్ మోహన్ నాయుడు మాట్లాడుతూ, భవిష్యత్తులో మరిన్ని విమానయాన సంస్థలకు మార్కెట్లో ప్రేరణ కలిగే విధంగా ఏర్పాట్లు తీసుకోవాలని అన్నారు. ఈ విధానం, భారతీయ విమానయాన రంగంలో పోటీని పెంచి, ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలను అందించడంలో సహాయపడుతుంది. రిఫండ్, సిబ్బంది సమస్యల పరిష్కారం, ఆపరేషన్ల పునరుద్ధరణ వంటి చర్యల ద్వారా, సాధారణ పరిస్థితులకు తిరిగి వచ్చేందుకు ముఖ్యమైన పథకాలు రూపొందించబడ్డాయి.

వీటితో పాటుగా , కేంద్ర ప్రభుత్వం మరియు రామ్ మోహన్ నాయుడు చూపిన కఠినమైన, స్పష్టమైన, మరియు భద్రతా ప్రాముఖ్యత కలిగిన నిర్ణయాలు భారతీయ విమానయాన రంగానికి ఒక సానుకూల ఉదాహరణగా నిలిచాయి. ఇండిగో సమస్య నుండి ఏర్పడిన పాఠాలు, ఇతర విమానయాన సంస్థలకు, మరియు భవిష్యత్తులో దేశవ్యాప్తంగా విమానయాన సేవలను మరింత స్థిరంగా, భద్రతాయుతంగా మరియు ప్రయాణికుల మద్దతు కలిగించేలా చేస్తాయి. ఈ వివాదం చూపిన ముఖ్య పాఠం ఏమిటంటే, సౌకర్యం మరియు లాభం కోసం భద్రతా ప్రమాణాలను దాటకూడదు, మరియు ప్రభుత్వ పర్యవేక్షణను తప్పనిసరిగా పాటించాలి. ఇది మనకు ఒక స్పష్టమైన సందేశాన్ని ఇస్తుంది: ఒక పెద్ద కంపెనీ అయినా, భద్రతా ప్రమాణాలను పాటించకపోతే, ప్రభుత్వం దీర్ఘకాలిక దృష్టితో చర్యలు తీసుకుంటుంది. రామ్ మోహన్ నాయుడు తీసుకున్న చర్యలు, భవిష్యత్తులో ప్రయాణికుల న్యాయం, సిబ్బంది భద్రత మరియు విమానయాన వ్యవస్థ స్థిరత్వం కోసం కీలకమైనవి. ఈ ఘటన, భారతీయ విమానయాన రంగంలో ఒక పునర్వ్యవస్థాపనకు కారణమయ్యింది, భవిష్యత్తులో సమస్యలు తక్కువగా ఉండేలా చేస్తుంది.

అందువలన, ఇండిగో వివాదం మరియు రామ్ మోహన్ నాయుడు చర్యలు, ప్రభుత్వ పాలన, భద్రతా ప్రాముఖ్యత, మరియు ప్రయాణికుల రక్షణలో ఒక నమూనాగా నిలుస్తాయి. ఈ సంఘటనతో వచ్చే పాఠాలు భవిష్యత్తులో మరింత స్థిరమైన, సురక్షితమైన, మరియు సమర్థవంతమైన విమానయాన రంగానికి దారితీస్తాయి.

## వందేమాతరం పై చర్చ గరం గరం

వందేమాతరం గీతం బంకించంద్ర చటోపాధ్యాయ రచించి 150 ఏళ్లు గడిచిన సందర్భంగా నిన్న పార్లమెంట్ లో సుదీర్ఘ చర్చ జరిగింది. ఆంగ్లేయుల పాలన కి వ్యతిరేకంగా దేశాన్ని ఏకం చేసి నడిపించిన ఆ గీతం, స్వాతంత్ర్య పోరాటానికి ముందు, తర్వాత దేశభక్తిని ప్రోది చేస్తూ ప్రజల్ని ఉగ్రూతలూపుతున్న ఆ గీతం పార్లమెంట్ లో అన్ని పక్షాల్ని ఏకం చేయడంలో మాత్రం విఫలమైంది. యధావిధిగా రాజకీయ లబ్ధి కోణాలు చర్చలో చోటు చేసుకున్నాయి. ఆ గీతంపై వివాదాలు పాతవే అయినా, నేడు వివా దాలను పక్కనపెట్టి, స్ఫూర్తిని నింపుకోవాల్సింది. రానున్న కాలం లో భారతీయత గొప్పదనాన్ని ఎలా కాపాడుతూ ముందుకు పోగలమో చర్చించాల్సింది. ఆ దిశగా చర్చ నడిపించడం కన్నా, తమ తమ వాదనల్ని ముందుకు నడిపించడానికే ఇరు వర్గాల ప్రయత్నాలు జరిగాయి. 150 ఏళ్ల పాటు జాతిని మేల్కొలిపిన వందేమాతరం గీతంపై చర్చ జరగాల్సిన తీరు ఇది మాత్రం కాదు. స్వాతంత్ర్య పోరాటంలోని రణన్నినాదం, నేడు స్వతంత్ర భారతంలో రాజకీయ నినాదాల నడుమ స్వరం తగ్గి నిలబడ నట్టయింది. ఆ జాతీయ గేయం సౌందర్యం, స్ఫూర్తి కాపాడు కొనే అవసరం ఇప్పుడు అందరిపై ఉంది.

డా.డీవి.జి. శంకరరావు,
మాజీ ఎంపి
9440836931.

## పిల్లల్లో నేర ప్రవృత్తి పెరిగిపోవడం దురదృష్టకరం!

ఈ మధ్యకాలంలో పిల్లల్లో నేర ప్రవృత్తి విపరీతంగా పెరిగిపోయింది అనే దానికి నిదర్శనంగా ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా కొంతమంది పిల్లలు చేసిన ఆకృత్యాలు, వారు హింసాత్మక, అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడటం వంటి చర్యలు అందుకు ఓ సాక్షిభూతంగా మన కళ్ళ ముందు నిలుస్తున్నాయి అనే మాట సత్య దూరం కాదు. ముఖ్యంగా పిల్లలు తెలిసో తెలియకో, క్రమశిక్షణ లోపం నుంచో లేక సోషల్ మీడియా ప్రభావం వల్లనో లేక మత్తు పదార్థాలు సేవించడం వల్లనో కాని, తమకు మంచి చెప్పేందుకు ప్రయత్నించిన ఉపాధ్యాయులపై సైతం విచక్షణ రహితంగా దాడులకు పాల్పడటం, మత్తు మందులు సేవించి క్లాస్ రూమ్ లోకి అడుగుపెట్టడం, ఆడపిల్లలపై లైంగిక దాడులకు పాల్పడటం, ఉపాధ్యాయులు మందలించారు అనే నెపంతో వారి ముందే ఆత్మహత్య ప్రయత్నాలు చేయడం వంటి అనేక హింసాత్మక, చట్ట విరుద్ధమైన కార్యకలాపాలకు పాల్పడటం కొంతమంది పిల్లల్లో శృతిమించి పోవడం ఈ ప్రజాస్వామ్యానికి సంబంధించి అత్యంత ఆందోళనకరం. అదే మాదిరి కొంతలో కొంత స్మార్ట్ ఫోన్ల ప్రభావం, తల్లిదండ్రుల నిర్లక్ష్యం, ఉపాధ్యాయుల అలసత్వం వెరసి నేటి పిల్లలు ఇలా చెడు పంథాలో వెళుతూ ఆకతాయి పనులు చేయడం అనేది వారికి నిత్య కృత్యంగా మారడం ఇటీవల కాలంలో మరీ మితిమీరిపోయింది అనే మాట అక్షర సత్యం. అలాగే తమ పిల్లలు ఏదైనా తప్పు చేస్తే వారిని ఉపాధ్యాయులు దండించడం అనేది వారి విధి, బాధ్యత. అయితే బత్తిగా విచక్షణ కోల్పోయిన కొంతమంది పిల్లల తల్లిదండ్రులు తప్పు చేసిన తమ పిల్లలకు నచ్చ జెప్పాల్సింది పోయి తమ పిల్లల్ని దండించిన ఉపాధ్యాయుల మీదకే దండేత్తు తుండటం ఏ మాత్రం బావ్యమో, సమంజసమో విద్యార్థుల తల్లిదండ్రుల వివేకానికే మనం వదిలేయాలి. అంతేగాకుండా ఒక్కొక్కసారి ఉపాధ్యాయులు సైతం తమ గురుతర బాధ్యతను మరచి కొంతమంది పిల్లలపై చీటికీ మాటికీ కక్ష్య సాధింపు చర్యలకు పాల్పడటం మూలాన కూడా ఆ పిల్లల హృదయాలు గాయపడి వారు నేరస్థులుగా మారే ప్రమాదం సైతం పొంచి వుంది అనే మాటలో ఎంతో కొంత వాస్తవం ఉంది. ఇంకా చెప్పుకుంటూపోతే తల్లిదండ్రులు సైతం తమ ఒపిల్లల ప్రవర్తనను నిత్యం గమనిస్తూ, పర్యవేక్షిస్తూ ఉండాలి, ఏవైనా తమ పిల్లల వ్యవహారశైలిలో మార్పులు చోటు చేసుకుంటే తక్షణమే వారిని సైకాలజిస్టుల దగ్గరకు తీసుకెళ్లి వారి చెడు ప్రవర్తనలో మార్పు తెచ్చేందుకు తీవ్ర కృషి సల్పాలి. ఏదిఏమైన ఈ సందర్భంగా కొంతమంది మేధావి వర్గాల వారు సెలవిచ్చినట్లు పిల్లలకు మద్యం, సిగరెట్లు, బీడీలు అమ్మకుండా చర్యలు తీసుకోవడంతో పాటు, బాగా అభివృంద్ధి చెందిన చైనా, ఆస్ట్రేలియా దేశాల మాదిరిగా చిన్న పిల్లలకు అశ్లీల సైట్స్, సోషల్ మీడియా, స్మార్ట్ ఫోన్స్ వంటివి అందుబాటులో లేకుండా చాలా కఠినమైన చట్టాల అమలులోకి తేయాల్సిన తక్షణ కర్తవ్యం గురుతర బాధ్యత మన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పెద్దల భుజస్కందాలపై ఎంతైనా వుంది. ఏమైనా పిల్లల్లో రోజు రోజుకు అడుగంటిపోతున్న మానవతా విలువలను తిరిగి వారిలో పెంపొందింపజేసేలా, అదేమాదిరి తమ పిల్లలకు ఏమైనా చెడు స్నేహాలు, వ్యసనాలు ఉంటే సత్వరమే, తక్షణమే వాటిని వారు వదిలించుకునేలా వారి మనస్సులను ప్రక్షాళన చేయాల్సిన కర్తవ్యం, బాధ్యత ప్రతి యొక్క విద్యార్థుల తల్లిదండ్రులపై ఎంతైనా వుంది అనే మాట సత్య దూరం కాదు. అంతకుమించి చెడు పంథాలో వెళుతున్న పిల్లల నడవడికలో మార్పు తెచ్చేందుకు సైతం యుద్ధ ప్రాతిపదికన ఓక వైపు పిల్లల తల్లిదండ్రులు మరో వైపు ఉపాధ్యాయులు తీవ్ర కృషి చేయాల్సిన కాలం, తక్షణ అవసరం అసన్నమైంది. చీకట్లు కమ్ముకున్న పిల్లల జీవితాల్లో మనమంతా వెలుగులు నింపే ప్రయత్నం చేయడమే కాదు, అదేమాదిరి ఓ మానవతావాదులుగా కూడా ప్రతి ఒక్క ప్రజానీకం పిల్లలకు ఓ ఉజ్వల భవిష్యత్ ను ప్రసాదించేందుకు సైతం తమ శక్తి వంచన లేకుండా ప్రయత్నం గావిస్తే మాత్రం ఖచ్చితంగా, తప్పక నూటికి నూరు పాళ్ళు ఓ మంచి ఫలితం దక్కి తీరుతుంది అనడంలో ఎలాంటి సందేహనికి తావు లేదు. నేటి పిల్లలు ఓ బాధ్యత గల రేపటి భారత పౌరులుగా ఎదగాలి కాని, ఓ విధ్వంసకర శక్తులుగా అసలు ఏ మాత్రం, ఎలాంటి పరిస్థితుల్లో ఎదగకూడదు! జై హింద్! మేరా హిందూస్తాన్ మహాన్!

– బుగ్గన మధుసూదనరెడ్డి,(9000369660)

# బిజినెస్

## సైబర్‌స్కోప్ అమెరికా లిస్టింగ్ దిశగా కీలక ముందడుగు

భారతీయ ఎన్ఎస్ఇ-లో లిస్ట్ అయిన టిఎసి ఇన్ఫోసెక్ లిమిటెడ్ కు చెందిన కెమన్-ఆధారిత అనుబంధ సంస్థ సైబర్‌స్కోప్ వెబ్3 సెక్యూరిటీ ఇంక్. అమెరికా మార్కెట్లలో లిస్టింగ్‌కై కీలకమైన దశను చేరుకుందిబీ 2025 ఆగస్టు 19న ఎస్ఈసికు ఫారం ఎఫ్-1 రిజిస్ట్రేషన్ స్టేట్మెంట్‌ను గోప్యంగా సమర్పించిన ఈ సంస్థ, 2025 డిసెంబర్‌లో దానిని ప్రజలకు అందుబాటులో ఉంచి తన ప్రతిపాదిత ఐపిఓ ప్రక్రియను ముందుకు తీసుకెళ్లింది. బ్లాక్‌చైన్ మరియు వెబ్3 సెక్యూరిటీ అధ్యయనాల్లో ప్రసిద్ధి చెందిన సైబర్‌స్కోప్, అమెరికా పెట్టుబడి మార్కెట్లను అన్వేషిస్తున్న భారతీయ టెక్ సంస్థల సరసన చేరగా, ఇష్యూ సమయం మరియు షరతులు మార్కెట్ పరిస్థితులు మరియు ఎస్ఈసి సమీక్షపై ఆధారపడతాయని టిఎసి ఇన్ఫోసెక్ స్పష్టం చేసింది. డిజిటల్ ఆస్తుల రంగంలో నియంత్రణ పర్యవేక్షణ పెరుగుతున్న సమయంలోనూ, సైబర్‌సెక్యూరిటీ-కేంద్రీకృత సంస్థలపై పెట్టుబడిదారుల ఆసక్తి కొనసాగుతుండగా, సైబర్‌స్కోప్ ఐపిఓ ప్రతిపాదన ప్రారంభ దశలోనే ఉందని కంపెనీ తెలిపింది. రిజిస్ట్రేషన్ స్టేట్మెంట్ అమలులోకి వచ్చే వరకు ఎటువంటి సెక్యూరిటీల అమ్మకం జరగదని పేర్కొంటూ, టిఎసి ఇన్ఫోసెక్ తన గ్లోబల్ విస్తరణలో భాగంగా తదుపరి వివరాలు అవసరమైనప్పుడు వెల్లడిస్తామని చెప్పింది.

## ఉద్దేశంతో వినోదాన్ని ఎంచుకున్న భారత ప్రజల ప్రయాణం 2025




బుక్ మై షో ప్రకటించిన వార్షిక నివేదిక ప్రకారం 2025 సంవత్సరం భారతీయుల వినోద అభిరుచుల్లో భారీ మార్పుకు నిదర్శనంగా నిలిచిందిబీ ఈ ఏడాది ప్రజలు వినోదాన్ని కేవలం సమయపాలనగా కాకుండా ఉద్దేశపూర్వకంగా ఎంపికచేసి జీవితంలో భాగంగా మార్చుకున్నారు. చిత్రాలు, సంగీత విభావరీలు, హాస్య ప్రదర్శనలు, నాటకాలు వంటి రంగాల్లో దేశవ్యాప్తంగా అపూర్వ స్పందన లభించగా, ప్రాంతీయ సినిమాలు విశేష విజయాలు సాధించాయి. పాత చిత్రాల పునర్విడుదల విపరీత ఆదరణ పొందగా, దసరా పండుగ వారాంతం అత్యధిక ప్రేక్షకులను రప్పించింది. ప్రత్యక్ష వినోద రంగంలో భారీ వృద్ధి నమోదై వేలాది కార్యక్రమాలు దేశవ్యాప్తంగా నిర్వహించబడ్డాయి, దీనిలో వివిధ రాష్ట్ర ప్రభుత్వాలతో కుదిరిన ఒప్పందాలు కీలకంగా నిలిచాయి. సంగీత యాత్రలు పెరిగి లక్షలాది మంది ఇతర పట్టణాలకు ప్రయాణించి స్థానిక ఆర్థిక వ్యవస్థలకు ఊతమిచ్చారు. వ్యక్తిగతంగా కార్యక్రమాలకు హాజరయ్యే వారి సంఖ్య పెరగడం భారతీయుల ఆత్మవిశ్వాసానికి సంకేతమైంది. నగరాలకు బయట ఉన్న అనేక ప్రాంతాలు వినోద కేంద్రాలుగా ఎదుగగా నాటకాలు కూడా కొత్త ఉత్సాహంతో పుంజుకున్నాయి. ఇదిలా ఉండగా, గృహాల్లో అంతర్జాతీయ కథలను ఆస్వాదించే వాతావరణం ఏర్పడి ప్రపంచ సినీ అనుభవాలు అందుబాటులోకి వచ్చాయి. మొత్తంగా, 2025 వినోదాన్ని కేవలం చూసిన సంవత్సరం కాక, జీవించిన సంవత్సరంగా నిలిచి, మరింత పెద్ద ప్రయాణానికి నాంది పలికింది.

## గుజరాత్‌లో హెచ్‌వీఏసీ నైపుణ్య అభివృద్ధికి కీలక ఒప్పందం




బోష్ హోమ్ కంఫర్ట్ ఇండియా లిమిటెడ్ మరియు గుజరాత్ ప్రభుత్వంలోని ఔద్యోగిక పారిశ్రామికోత్పత్తి అభివృద్ధి కేంద్రం మధ్య కుదిరిన అవగాహన ఒప్పందం ద్వారా ఉత్తర గుజరాత్‌లో హెచ్‌వీఏసీ నైపుణ్య అభివృద్ధి కేంద్రాలను స్థాపించేందుకు నిర్ణయించబడింది, ఇందులో ప్రముఖ గణపత్ విశ్వవిద్యాలయంలో ప్రధాన కేంద్రం ఏర్పాటు కానుంది. దేశంలో వేగంగా విస్తరిస్తున్న వేడి, గాలి ప్రవహం, శీతలీకరణ రంగంలో పెరుగుతున్న నైపుణ్య లోటును పూరించడానికి ఈ కార్యక్రమం దాదాపు రెండు వేల విద్యార్థులు మరియు సాంకేతిక నిపుణులకు నివాస మరియు వాణిజ్య విభాగాల్లో శిక్షణ అందించనుంది. ప్రభుత్వ ప్రోత్సాహకాలు, నగరీకరణ, వాతావరణ మార్పులు వంటి కారణాలతో విస్తరిస్తున్న ఈ రంగానికి అవసరమైన సాంకేతికతలు, శ్రామిక నైపుణ్యాలు, శాశ్వత అభివృద్ధి లక్ష్యాలను దృష్టిలో ఉంచుకుని రూపొందించిన ఈ కేంద్రాలు ఆధునిక ప్రయోగశాలలు, ప్రత్యక్ష వ్యవస్థలు, ప్రాయోగిక శిక్షణా వేదికలు, శక్తి ఆదా సాంకేతిక పరిజ్ఞానాలపై అనుభవం కల్పించనున్నాయి. గణపత్ విశ్వవిద్యాలయం, బోష్ నిపుణులు, శిక్షణా సంస్థ కలిసి రూపొందించే పాఠ్యక్రమం జాతీయ నైపుణ్య ప్రమాణాలకు అనుగుణంగా ఉండి శిక్షణార్థులను పరిశ్రమ అవసరాలకు సిద్ధం చేస్తుంది. కోర్సు పూర్తి చేసిన వారికి గుర్తింపు పొందిన ధృవపత్రాలు, ఉద్యోగ అవకాశాలు లభించడంతోపాటు మేహసాణా వంటి పరిశ్రమల కేంద్రాల్లో స్థానిక ఉపాధి, నైపుణ్యాభివృద్ధి మరియు ప్రాంతీయ ప్రగతికి ఈ కార్యక్రమం దోహదపడనుంది.

## తెలంగాణలో విస్తృత పెట్టుబడులకు వింగ్‌గ్రూప్ కీలక ఒప్పందం




వియత్నాంకి చెందిన ప్రముఖ బహుళ రంగ సంస్థ వింగ్‌గ్రూప్, తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సదస్సులో రాష్ట్ర ప్రభుత్వంతో మూడు వేల కోట్ల డాలర్ల దశలవారీ పెట్టుబడికి అవగాహన ఒప్పందం కుదుర్చుకొని, రాష్ట్రంలో స్మార్ట్ పట్టణాభివృద్ధి, విద్యుత్ ఆధారిత ప్రయాణ వాహనాలు, ఆరోగ్యం, విద్య, పర్యాటకం, పునరుత్పాదక శక్తి, చార్జింగ్ కేంద్రాలు వంటి అనేక రంగాల్లో విస్తృత ప్రాజెక్టులు చేపట్టేందుకు నిర్ణయించింది. ఇందులో రెండు వేల హెక్టార్లకు పైగా విస్తీర్ణంలో ఆధునిక స్మార్ట్ నగరం నిర్మాణం, భారీ స్థాయి విద్యుత్ ట్యాక్సీ సేవలు, అత్యాధునిక ఆసుపత్రులు, పాఠశాలలు, పచ్చశక్తి కేంద్రాలు, వినోద పార్కులు, అడవి ప్రదర్శన ప్రాంతాలు, అలాగే అయిదువందల మెగావాట్ సౌర విద్యుత్ ప్రాజెక్టు ఏర్పాటు చేస్తూ దశలవారీగా వేలాది ఉద్యోగాలు సృష్టించనున్నది. ఈ కార్యక్రమాలకు అవసరమైన భూసేకరణ, అనుమతులు, ప్రణాళికలు వేగవంతం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం సహకరించనుండగా, ప్రాజెక్టుల అమలు ద్వారా తెలంగాణ ఆర్థిక వ్యవస్థకు గణనీయమైన వృద్ధి, పర్యావరణ అనుకూల అభివృద్ధి, మెరుగైన జీవన ప్రమాణాలు సాధ్యమవుతాయని ఇరుపక్షాలు పేర్కొన్నాయి. ఈ భాగస్వామ్యం భారత-వియత్నాం ఆర్థిక సంబంధాలను బలోపేతం చేస్తూ భవిష్యత్‌లో మరింత లోతైన సహకార అవకాశాలకు దారితీయనున్నది.

## భారత రక్తశుద్ధి సాంకేతికలో లార్డ్స్ మార్క్ చారిత్రక పురోగతి




లార్డ్స్ మార్క్ ఇండస్ట్రీస్-రెనాలిక్స్ భారత వైద్య సాంకేతిక రంగంలో మహత్తర విజయాన్ని సాధిస్తూ, అధిక ప్రమాద శ్రేణిలోకి వచ్చే "కృత్రిమ మేధ ఆధారిత స్మార్ట్ రక్తశుద్ధి యంత్రాలు" తయారీకి కేంద్ర ఔషధ నియంత్రణ సంస్థ నుండి అనుమతి పొందిందిబీ అదనంగా, ప్రపంచవ్యాప్తంగా అత్యున్నత భద్రత, నాణ్యత ప్రమాణాలకు గుర్తింపుగా లభించే అంతర్జాతీయ అనుమతి పొందిన ప్రపంచంలో ఆరు బ్రాండ్లలో ఒకటిగా నిలిచి భారతీయ మెడ్‌టెక్ రంగానికి చారిత్రక గౌరవం తీసుకొచ్చింది. ఈ యంత్రాలు ప్రాణరక్షక శ్రేణికి చెందినవిగా, తయారీ అనుమతి పొందడానికి వందకు పైగా కఠిన ప్రమాణాలు, జీవ అనుకూలత, విద్యుత్-యాంత్రిక భద్రత, శుద్ధి ధృవీకరణ, భాగాల అనుసరణ, పత్రబద్ధత వంటి అనేక దశలను అధిగమించాలి.

## కొనసాగిన నష్టాలతో సెన్సెక్స్ 400 పాయింట్లు పడిపోయింది



దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు నష్టాల్లో ముగిశాయి. అమెరికా ఫెడ్ ప్రకటన వేళ లాభాల స్వీకరణ కొనసాగింది. దీనికితోడు భారత్ నుంచి దిగుమతి అయ్యే బియ్యంపై టారిఫ్ విధిస్తానని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పేర్కొనడం సెంటిమెంట్‌ను దెబ్బతీసింది. భారత్- అమెరికా మధ్య వాణిజ్య ఒప్పందం వేళ ఈ ప్రకటన వెలువడడంతో అనిశ్చితి నెలకొంది. సెన్సెక్స్ ఓ దశలో 700 పాయింట్లకు పైగా నష్టపోయి తర్వాత కాస్త కోలుకుంది.

సెన్సెక్స్ ఉదయం 84,742.87 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 85,102.69) నష్టాల్లో ప్రారంభమైంది. రోజంతా నష్టాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో 84,382.96 వద్ద కనిష్ఠాన్ని తాకిన సూచీ.. తర్వాత కాస్త కోలుకుంది. ఆఖరికి 436.41 పాయింట్ల నష్టంతో 84,666.28 వద్ద ముగిసింది. నిఫ్టీ 120.90 పాయింట్ల నష్టంతో 25,839.65 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 89.88గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో ఏషియన్ పెయింట్స్, టెక్ మహీంద్రా, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, టాటా స్టీల్, మారుతీ సుజుకీ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. ఎటెర్నల్, టైటాన్, అదానీ పోర్ట్స్, బీఈఎల్, ఎస్‌బీఐ షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 62.71 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 4206 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

## పోకో సి85 5జి: బలమైన బ్యాటరీ మరియు ప్రదర్శన




పోకో తన కొత్త సి85 5జి స్మార్ట్‌ఫోన్‌ను భారత యువత కోసం విడుదల చేసింది. ఈ ఫోన్ 12,000 రూపాయల కింద అత్యుత్తమ శక్తి, బ్యాటరీ సామర్థ్యం మరియు ఆధునిక రూపకల్పనను అందిస్తుంది. 6000 ఎంఏహెచ్ సామర్థ్యం కలిగిన బ్యాటరీ రెండు రోజుల పాటు నిరంతర ఉపయోగాన్ని అందిస్తుంది. 33వాట్ ఫాస్ట్ చార్జింగ్ ద్వారా సగం శక్తిని కేవలం 28 నిమిషాల్లో పొందవచ్చు. 10వాట్ వైర్డ్ రివర్స్ చార్జింగ్ ద్వారా ఫోన్ ఇతర పరికరాలకు పవర్ బ్యాంక్‌గా కూడా ఉపయోగించవచ్చు.ఫోన్ 6.9 అంగుళాల హెచ్‌డిం డిస్‌ప్లే, 120హెర్ట్జ్ రిఫ్రెష్ రేటు, మరియు సౌందర్యవంతమైన డ్యువల్-టోన్ ఫినిష్‌తో ఆకర్షణీయంగా రూపకల్పన చేయబడింది. మీడియాటెక్ డైమెన్సిటీ 6300 ప్రాసెసర్, 16జిబి టర్బో రామ్ మరియు ఆండ్రాయిడ్ 15 పై హైపర్ OS 2.2 వర్షన్ కలిగిన ఫోన్ వేగవంతమైన పనితీరును అందిస్తుంది. ఐపి64 ధూళి మరియు నీటి నిరోధకత, 50ఎంపీ ఏఐ డ్యువల్ రియర్ కెమెరా మరియు 8ఎంపీ సెల్ఫీ కెమెరా వంటి ఫీచర్లు ఫోన్ యొక్క విశిష్టతను మరింత పెంచుతాయి.ఫోన్ 16 డిసెంబర్ 2025 నుండి ఫ్లిప్‌కార్ట్‌లో లభిస్తుంది. ప్రారంభ ధరలు 4జిబి128జిబి ₹10,999, 6జిబి128జిబి ₹11,999, 8జిబి128జిబి ₹13,499 గా ఉన్నాయి. ప్రారంభ రోజు మాత్రమే హెచ్‌డిఎఫ్‌సి, ఐసిఐసిఐ, ఎస్‌బిఐ క్రెడిట్/డెబిట్ కార్డుల ద్వారా ₹1,000 తక్షణ డిస్కౌంట్ లేదా ₹1,000 ఎక్స్చేంజ్ బోనస్ పొందవచ్చు. అదనంగా, మూడు నెలల నో-కాస్ట్ ఈఎంఐ అందుబాటులో ఉంటుంది.

## ప్రధాన మంత్రి హెచ్‌టిఏ100 ఫోటో పోటీలను సత్కరించారు



న్యూఢిల్లీ: హిందూస్తాన్ టైమ్స్ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా ప్రారంభించిన దేశవ్యాప్తంగా ఫోటోగ్రఫీ పోటీ అయిన హెచ్‌టిఏ100 మై కంట్రీ, మై లెన్స్ యొక్క టాప్ 12 విజేతలను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సత్కరించారు. ఈ వేడుక హిందూస్తాన్ టైమ్స్ లీడర్‌షిప్ సమ్మిట్ 2025లో జరిగింది, ఇక్కడ ప్రధానమంత్రి హిందూస్తాన్ టైమ్స్ చైర్‌పర్సన్ మరియు ఎడిటోరియల్ డైరెక్టర్ శోభన భారతీయ సమక్షంలో విజేత ఫోటోగ్రాఫర్లకు ప్రశంసా పత్రాలను అందజేశారు. హెచ్‌టిఏ100 మై కంట్రీ మై లెన్స్ పోటీ పౌరులు తమ దేశాన్ని ఎలా చూస్తారో పంచుకోవాలని ఆహ్వానించింది. స్పందన అఖండమైనది, నాలుగు ఇతివృత్తాలు - సరిహద్దులు, నదులు, స్మారక చిహ్నాలు మరియు నా దేశంలోని కమ్యూనిటీలు. "ఇది దేశంలో ఫోటోగ్రఫీకి గొప్ప బలాన్నిచ్చే మూలంగా మారగలదని నేను నమ్ముతున్నాను" అని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అన్నారు. హిందూస్తాన్ టైమ్స్ చైర్‌పర్సన్ మరియు ఎడిటోరియల్ డైరెక్టర్ శోభన భారతీయ మాట్లాడుతూ, "హిందూస్తాన్ టైమ్స్ 100 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా, మేము మా స్వంత మైలురాయిని మాత్రమే కాకుండా, భారతదేశం మరియు దాని ప్రజల సమిష్టి కథలను జరుపుకోవాలనుకుంటున్నాము" అని అన్నారు. ప్రముఖ ఫోటోగ్రాఫర్లు రోహిత్ చావ్లా, ధృతిమాన్ ముఖర్జీ మరియు అజయ్ అగర్వాల్‌లతో కూడిన జ్యూరీ ప్రతి సమర్పణను మూల్యాంకనం చేసి, టాప్ 100 ఛాయాచిత్రాలను ఎంపిక చేసింది.

## దక్షిణాదిలో వేగంగా డిజిటల్ ప్రాసెస్‌కు ప్రాధాన్యం

కర్ణాటక, కేరళ, తమిళనాడు రాష్ట్రాలలోని క్రెడిట్ వినియోగదారులు ఫెస్టివ్ లోన్లు తీసుకునేటప్పుడు వడ్డీ రేట్ల కన్నా వేగం, డిజిటల్ ప్రాసెస్‌కు అధిక ప్రాధాన్యం ఇస్తున్నారని పైసాబజార్ నిర్వహించిన సర్వేలో వెల్లడైంది. ఫెస్టివ్ సీజన్‌లో నిర్వహించిన ఈ సర్వేలో దక్షిణ భారతదేశంలోని 18 నగరాల నుంచి 1700 మంది పాల్గొన్నారు. 41 శాతం మంది ప్రీ-అప్రూవ్డ్, ఇన్‌స్టంట్ లోన్ ఆఫర్లు కోరుకుంటున్నారు. 24 శాతం మంది డిజిటల్ లోన్ ప్రాసెస్‌ను ప్రాధాన్యం ఇస్తున్నారు. 20 శాతం మంది మాత్రమే తక్కువ వడ్డీ రేట్ల ఆధారంగా లోన్ ఇచ్చే లెండర్లను ఎంచుకుంటున్నారు. 80 శాతం మంది స్టెప్-బై-స్టెప్ డిజిటల్ గైడెన్స్ ఇచ్చే ప్లాట్‌ఫారమ్‌లను ఉపయోగించడానికే ఆసక్తి చూపిస్తున్నారు. 39 శాతం మంది ఇంటి మరమ్మత్తులు, ఇంటీరియర్, ఫర్నిషింగ్ కోసం లోన్లు తీసుకున్నారు. 27 శాతం మంది అప్పుల సమీకరణ కోసం లోన్ తీసుకున్నారు. 14 శాతం మంది ఫెస్టివ్ షాపింగ్, బహుమతులు కోసం, 12 శాతం మంది హోం అప్లయెన్సెస్, ఎలక్ట్రానిక్స్ కొనుగోలు కోసం, 10 శాతం మంది బంగారం, నగలు కొనుగోలు కోసం ఫెస్టివ్ లోన్లను వాడారు. 35 శాతం మంది రూ.3 లక్షల నుంచి రూ.5 లక్షల మధ్య పర్సనల్ లోన్ తీసుకున్నారు. ఈ సందర్భంగా పైసాబజార్ సీఈఓ సంతోష్ అగర్వాల్ మాట్లాడుతూ అవసరాలకే కాకుండా ఆశయాలు, జీవనశైలి, ఫెస్టివ్ ఖర్చుల కోసం కూడా పర్సనల్ లోన్లు తీసుకునేందుకు వినియోగదారులు ముందుకు వస్తున్నారన్నారు. ఇది మన దేశంలోని క్రెడిట్ ఎకోసిస్టమ్ పరిపక్వతను చూపుతోందన్నారు. సులభంగా, పూర్తిగా డిజిటల్ ప్రాసెస్‌ను కోరుకుంటున్నారని ఈ సర్వే స్పష్టం చేస్తోందన్నారు. ఇది క్రెడిట్‌ను చేరుకోడం మరింత పారదర్శకంగా, సౌకర్యవంతంగా మారుస్తోందని తెలిపారు. మొదటిసారి ఫెస్టివ్ పర్సనల్ లోన్స్ తీసుకున్న వారి సంఖ్య గణనీయంగా పెరిగిందన్నారు. 39 శాతం మంది మొదటిసారి ఫెస్టివ్ లోన్ తీసుకున్న వారున్నారని తెలిపారు.

## హైదరాబాద్-ఆంస్టర్డాం ఫ్లైట్స్ వారానికి నాలుగు




కెఎల్ఎం రాయల్ డచ్ ఎయిర్లైన్స్ హైదరాబాద్-ఆంస్టర్డాం రూట్‌లో శీతాకాల సీజన్‌లో వారానికి నాలుగు ఫ్లైట్స్ ప్రారంభిస్తోంది. ప్రస్తుతం మూడు వారపు ఫ్లైట్స్ మాత్రమే ఉండగా, జనవరి నుండి మార్చి 2026 వరకు వీటిని నాలుగు వారపు సేవలుగా పెంచనుంది. ఈ నిర్ణయం ప్రాంతీయ ప్రయాణ డిమాండ్ పెరుగుదల మరియు హైదరాబాద్ యొక్క ఎయిర్ ఫ్రాన్స్-కెఎల్ఎం భారత్ నెట్‌వర్క్‌లోని ప్రాధాన్యతను ప్రతిబింబిస్తుంది.

ఈ విస్తరణ తెలంగాణ మరియు పొరుగుజిల్లాల నుంచి ప్రయాణికులకు ఎక్కువ సౌలభ్యాన్ని అందిస్తుంది. కెఎల్ 874 మరియు కెఎల్ 873 ఫ్లైట్స్ రోజులు మరియు సమయాలు జాబితా ప్రకారం విస్తరించబడతాయి, వీటిలో అదనపు ఫ్లైట్స్ శుక్రవారం మరియు గురువారం అమలు కానున్నాయి. ఈ అదనపు ఫ్లైట్స్ ద్వారా ప్రయాణికులు ఆమ్స్టర్డ్యామ్ ద్వారా కెఎల్ఎం యొక్క గ్లోబల్ నెట్‌వర్క్‌కు మెరుగైన కనెక్టివిటీని పొందగలుగుతారు.

ఎయిర్ ఫ్రాన్స్-కెఎల్ఎం ఇండియా యొక్క విస్తృత శీతాకాల షెడ్యూల్‌లో భాగంగా, హైదరాబాద్ సహా బెంగళూరు, ఢిల్లీ, ముంబై నాలుగు గేట్వేల నుంచి వారానికి మొత్తం 55 ఫ్లైట్స్ నడుస్తాయి. కెఎల్ఎం దేశీయ మరియు అంతర్జాతీయ మార్కెట్‌లో పటిష్టమైన సర్వీసులు అందిస్తూ, ప్రయాణికులకు మరింత ఫ్లెక్సిబిలిటీ మరియు గ్లోబల్ కనెక్టివిటీని అందించడంలో ఆవేశంతో ఉంది.

## ఎం.ఎస్.ఇ.డి.సి.ఎల్. గిన్నెస్ రికార్డ్‌లో సౌర సామర్థ్యం సాధన



మహారాష్ట్ర స్టేట్ ఎలక్ట్రిసిటీ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ (ఎం.ఎస్.ఇ.డి.సి.ఎల్.) ఒకే నెలలో 45,911 సౌర పంపింగ్ సిస్టమ్స్‌ను ఇన్స్టాల్ చేసి గిన్నెస్ వరల్డ్ రికార్డ్ సాధించింది. ఈ అద్భుత సాధన భారత రైతు సమాజాలకు శక్తివంతమైన, సుస్థిర నీటి పరిష్కారాలను అందించడానికి ఎం.ఎస్.ఇ.డి.సి.ఎల్. యొక్క దృక్పథ నాయకత్వం, సమర్థనీయ అమలు సామర్థ్యం మరియు అక్షయంగా ప్రతిబింబిస్తుంది.

సి.ఆర్.ఐ. సౌర విభాగం ఈ చరిత్రాత్మక ప్రాజెక్టులో ప్రధాన భాగస్వామిగా వ్యవహరించింది. మహారాష్ట్రలో 1,686 గ్రామాల్లో సౌర పంప్‌లను ఇన్స్టాల్ చేసి వేలాది రైతులను దీర్ఘకాలిక, సుస్థిర నీటి పరిష్కారాలతో సమర్థించింది. ప్రతి ఇన్స్టాలేషన్ లో సి.ఆర్.ఐ. యొక్క ఖచ్చితమైన ప్రణాళిక, క్రమబద్ధత మరియు సమన్వయంతో చేసిన బృందకృషి ప్రతిబింబిస్తుంది. సి.ఆర్.ఐ. సౌర ప్రయత్నాలు భారతదేశంలో శక్తి-సంరక్షణ మరియు పరిసర-స్నేహపూర్వక సాంకేతికతలను ప్రోత్సహిస్తున్నాయి. ఇప్పటికే 2,10,000 ఐఓటీ-సామర్థ్యం గల సౌర పంపింగ్ సిస్టమ్స్ మరియు 3.04 మిలియన్ల బీఈఈ స్టార్ రేటెడ్ ఎనర్జీ-సేవ్ పంప్‌లను దేశవ్యాప్తంగా అమలు చేసింది. ఇవి 7,600 మిలియన్ల కిలోవాట్ గంట శక్తి పొదుపు మరియు 6 మిలియన్ల టన్నుల సిఓ2 ఉద్గారాలను నివారించడంలో సహాయపడ్డాయి. సి.ఆర్.ఐ. సోలార్., ఈ రికార్డు సాధనలో భాగంగా, భారతదేశం గ్రీనర్, బలమైన, స్వావలంబన భవిష్యత్తుకు చేరుకునే దిశగా అంకితభావాన్ని కొనసాగిస్తుంది.

## శ్రీలంకకు ఈ శీతాకాలంలో భారత పర్యాటకులు




శ్రీలంక భారత పర్యాటకుల కోసం సులభంగా చేరగల, ఆహ్వానించే సెలవు గమ్యస్థానం. ఈ శీతాకాల సెలవుల సీజన్‌లో ద్వీపం యొక్క సౌందర్యాన్ని, సముద్రతీరాల ప్రఖ్యాత గమ్యస్థానాలను, సాంస్కృతిక త్రిభుజంలోని అద్భుత చారిత్రక స్థలాలను ప్రత్యక్షంగా అనుభవించడానికి సరైన సమయం. కొలంబో, గల్లే, నెల్గాంబో, మిరిస్సా, వెలిగామా వంటి ప్రదేశాలు, అలాగే సిగిరియ రాక్ కోట, డంబుల్లా, పోలొన్నరువ, అనురాధపుర వంటి చారిత్రక ఆకర్షణలు పర్యాటకులను ఆకట్టుకుంటాయి.

శ్రీలంకన్ ఎయిర్లైన్స్, హోటల్స్, టూర్ ఆపరేటర్స్ మరియు అవసరమైన ట్రావెల్ సర్వీసులతో కలిసి 9 భారత నగరాల నుండి స్థిరమైన విమాన సర్వీసులను అందిస్తుంది. హైదరాబాద్, చెన్నై, బెంగళూరు, ముంబై, ఢిల్లీ, కోచ్, త్రివనంతపురం, మధురై, తిరుచిరపల్లి నగరాల నుండి సుమారు 90 వారంలో విమానాలు లభ్యమవుతాయి. ఈ సంవత్సరం, భారత పర్యాటకులు శ్రీలంకకు వచ్చిన మొత్తం టూరిజం లో 22% చక్రంలో ఉన్నారు, జాన్యువరి నుండి డిసెంబర్ మొదటి వారం వరకు సుమారు 5 లక్షల మంది భారతీయులు ద్వీపాన్ని సందర్శించారు.

శ్రీలంకన్ ఎయిర్‌లైన్స్ ప్రపంచంలో 120 గమ్యస్థానాలను తన నెట్‌వర్క్ ద్వారా కలుపుతూ, కొలంబో నుంచి మాల్దీవులు, ఫర్ ఈస్ట్, యూరప్, ఆస్ట్రేలియా, మధ్యప్రాచ్యం వరకు సౌకర్యవంతమైన కనెక్టివిటీని అందిస్తుంది. పర్యాటకులు చిన్న గెట్‌వే, కుటుంబ సందర్శనలు, వివాహాలు, ఎం.ఐ.సి.ఇ. ట్రావెల్ లేదా షార్ట్-బ్రేక్ హాలిడేలు కోసం కూడా సులభంగా ప్రయాణించగలరు. డిసెంబర్, జనవరి నెలలు సుందర వాతావరణం, బ్లూ వైల్ వీక్షణ, ఉత్సవాత్మక ప్రదేశాల సందర్శన కోసం అత్యుత్తమంగా ఉండటంతో భారత పర్యాటకులకు ఈ సీజన్ ప్రత్యేకంగా ఉంటుంది.

శ్రీలంక హోటల్స్ అసోసియేషన్ అధ్యక్షుడు అశోక హెట్టిగోడ ఇలా అన్నారు: "శ్రీలంక పర్యాటక పరిశ్రమ దాని ప్రఖ్యాత వెచ్చదనం మరియు ఆతిథ్యంతో ప్రయాణికులను, ముఖ్యంగా భారతదేశం నుండి వచ్చిన మా స్నేహితులను స్వాగతిస్తూనే ఉంది. ప్రస్తుతం, మారవిలా నుండి పసికుడా వరకు తీరప్రాంతంలోని అన్ని హోటళ్ళు, అలాగే కొలంబో, కాండీ, సాంస్కృతిక ట్రయాంగిల్ మరియు నువారా ఎలియాలోని హోటళ్ళు సజావుగా పనిచేస్తున్నాయి, ప్రస్తుతం 25,000 మంది పర్యాటకులు ఈ ద్వీపంలో తమ బసను ఆస్వాదిస్తున్నారు."

మా బృందాలు ప్రయాణికులు స్వల్ప విహారయాత్రకు ప్లాన్ చేస్తున్నా లేదా ఎక్కువ కాలం బస చేసినా, స్థిరమైన, సౌకర్యవంతమైన సేవతో వారికి మద్దతు ఇవ్వడానికి పూర్తిగా సిద్ధంగా ఉన్నాయి.

## స్కైవైజ్ భాగస్వామ్యంతో విమానరంగంలో టీసీఎస్ కొత్త అడుగు

ముంబై కేంద్రంగా ఉన్న టీసీఎస్, ఎయిర్‌బస్ రూపొందించిన స్కైవైజ్ భాగస్వామ్య కార్యక్రమంలో చేరి ప్రపంచవ్యాప్తంగా ఉన్న విమాన సేవా సంస్థలకు విశ్లేషణాధారిత పరిష్కారాలు అందించేందుకు ముందుకొచ్చింది. స్కైవైజ్ వేదిక విమాన ప్రయాణ, ఇంజినీరింగ్, కార్యకలాపాల సమాచారాన్ని సమగ్రంగా కలిపి సంస్థలు ఎదుర్కొనే ప్రధాన సవాళ్లను తగ్గించేందుకు రూపొందించబడినందున, టీసీఎస్ తన సృజనాత్మక కృత్రిమ మేధ, డిజిటల్ జంట నమూనాలు, క్వాంటమ్ ఆధారిత గణన విధానాల నైపుణ్యంతో నిర్వహణలో నిఖార్సైన అంచనాలు, అనూహ్య మరమ్మతులను తగ్గించే సామర్థ్యం, విమానాల లభ్యత పెంపు, వాహన వినియోగం మరియు పనివేళల ఆప్టిమైజేషన్‌ను మెరుగుపరచే మోడళ్లను అభివృద్ధి చేయనుంది. అదనంగా, కృత్రిమ మేధ ఆధారిత కార్యనిర్వహణ డాష్‌బోర్డులు ఎంఆర్‌ఓ మరియు విమాన కార్యాచరణ బృందాలకు వేగవంతమైన, సమాచారపూర్వక నిర్ణయాల కోసం తోడ్పడనున్నాయి. మొత్తం మీద, టీసీఎస్-స్కైవైజ్ సహకారం విమానరంగాన్ని డేటా ఆధారిత, అనుసంధానిత, భవిష్యత్‌కు సిద్ధమైన దిశగా ముందుకు నడిపే కీలకమైన అడుగుగా నిలుస్తోంది.

## భారత్ ఎన్‌సీఏపీ ఐదు నక్షత్రాలతో హైక్రాస్ భద్రత ప్రతిష్ఠ



టయోటా ఇన్నోవా హైక్రాస్ భారత్ ఎన్‌సీఏపీ పరీక్షల్లో పెద్దల మరియు చిన్నారుల రక్షణ విభాగాల్లో ఐదు నక్షత్రాలు సాధించి దేశంలో అత్యంత భద్రమైన కుటుంబ వాహనాల్లో ఒకటిగా నిలిచింది. టీఎన్‌జీఏ ఆధారిత బలమైన నిర్మాణం, ఆరు సంరక్షణ గాలి సంచులు, మూడు వరుసలలోనూ హెచ్చరికలతో కూడిన భద్రత పట్టు పట్టీలు, శిశువుల కోసం ప్రత్యేక స్థిరీకరణ కట్టడాలు, నాలుగు చక్రాల ముమ్మడి బ్రేకులు, వాహన స్థిరత్వ నియంత్రణ, కొండపై ఆరంభ సహాయం, టైరు ఒత్తిడి పర్యవేక్షణ వంటి క్రియాశీల-నిష్క్రియ రక్షణ వ్యవస్థలు ప్రయాణాన్ని మరింత నమ్మకంగా మారుస్తాయి. ముందస్తు ఢీకొట్టింపు సూచనలు, మార్గపట్టింపు సహాయం, రాడార్ ఆధారిత క్రూజ్ నియంత్రణ, బ్లైండ్ స్పాట్ హెచ్చరికలు, వెనుక సంచారం హెచ్చరికలు, స్వయం ప్రకాశ నియంత్రణ వంటి సాంకేతికతలు డ్రైవర్‌కు తెలివైన రక్షణ కవచంగా నిలుస్తాయి. అత్యుత్తమ ఇంధన సామర్థ్యంతో పనిచేసే స్వయంసమాచార బలీయ హైబ్రిడ్ వ్యవస్థ నిశ్శబ్దం, సమతుల్యత, శక్తిని అందించడంతో పాటు విభిన్న డ్రైవ్ విధానాలు, చురుకైన నిర్వహణను కల్పిస్తుంది. విశాలమైన, శ్రేష్ఠమైన అంతర్గత నిర్మాణంలో మృదుల ఉపరితలాలు, మూడడుగుల వాతావరణ నియంత్రణ, శీతలీకరణ సీట్లు, ఒట్టోమాన్ సీట్ల పొడవైన స్లైడ్, మూడవ వరుస మడత సౌలభ్యం కుటుంబాల ప్రయాణాన్ని మరింత సౌకర్యవంతంగా చేస్తాయి. అనుసంధానిత సమాచార వ్యవస్థలు, దొంగతనం నిరోధక పర్యవేక్షణ, దూర నియంత్రణ, శబ్ద వ్యవస్థ, పెద్ద తెర ప్రదర్శనలు వాహనాన్ని సమగ్రంగా ఆధునీకరిస్తాయి. బలమైన బాహ్య రూపకల్పన, విశ్వసనీయ సేవా మౌలిక వసతులు, విస్తృత హామీతో హైక్రాస్ కుటుంబ ప్రయాణాలకు భద్రత, శైలి, సౌలభ్యాన్ని సమగ్రంగా అందించే నమ్మకమైన సహచరంగా నిలుస్తోంది.

## హెచ్‌సీఎల్టెక్-డాల్ఫిన్ ఎనర్జీ-సేవా చిప్ భాగసంయోగం




హెచ్‌సీఎల్టెక్, డాల్ఫిన్ సెమీకండక్టర్‌తో భాగసంయోగం కుదుర్చి, ఐఓటి మరియు డేటా సెంటర్ వాడుకల కోసం ఎనర్జీ-సేవా చిప్‌లను అభివృద్ధి చేయనుంది. హెచ్‌సీఎల్టెక్ యొక్క సిస్టమ్-ఆన్-చిప్ నిర్మాణ, రూపకల్పన నైపుణ్యాలతో డాల్ఫిన్ యొక్క తక్కువ శక్తి వినియోగ ఐపీను కలిపి, తక్కువ విద్యుత్ వినియోగంతో ఉన్నప్పటికీ శక్తివంతమైన గణన సామర్థ్యం కలిగిన స్కేలబుల్ సోసిలను రూపొందించనుంది. ఈ భాగసంయోగం, పెరుగుతున్న డేటా వాల్యూమ్, కృత్రిమ మేధా పనితీరు, మరియు పర్యావరణ బాధ్యతలోని అవగాహనలో సంస్థలను ముందుకు నడిపేలా చేస్తుంది. హెచ్‌సీఎల్టెక్ మరియు డాల్ఫిన్ కలిసే ఈ ప్రయత్నం, ఐఓటి పరికరాలు, డేటా సెంటర్ వ్యవస్థలు వంటి విస్తృత వినియోగాల కోసం శక్తి-సమర్థవంతమైన, వాతావరణ అనుకూల చిప్‌లను అందించనుందని గుర్తిస్తుంది.

## ఐసిఐసిఐ ప్రూడెన్షియల్ జీవిత బీమా అత్యధిక క్లెయిమ్ నిష్పత్తి

ఐసిఐసిఐ ప్రూడెన్షియల్ జీవిత బీమా సంస్థ హెచ్ 1-ఎఫ్ వై2026లో అత్యధిక 99.33% క్లెయిమ్ నిష్పత్తిని సాధించింది, దేశంలోని ప్రముఖ జీవిత బీమా కంపెనీలలో ఇది అగ్రస్థానంలో ఉంది. సాధారణ పరిశీలన లేకుండా ఉన్న క్లెయిమ్‌లకు సగటు పరిష్కార సమయం కేవలం 1.1 రోజులు మాత్రమే ఉండగా, ఈ కాలంలో మృతుల క్లెయిమ్‌ల మొత్తం విలువ రూ. 893.38 కోట్లు ఉండింది. "క్లెయిమ్ ఫర్ షూర్" కార్యక్రమం కింద, అందుబాటులో ఉన్న అన్ని డాక్యుమెంట్లు సమర్పించిన తర్వాత ఒకరోజులో క్లెయిమ్‌లను పరిష్కరించడం ద్వారా హెచ్ 1-ఎఫ్ వై2026లో రూ. 157.25 కోట్లు విలువైన మృతుల క్లెయిమ్‌లు పరిష్కరించబడ్డాయి. మొబైల్ యాప్, వాట్సాప్, చాట్‌బాట్, వెబ్‌సైట్ వంటి సౌకర్యవంతమైన డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లు వినియోగదారులకు క్లెయిమ్‌లను సులభంగా lodge చేసి ట్రాక్ చేయడానికి సహాయపడుతున్నాయి. కంపెనీ కస్టమర్-మొదటి దృష్టికోణం మరియు డిజిటలైజేషన్ పై దృష్టి సారించడం ద్వారా క్లెయిమ్ పరిష్కారాలను వేగవంతం చేస్తూ, కుటుంబాలకు ఆర్థిక సహాయాన్ని సమయానుకూలంగా అందిస్తోంది.

## చందుభాయి డైమండ్ స్టోర్ వారసత్వ పెళ్లి గహనాలు



హైదరాబాద్ ఆధారిత చందుభాయి డైమండ్ స్టోర్ 22,000 సహజ వజ్రాల మరియు నవరత్నాలతో సప్తభాగాల వారసత్వ పెళ్లి కలెక్షన్‌ను పరిచయం చేసింది. ఇది పురాతన "ఏడూ వారాల నాగళు" సంప్రదాయానికి ఆధారంగా రూపకల్పన చేయబడింది, ఇంతకీ సప్తభాగాల గహనం ఒక్కో రోజుకు ప్రత్యేకంగా ధరించదగిన విధంగా ఉండటంతో పాటు, అన్ని భాగాలను కలిపి ఒక రాజకీయం నమూనాగా కూడా ధరించవచ్చు. ఏకైక మోమెంట్‌లో ఏకైక వజ్రాల ఏర్పాటు మరియు నవరత్నాల ఖచ్చిత ఆస్ట్రలాజికల్ క్రమం ఈ సృష్టిని ఆధ్యాత్మిక, సాంస్కృతిక పరంగా విలక్షణంగా నిలుపుతుంది. ఏ ఒక్క భాగం తన ప్రత్యేక ఆకృతి, రత్నాలు, మరియు కథనాల ద్వారా సంప్రదాయ, శక్తి, శుభసంఖ్యలు, మరియు వంశపారంపర్యాన్ని ప్రతిబింబిస్తుంది. ఈ గహనం ఒక ప్రత్యేక వారసత్వ మల్టిపీస్‌గా, తరాల తరాలకు సమర్పించదగిన విధంగా రూపొందించబడింది, భారత రాజా సంప్రదాయాలను, ఆధ్యాత్మికతను, కళా నైపుణ్యాన్ని, మరియు సాంస్కృతిక గర్వాన్ని సమ్మిళితం చేస్తుంది.

## హెచ్‌ఆర్‌ఎస్ అలుగ్లేజ్ ఐఓటి: 50.92 కోట్ల రూపాయల లక్ష్యం

హైదరాబాద్ ఆధారిత హెచ్‌ఆర్‌ఎస్ అలుగ్లేజ్, అల్యూమినియం ఉత్పత్తుల డిజైన్, ఉత్పత్తి మరియు ఇన్‌స్టాలేషన్ లో నిపుణులు, తన ఐఓటి ద్వారా గరిష్ఠంగా రూ. 50.92 కోట్లు సమీకరించడానికి సిద్ధమవుతోంది. 53.04 లక్షల ఈక్విటీ షేర్లను రూ. 94-96 ధరల పరిధిలో విడుదల చేస్తూ, ఐఓటి డిసెంబర్ 11 నుంచి 15 వరకు ఉంటుంది. ప్రతి రీటైల్ వినియోగదారుని కనీసం 2,400 షేర్లను (రెండు లాట్లు) పూర్వనివేశం చేయవలసి ఉంటుంది, అంటే ₹2,30,400 మినిమం పెట్టుబడి. ఐఓటి ద్వారా సమీకరించిన నిధులు, రాజోడా, అహ్మదాబాద్‌లో ఫాసాడ్ పనుల కోసం అసెంబ్లీ మరియు గ్లాస్ గ్లేజింగ్ లైన్ ఏర్పాటుకు, వర్కింగ్ క్యాపిటల్ అవసరాలకు, మరియు సాధారణ కార్పొరేట్ అవసరాలకు ఉపయోగించబడతాయి. హెచ్ 1-ఎఫ్ వై26 లో కంపెనీ మొత్తం ఆదాయం రూ. 26.35 కోట్లు, ఇబిఐటిడిఏ రూ. 8.45 కోట్లు, నెట్ ప్రాఫిట్ రూ. 4.54 కోట్లు నమోదు చేసింది. రో 34.24%, రోస్ 15.97%, పిఏటి మార్జిన్ 12.22% తో కంపెనీ ఆరోగ్యవంతమైన రాబడి నిష్పత్తులను చూపింది. షేర్లు బిఎస్ఇ ఎస్ఎంఇ ప్లాట్‌ఫామ్‌లో లిస్ట్ చేయబడతాయి.ప్రస్తుత సౌకర్యాన్ని ఆనుకుని 13,714 చదరపు మీటర్ల విస్తరణ ప్రతిపాదించబడింది. సెప్టెంబర్ 30, 2025 నాటికి, కంపెనీ 28 క్రియాశీల ప్రాజెక్టులను కలిగి ఉంది.ప్రస్తుత సౌకర్యాన్ని ఆనుకుని 13,714 చదరపు మీటర్ల విస్తరణ ప్రతిపాదించబడింది. సెప్టెంబర్ 30, 2025 నాటికి, కంపెనీ 28 క్రియాశీల ప్రాజెక్టులను కలిగి ఉంది.

# నిబంధనలు జనజీవితాలకు భారం కాకూడదు



● ఇండిగో సంక్షోభంపై స్పందించిన ప్రధాని ● మంచి నియమ నిబంధనలతో వ్యవస్థలకు మరింత మెరుగు
● ఎన్‌డీఏ కూటమి ఎంపీల సమావేశంలో మోడీ కీలక వ్యాఖ్యలు ● ఇండిగో తన విధానాలను సమీక్షించుకొని, తగిన ఏర్పాట్లు చేసుకోవాలని సూచన ● షోకాజ్ నోటీసులకు బదులిస్తూ ఇండిగో లేఖ

న్యూఢిల్లీ : కేంద్ర మంత్రులకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ కీలక సందేశమిచ్చారు. చట్టాలు, నియమ నిబంధనలు అనేవి జన జీవితాలను సులభతరం చేసేలా ఉండేలా తప్ప, వారిపై భారంగా మారకూడదని మంత్రులకు ప్రధాని హితవు పలికారు. డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) నూతన మార్గదర్శకాల కారణంగా ఇండిగో ఎయిర్ లైన్స్ సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న ప్రస్తుత తరుణంలో ప్రధాని మోదీ చేసిన తాజా వ్యాఖ్యలు ప్రాధాన్యాన్ని సంతరించుకున్నాయి. బుధవారం దిల్లీలో జరిగిన అధికార ఎన్డీఏ కూటమి ఎంపీల సమావేశంలో ప్రధానమంత్రి మోదీ ఈమేరకు సందేశాన్ని ఇచ్చారని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకునే నిర్ణయాల వల్ల ప్రజలు ఇబ్బందిపడే పరిస్థితి రాకుండా చూడాలని ఎంపీలు, మంత్రులకు ప్రధాని సూచించారని తెలిపారు. మంచి నియమ నిబంధనలు అనేవి వ్యవస్థలను మెరుగుపర్చేలా ఉండాలే తప్ప, ప్రజలను వేధించేలా ఉండకూడదని ప్రధాని తేల్చి చెప్పారని రిజిజు పేర్కొన్నారు. అనవసరంగా సాధారణ పౌరులకు ఇబ్బందిని, అసౌకర్యాన్ని కలిగించే చట్టాలు కానీ, నియమ నిబంధనలు కానీ లేకుండా చూడాలని కేంద్ర మంత్రులకు ప్రధాని సూచించారని తెలిపారు. ప్రభుత్వ రూల్స్ వల్ల ప్రజలకు సౌకర్యం కలగాలనే అభిప్రాయాన్ని నరేంద్రమోదీ వ్యక్తం చేశారన్నారు. విమాన పైలట్ల పనిగంటలపై పరిమితులను విధిస్తూ గత సంవత్సరం కొన్ని నూతన మార్గదర్శకాలను డీజీసీఏ జారీ చేసింది. ఈ మార్గదర్శకాలను అమల్లోకి తెచ్చేందుకు అన్ని విమానయాన సంస్థలకు నిర్దిష్ట గడువును ఇచ్చింది. అయితే ఈ గడువులోగా మార్గదర్శకాల మేరకు సంస్థాగత ఏర్పాట్లను ఇండిగో ఎయిర్ లైన్స్ చేసుకోలేకపోయింది. ఈనేపథ్యంలో గత వారం రోజుల వ్యవధిలో ప్రతిరోజు వందలాది విమానాలను ఇండిగో రద్దు చేసుకుంది. ఫలితంగా దేశవ్యాప్తంగా వేలాది మంది ప్రయాణికులు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు. దీనిపై ఇండిగో సీఈఓ పీటర్ ఎల్బర్స్, సీఓఓ ఇసిడ్రె పోర్క్వెరస్లకు కేంద్ర ప్రభుత్వానికి చెందిన డీజీసీఏ షోకాజ్ నోటీసులు జారీ చేసింది. దేశవ్యాప్తంగా ఇండిగో విమాన సర్వీసులు ఎందుకు రద్దు అవుతున్నాయి అనే దానిపై వివరణ ఇవ్వమని ఆ నోటీసుల్లో కోరారు. దీనికి బదులిస్తూ సోమవారం రోజు కేంద్ర ప్రభుత్వానికి ఇండిగో ఓ లేఖను పంపింది. ఇందులో పలు కీలకమైన అంశాలను ప్రస్తావించినట్లు సమాచారం. దీనిపై చర్చించి, ఇండిగో సంక్షోభానికి త్వరితగతిన ఒక పరిష్కారాన్ని కనుగొనేందుకు తాజాగా మంగళవారం రోజు అత్యున్నత స్థాయి సమావేశాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్వహించనుంది. ఇందులో కేంద్ర పౌర విమానయాన శాఖ, విమానయాన సంస్థలు, డీజీసీఏ, ఇతర అనుబంధ విభాగాల సంస్థల ప్రతినిధులు పాల్గొంటారు.

**ఇండిగోకు డీజీసీఏ కఠిన ఆదేశాలు :** మరోవైపు ఇండిగోకు డీజీసీఏ కీలక ఆదేశాలు జారీ చేసింది. సకాలంలో విమాన సర్వీసులను అందించడంలో విఫలమైనందున, విమాన సర్వీసుల సంఖ్యను 5 శాతం మేర తగ్గించాలని ఇండిగోకు నిర్దేశించింది. విమానయాన సేవల అన్ని విభాగాల్లో సర్వీసులు సకాలంలో అందుబాటులో ఉండేలా సమీక్షించుకోవాలని, తగిన ఏర్పాట్లు తీసుకోవాలని సూచించింది. ఒక రూట్లో ఒకే విమానంతో విమాన సర్వీసులను నడిపే పద్ధతిని ఆపాలని ఇండిగోను డీజీసీఏ హెచ్చరించింది. విమాన సర్వీసుల రద్దుకు దారితీసే పద్ధతులను పాటించడాన్ని ఆపాల్సిందే అని తేల్చి చెప్పింది. విమాన సర్వీసుల రివైజ్డ్ షెడ్యూళ్ల సమాచారాన్ని గురువారం సాయంత్రం 5 గంటల్లోగా తమకు సమర్పించాలని ఇండిగోను కోరింది. మొత్తంమీద ఇండిగో సంక్షోభం గురించి నేరుగా ప్రస్తావించకుండానే,దీనిపై చర్చించి, ఇండిగో సంక్షోభానికి త్వరితగతిన ఒక పరిష్కారాన్ని కనుగొనేందుకు తాజాగా మంగళవారం రోజు అత్యున్నత స్థాయి సమావేశాన్ని ప్రధాని మోదీ చేసిన వ్యాఖ్యలు హాట్ టాపిక్గా మారాయి.ప్రధాని సూచన మేరకు చేస్తూ ఏదైనా నిర్ణయం అనేది వేచిచూడాలి.

# వందేమాతరంపై రాజ్యసభలో మాటల యుద్ధం

● పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో వందే మాతరంపై చర్చ ● రాజ్యసభలో అమిత్‌షా, మల్లికార్జున ఖర్గే కీలక వ్యాఖ్యలు

న్యూఢిల్లీ : పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో భాగంగా రాజ్యసభలో జరిగిన ప్రత్యేక చర్చలో వందే మాతరం గీతం ప్రాముఖ్యాన్ని హోంమంత్రి అమిత్ షా ప్రత్యేకంగా వివరిస్తూ మంగళవారం కీలక వ్యాఖ్యలు చేశారు. జాతీయ గీతం 150 ఏళ్ల ప్రయాణాన్ని పురస్కరించుకుని జరిగిన చర్చపై కొన్ని పార్టీలు వ్యక్తం చేసిన అనుమానాలకు సమాధానాలిచ్చారు. అప్పట్లో వందేమాతరం పాడిన వారిని ఇందిరా గాంధీ జైలులో పెట్టారని అమిత్ షా ఆరోపించారు.

వందే మాతరం ప్రభావం ఒక్క రాష్ట్రానికే పరిమితం కాదు!

వందే మాతరం భారతీయుల దేశభక్తి భావనకు ప్రతీక, జాతీయ సంస్కృతి, జాతీయ స్ఫూర్తిని ప్రతిబింబించే అమర సృజన అని అమిత్ షా తెలిపారు. ప్రత్యేక చర్చను బంగాల్ అసెంబ్లీ ఎన్నికలతో అనుసంధానం చేయడం తప్పని స్పష్టం చేశారు. బంకిం చంద్ర చట్టోపాధ్యాయ బంగాల్కు చెందినవారు అయినా, వందే మాతరం ప్రభావం ఒక్క రాష్ట్రానికే పరిమితం కాలేదని చెప్పారు.

మొత్తం దేశాన్ని, విదేశాల్లోని స్వాతంత్ర్య సమరయోధులను కూడా ప్రేరేపించిందని పేర్కొన్నారు. "ఈ రోజు కూడా సరిహద్దుల్లో దేశ రక్షణలో ప్రాణత్యాగం చేసే సైనికుల చివరి మాట వందే మాతరమే" అని అమిత్ షా అన్నారు. జాతీయ గీతం పట్ల గౌరవం పెంపొందేలా యువతకు, రాబోయే తరాలకు దీని చరిత్రను, భావజాలాన్ని అవగాహన చేయడం కీలకమని తెలిపారు. వందే మాతరం స్ఫూర్తి 2047 నాటికి వికసిత్ భారత్ నిర్మాణానికి మార్గదర్శకం అవుతుందని అన్నారు.

**ప్రతిపక్ష విమర్శలకు సమాధానం :** ఈ చర్చను బంగాల్ ఎన్నికలతో అనుసంధానిస్తున్న ప్రతిపక్షాలపై స్పందిస్తూ, "ఇలాంటి వ్యాఖ్యలు చేసే వారు తమ ఆలోచనను మరోసారి పునరాలోచించాలి. దేశభక్తిని రాజకీయ కళ్లజోడుతో చూడకూడదు" అని షా తీవ్రంగా విమర్శించారు. వందే మాతరం గీతం స్ఫూర్తి గతంలో అందించిన శక్తి భవిష్యత్తులో కూడా భారత అభివృద్ధికి దారితీస్తుందని అన్నారు.

**బ్రిటిషర్లతో కలిసి పనిచేశారు:** ఖర్గే విమర్శలు ఆ తర్వాత కాంగ్రెస్ అధ్యక్షుడు, రాజ్యసభ ప్రతిపక్ష నేత మల్లికర్జున ఖర్గే ప్రభుత్వం, ముఖ్యంగా బీజేపీపై తీవ్ర విమర్శలు గుప్పించారు. "1921లో మహాత్మా గాంధీజీ సహాయ నిరాకరణోద్యమం ప్రారంభించగా, వేలాది మంది కాంగ్రెస్ స్వాతంత్ర్య సమర వీరులు వందే మాతరం నినాదాలు చేస్తూ జైళ్లకు వెళ్లారు. కానీ అప్పటి మీ సిద్ధాంత పూర్వీకులు ఎక్కడ ఉన్నారు? వారు బ్రిటిషర్లతో కలిసి పనిచేశారు. మీ చరిత్ర అదే" అని ఖర్గే విమర్శించారు. ప్రధాని మోదీ తరచూ తొలి ప్రధానమంత్రి జవహర్లాల్ నెహ్రూపై అవమానకర వ్యాఖ్యలు చేస్తున్నారని, అమిత్ షా కూడా అదే ధోరణిని అనుసరిస్తున్నారని ఆయన అన్నారు.

**లోక్సభలో 12 గంటలపాటు సాగిన చర్చ :** వందే మాతరం 150 ఏళ్ల ప్రయాణంపై లోక్సభలో సోమవారం జరిగిన ప్రత్యేక చర్చ దాదాపు 12 గంటలు కొనసాగింది. వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు పాల్గొని గీతం స్వాతంత్ర్య సమరంలో పోషించిన పాత్రను వివరించారు. బీజేపీ, ప్రతిపక్ష సభ్యులు పరస్పరం విమర్శలు చేసుకున్నప్పటికీ, గీతం దేశ చరిత్రలో ఉన్న ప్రాముఖ్యంపై అంగీకారం వ్యక్తమైంది.



**వందే మాతరంఏ150 ఏళ్ల ప్రయాణం :** 1875 నవంబర్ 7న బంకిం చంద్ర చట్టోపాధ్యాయ గారు బంగదర్శన్ పత్రికలో వందే మాతరంను మొదట ప్రచురించారు. అనంతరం 1882లో ఆయన రచించిన ఆనందమఠంలో ఈ గీతాన్ని చేర్చారు. రవీంద్రనాథ్ ఠాగూర్ దీనికి స్వరపరిచారు. స్వాతంత్ర్య సమరంలో వందే మాతరం ఒక నినాదంగా, దేశాన్ని ఏకం చేసిన శక్తిగా నిలిచింది. 2024 నవంబర్ 7న 150వ వార్షికోత్సవం సందర్భంగా దేశవ్యాప్తంగా వేడుకలు జరిగాయి.

18వ లోక్సభ 6వ సెషన్, రాజ్యసభ 269వ సెషన్లు డిసెంబర్ 1న ప్రారంభమయ్యాయి. డిసెంబర్ 19తో ముగియున్నాయి. ఈ నేపథ్యంలో వందే మాతరం వార్షికోత్సవాన్ని పుర స్కరించుకుని లోక్సభ, రాజ్యసభల్లో ప్రత్యేక చర్చలు జరిగాయి. దేశభక్తి భావనను పునరుద్ధరించేలా పార్లమెంటు వేదికగా జరిగిన ఈ చర్చ దేశవ్యాప్తంగా దృష్టిని ఆకర్షించింది.

# కేంద్రం కబ్జాలో 'ఈసీ'



● సర్కారుపై- ఆర్ ఎస్ ఎస్ ఆధిపత్యం చెలాయిస్తోంది ● లోక్‌సభలో ఎన్నికల సంస్కరణలపై చర్చ
● విపక్ష నేత రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు ● పలు ప్రశ్నలతో ఎన్‌డిఏ సర్కారుపై నిప్పులు

న్యూఢిల్లీ : ఎన్నికల కమిషన్ (ఈసీ)ను కేంద్రం కబ్జా చేసిందని లోక్సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆరోపించారు. ఓట్ల చోరీకి సంబంధించి తమ వద్ద ఆధారాలు ఉన్నాయని చెప్పారు. ఆరెస్సెస్ వాదులకు సమానత్వంపై నమ్మకం లేదన్నారు. దేశంలోని వైవిధ్యాన్ని నాశనం చేస్తున్నారని విమర్శించారు. ఎన్నికల సంస్కరణల అంశంపై లోక్సభలో ఆయన ప్రసంగిస్తూ పలు వ్యాఖ్యలు చేశారు. లోక్సభలో ఎన్నికల సంస్కరణలపై జరిగిన చర్చలో వివరించారు. ఎన్నికల సంస్కరణలపై కేంద్రానికి మూడు ప్రశ్నలు వేశారు. ఎన్నికల సంఘం స్వయంప్రతిపత్తి ఎందుకు బలహీ నపడుతోంది దాని స్వతంత్రతను నిర్ధారించే యంత్రాంగాలను ప్రభుత్వం పునరుద్ధరిస్తుందా సర్ ప్రక్రియపై అనేక రాష్ట్రాల నుంచి ఫిర్యాదులు అందుతున్న సమయంలో.. ఓటర్ల జాబితాలను తారుమారు చేయకుండా నిరోధించడానికి ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు? ఈసీ నియామకాలు, నిర్ణయాలు రాజకీయ ప్రయోజనాలకు అనుగుణంగా ఎందుకు కనిపిస్తున్నాయి ఈ విషయంలో పారదర్శక సంస్కరణలు చేపట్టడానికి ప్రభుత్వం కట్టుబడి ఉంటుందా?

**నరేంద్ర మోదీ షెడ్యూల్కు అనుగుణంగానే ఈసీ ఎన్నికలు!**

నిజాలు మాట్లాడుతుంటే బీజేపీ ఎంపీలు జీర్ణించు కోలేకపోతున్నారని అన్నారు. దేశంలోని వ్యవస్థలన్నింటిపైనా ఆధిపత్యం చెలాయిస్తోందని మండిపడ్డారు. మహాత్మాగాంధీ హత్య తర్వాత దేశంలోని సంస్థాగత చట్టాన్ని స్వాధీనం చేసుకునే ప్రాజెక్టు ఆరెస్సెస్ చేపట్టిందని రాహుల్ అన్నారు. ఆరెస్సెస్ వాదులకు సమానత్వంపై నమ్మకం లేదన్న రాహుల్, సమానత్వ భారతం కోసం తపించిన జాతిపితను హత్య చేశారని వ్యాఖ్యానించారు. దేశంలోని వైవిధ్యాన్ని ఆర్ఎస్ఎస్ నాశనం చేస్తోందన్నారు. ఆర్ఎస్ఎస్కు నచ్చని నిజాలను క్రమానుగతంగా ప్రజలకు దూరం చేస్తున్నారని రాహుల్ ఆందోళన వ్యక్తంచేశారు. ఆర్ఎస్ఎస్ ఒక్కొక్కటిగా అన్ని వ్యవస్థలను కబ్జా చేస్తోందన్నారు. దేశంలోని వ్యవస్థలన్నిటిపైనా ఆధిపత్యం చూపిస్తోందని విమర్శించారు.

**150 కోట్ల ప్రజలతో కుట్టిన వస్త్రమే భారత్ :** ఈసీ, ఈడీ, సీబీఐ వంటి స్వతంత్ర సంస్థలను కేంద్రం కబ్జా చేసిందని వ్యాఖ్యానించారు. దేశంలో ప్రధాని నరేంద్ర మోదీ షెడ్యూల్కు అనుగుణంగానే ఈసీ ఎన్నికలను నిర్వహిస్తోందని మండిపడ్డారు. భారతీయ జనతా పార్టీ గెలిచిన అన్ని రాష్ట్రాల్లో ఓటర్ల జాబితాలోని అవకతవకలను బయటపెట్టామని రాహుల్ గాంధీ చెప్పారు. వారి స్వార్థం కోసం ఎన్నికల కమిషనర్లకు రక్షణ కల్పించేలా కేంద్రం చట్టాలను తీసుకొచ్చిందని ధ్వజమెత్తారు.పోలింగ్ తర్వాత 45 రోజులకు సీసీ ఫుటేజీ ధ్వంసం చేయాలనే నిబంధన ఎందుకు తీసుకువచ్చారని ప్రశ్నించారు. ఓట్ల చోరీకి సంబంధిచిన ఆధారాలన్నీ ప్రజల ముందుకు తీసుకువచ్చినప్పటికీ ఇప్పటి వరకు వాటిపై ఈసీ తమకు సమాధానం ఇవ్వలేదని పేర్కొన్నారు. హరియాణా ఓటర్ల జాబితాలో బ్రెజిల్కు చెందిన మోడల్కు 23 ఓట్లు ఉన్న అంశాన్ని ఆయన మళ్లీ గుర్తు చేశారు. మన దేశం 150 కోట్ల ప్రజలతో కుట్టిన వస్త్రమన్న రాహుల్, దాన్ని ఓట్లతో కలిపి అల్లారని చెప్పుకొచ్చారు. ఓట్ల చోరీకి సంబంధించి తమ వద్ద ఆధారాలు ఉన్నాయని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య నాశనం కోసం ఈసీని బీజేపీ వాడుకుంటోందని, పథకం ప్రకారమే ఈసీ ఎంపిక ప్యానెల్ నుంచి సీజేఐను తొలగించారని వివరించారు.

# మళ్లీ జనంలోకి విజయ్



● ఆఫ్టర్ లాంగ్ టైం జనాల్లోకి టీవీకే ● స్టాలిన్ నన్నేం చేయలేడంటూ.. సంచలన వ్యాఖ్యలు

చెన్నై : కరూర్ తొక్కిసలాట ఘటన అనంతరం టీవీకే అధినేత విజయ్ మొదటిసారి ప్రజల ముందుకు వచ్చారు. పుదుచ్చేరిలో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్యమంత్రి ఎం. రంగసామి నేతృత్వంలోని పుదుచ్చేరి ప్రభుత్వాన్ని ప్రశంసించారు. రాబోయే రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో డీఎంకేకు ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని తీవ్రంగా విమర్శించారు.సభలో విజయ్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వానికి మాత్రమే పుదుచ్చేరి, తమిళనాడు వేర్వేరని.. కానీ తామంతా కలిసే ఉన్నామని స్పష్టం చేశారు. పుదుచ్చేరికి మద్దతు ఇవ్వడం తన బాధ్యత అని పేర్కొంటూ, రంగసామి ప్రభుత్వం డీఎంకే ప్రభుత్వం వంటిది కాదని, ప్రతిపక్ష పార్టీలతోనూ నిష్పక్షపాతంగా వ్యవహరిస్తుందని కితాబునిచ్చారు. తమ పార్టీ ర్యాలీకి అడగగానే భద్రత కల్పించినందుకు పుదుచ్చేరి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ రాష్ట్ర పాలనకు సంబంధించిన విషయాలను పుదుచ్చేరి ప్రభుత్వం నుంచి నేర్చుకోవాలని.. కానీ ఆయన ఎప్పటికీ నేర్చుకోరని విజయ్ అసహనం వ్యక్తం చేశారు. వచ్చే ఏడాది జరగనున్న రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో డీఎంకేకు ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని ధీమా వ్యక్తం చేశారు.

దివంగత మాజీ సీఎం ఎం.జి.రామచంద్రన్కు పుదుచ్చేరితో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేశారు. ఆ కేంద్ర పాలిత ప్రాంతానికి పూర్తి రాష్ట్ర హోదా ఇవ్వాలని విజయ్ అన్నారు. రాష్ట్ర హోదా కల్పించాలని కోరుతూ పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నో సంవత్సరాల నుంచి 16 తీర్మానాలను ప్రవేశపెట్టినా.. కేంద్రం పట్టించుకోవట్లేదని విమర్శించారు. తమ రాజకీయ ప్రయాణాన్ని, ప్రజా సమావేశాలను, ప్రచార ప్రయత్నాలను అడ్డుకోవాలని చూస్తున్న డీఎంకే ప్రభుత్వంపై విజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారం కోసం అడ్డదారులు తొక్కుతూ.. చట్టాన్ని వంచుతూ, కుట్రలు, కుతంత్రాలతో కూడిన పథకాలు పన్నుతున్న మోసపూరిత డీఎంకే తమ రాజకీయ కార్యకలాపాలను అడ్డుకోలేదని వ్యాఖ్యానించారు. ఎన్ని అడ్డంకులు సృష్టించినా.. తమ పార్టీని అడ్డుకోలేరని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన తమిళనాడు, పుదుచ్చేరి ప్రజలకు, పార్టీ సహచరులకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలిపారు. క్రమశిక్షణ, బాధ్యతతో కూడిన ఉత్సాహవంతులైన యువ కార్యకర్తలు తమపై నిందలు వేసేవారికి గట్టి సమాధానం ఇచ్చారని ప్రశంసించారు. ఈ సభ సక్సెస్ కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేశారు. రాబోయే రోజుల్లో విజయం సాధిస్తామని, ప్రశంసల హారాన్ని అందుకుంటామని తెలిపారు. విజయ్ తొలి బహిరంగ సభ భవిష్యత్తు రాజకీయాలకు ఒక ఆదర్శంగా నిలవనుంది.

# వెంటనే సర్‌ను నిలిపివేయండి



● సర్ నిర్వహించే చట్టబద్ధమైన హక్కు ఈసీకి లేదు ●రాజ్యసభలో ఎంపీ మనీశ్ తివారీ డిమాండ్

న్యూఢిల్లీ : ఓటర్ జాబితా ప్రత్యేక సమగ్ర సవరణను నిర్వహించే చట్టబద్ధమైన హక్కు ఎన్నికల సంఘానికి లేదని కాంగ్రెస్ ఎంపీ మనీశ్ తివారీ ఆరోపించారు. వెంటనే ఈ ప్రక్రియను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సంస్కరణలపై పార్లమెంట్లో జరిగిన వాడీవేడీ చర్చలో భాగంగా ఎస్ఐఆర్ నిర్వహించే న్యాయపరమైన హక్కు ఎన్నికల సంఘానికి ఉందా అని మనీశ్ తివారీ ప్రశ్నించారు. ముందుగా ఈసీ సభ్యులను నియమించే చట్టంపై సవరణ చేయాలని అభిప్రాయపడ్డారు."దేశవ్యాప్తంగా ఎస్ఐఆర్పై చర్చ జరుగుతోందని విచారంగా చెబుతున్నాను. చాలా రాష్ట్రాల్లో ఎస్ఐఆర్ జరుగుతోంది. కానీ, చట్టబద్ధంగా ఎస్ఐఆర్ నిర్వహించే హక్కు ఎన్నికల సంఘానికి లేదని బాధ్యతతో చెబుతున్నాను. రాజ్యాంగంలోని కానీ, చట్టంలో కానీ ప్రత్యేక సమగ్ర సవరణ కోసం ఎటువంటి నిబంధన లేదు. ఏదైనా నియోజకవర్గంలోని ఓటర్ల జాబితాలో ఏదైనా తప్పులు ఉంటే అప్పుడు మాత్రమే వాటిని సరిచేసేందుకు అది కూడా కారణాలు లిఖితపూర్వకంగా నమోదు చేసి దానిని బహిరంగపరచాల్సిన అధికారం ఈసీకి ఉంది. అప్పుడే మాత్రమే వారు(ఈసీ) ఎస్ఐఆర్ నిర్వహించగలదు. అంతేకానీ మ్నొత్తం బిహార్, కేరళ, పశ్చిమ బెంగాల్లలో ఎస్ఐఆర్ ప్రక్రియ చేపట్టలేరు. మొదటగా ఎన్నికల సంఘ సభ్యులను ఎంపిక చేసే పద్ధతిపై చట్టాన్ని సవరించాలి. లోక్సభ ప్రతిపక్షనేత, భారత ప్రధాన న్యాయమూర్తి ఎంపిక చేసే కమిటీలో ఉండాలని నా సూచన."అని కాంగ్రెస్ ఎంపీ ఎమనీశ్ తివారీ, అన్నారు.

**ఎస్ఐఆర్ తేడాగా ఉంది!**

బిహార్లో ఎన్నికల కమిషన్ ఎస్ఐఆర్ చేపట్టి, నల్ ఓటరు జాబితాను ప్రచురించింది. అయితే దీనిలో అనేక తప్పులు ఉన్నాయని, అర్హులైన ఓటర్లను తొలగించారని విపక్షాలు ఆరోపించాయి. ఎన్నికల కమిషన్ మోదీ సర్కార్కు అనుకూలంగా పనిచేస్తోందని పరోక్షంగా విమర్శలు గుప్పించాయి. అంతేకాదు పార్లమెంట్లో ఎస్ఐఆర్పై చర్చించాలని గత కొన్ని రోజులుగా డిమాండ్ చేశాయి. ఈ నేపథ్యంలో 10 గంటలపాటు చర్చకు కేంద్రం అంగీకరించింది. లోక్సభలో చర్చ చేపట్టగా, రాజ్యసభలో కేంద్ర హోంశాఖా మంత్రి అమిత్ షా ఎస్ఐఆర్పై చర్చను ప్రారంభించే అవకాశం ఉంది.

**ఎస్ఐఆర్ 2.0 :** ప్రస్తుతం భారత ఎన్నికల సంఘం 12 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఎస్ఐఆర్ 2.0 నిర్వహిస్తోంది. 2026 ఫిబ్రవరి 21 నాటికి తుది జాబితా విడుదల చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. వాస్తవానికి బిహార్ అసెంబ్లీ ఎన్నికలకు ముందు మొదటి దశ ఎస్ఐఆర్ పూర్తయ్యింది. ఇప్పుడు రెండో దశ ఎస్ఐఆర్ అండమాన్ నికోబార్ దీవులు, ఛత్తీస్గఢ్, గోవా, గుజరాత్, కేరళ, లక్షద్వీప్, మధ్యప్రదేశ్, పుదుచ్చేరి, రాజస్థాన్, తమిళనాడు, ఉత్తరప్రదేశ్, బంగాల్లో జరుగుతోంది. డ్రాఫ్ట్ జాబితా డిసెంబర్ 9న ప్రచురించనున్నారు. అప్పుడే మాత్రమే వారు(ఈసీ) ఎస్ఐఆర్ నిర్వహించగలదు. అంతేకానీ మ్నొత్తం బిహార్, కేరళ, పశ్చిమ బెంగాల్లలో ఎస్ఐఆర్ ప్రక్రియ చేపట్టలేరు. మొదటగా ఎన్నికల సంఘ సభ్యులను ఎంపిక చేసే పద్ధతిపై చట్టాన్ని సవరించాలి. లోక్సభ ప్రతిపక్షనేత, భారత ప్రధాన న్యాయమూర్తి ఎంపిక చేసే కమిటీలో ఉండాలని నా సూచన.' వాస్తవానికి బిహార్ అసెంబ్లీ ఎన్నికలకు ముందు మొదటి దశ ఎస్ఐఆర్ పూర్తయ్యింది. ఇప్పుడు రెండో దశ ఎస్ఐఆర్ అండమాన్ నికోబార్ దీవులు, ఛత్తీస్గఢ్, గోవా, గుజరాత్, కేరళ'అని కాంగ్రెస్ ఎంపీ ఎమనీశ్ తివారీ, అన్నారు.దీనిపై క్లెయిమ్లను, అభ్యంతరాలను ఈ డిసెంబర్ 9 నుంచి 2026 జనవరి 8 వరకు చేయవచ్చు. హియరింగ్, వెరిఫికేషన్ ఈ డిసెంబర్ 9 నుంచి 2026 జనవరి 31 వరకు జరుగుతుంది. 2026 ఫిబ్రవరి 7 తుది ఓటర్ల జాబితా ప్రచురించనుంది ఈసీ.




# ప్రయాణికుల భద్రతపై రాజీపడం

● ప్రయాణికులు ఇబ్బంది పడితే యాజమాన్యాలే బాధ్యత వహించాలి
● కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు



న్యూఢిల్లీః : ఎంత పెద్ద విమానయాన సంస్థ అయినా ప్రయాణికులకు అసౌకర్యం కలిగిస్తే సహించేది లేదన్నారు పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్నాయుడు. ఇండిగో సంక్షోభంపై లోక్సభలో మాట్లాడిన ఆయన, దీనికి ఇండిగో బాధ్యత వహించాలని చెప్పారు. సేవలు క్రమంగా సాధారణస్థితికి చేరుతున్నాయని లోక్సభకు వెల్లడించారు. రద్దయిన విమానాలకు సంబంధించిన రిఫండ్, లగేజీ విషయాలతో పాటు ఎయిర్పోర్టుల్లో రద్దీని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నామని ఆయన వివరించారు. "రోస్టరింగ్ అంశంపై ఇండిగోలో సమస్య తలెత్తింది. ఇండిగో సాఫ్ట్వేర్ సమస్యపై విచారణకు ఆదేశించాం. ప్రయాణికుల భద్రతపై రాజీపడే ప్రసక్తి లేదు. ప్రయాణికులు ఇబ్బంది పడితే యాజమాన్యాలే బాధ్యత వహించాలి. జవాబుదారీగా వ్యహరించాల్సిన బాధ్యత యాజమాన్యానిదే. ఎంత పెద్ద సంస్థ అయినా, ప్రయాణికులకు ఇబ్బంది కలిగించకూడదు.పైలట్ల కొరత నివారించేందుకు శాస్త్రీయంగా రివైజ్డ్ ఫ్లైట్ టైమ్ లిమిటేషన్ అమలు చేశాం. ప్రయాణికుల భద్రతకు ఈ సంస్కరణలు తప్పనిసరి. వీటిపై రాజీపడే ప్రసక్తే లేదు. ప్రభుత్వం బలమైన, పోటీతత్వ విమానయాన పర్యావరణ వ్యవస్థను నిర్మించాలని నిశ్చయించుకుంది. అంతకుముందు సంబంధిత భాగస్వాములను సంప్రదించిన తర్వాత డీజీసీఏ దశలవారీగా ఆ ప్రణాళికను అమలుచేసింది. ఈ నిబంధనను అమలు చేసేందుకు ఇండిగో సమ్మతి తెలిపింది. శీతాకాల షెడ్యూల్ సన్నద్ధతను నిర్ధారించింది. కానీ అంతర్గత రోస్టరింగ్ అంతరాయాల కారణంగా పెద్దసంఖ్యలో సర్వీసులను రద్దుచేయటం వల్ల వేలాదిమంది ప్రయాణికులు ఇబ్బందిపడ్డారు. పౌర విమానయాన శాఖ సూచన మేరకు డీజీసీఎం దర్యాప్తునకు ఆదేశించింది. ఇండిగో సీఈవో, సీవోవోలకు షోకాజు నోటీసులు ఇచ్చాం. విమానాల షెడ్యూల్ను మార్చాలని, సిబ్బందిని పెంచాలని, ప్రయాణికుల సేవలు మెరుగుపర్చాలని, ఆలస్యం చేయకుండా విమానాల రాకపోకలను సాధారణస్థితి తేవాలని సూచించాం. " అని పౌర విమానయాన శాఖ మంత్రి – కె.రామ్మోహన్నాయుడు, అన్నారు

**'దేశవ్యాప్తంగా ఉన్న అన్ని ఎయిర్పోర్టుల్లో సాధారణ పరిస్థితులు' :** ఇండిగో ఎయిర్లైన్స్ సేవలు క్రమంగా సాధారణ స్థితికి చేరుకుంటున్నట్లు పౌర విమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్నాయుడు లోక్సభలో చెప్పారు. "ఇండిగోలో తలెత్తిన సంక్షోభం వేగంగా సాధారణ పరిస్థితికి చేరుకుంటుంది. డిసెంబర్ 5న కేవలం 706 ఇండిగో విమాన సర్వీసులు నడవగా, సోమవారం దాదాపు 1,800 విమాన సర్వీసులను నడిపింది. ప్రస్తుత ఇండిగో సంక్షోభం క్రమంగా సాధారణ స్థితికి వస్తుంది. దేశవ్యాప్తంగా ఉన్న అన్ని ఎయిర్పోర్టుల్లో సాధారణ పరిస్థితులు నెలకొన్నాయి." అని అన్నారు.

**ఇండిగో శీతీకాల విమానాల సంఖ్యలో 5శాతం కోత :** వందల సంఖ్యలో సర్వీసుల రద్దు, అంతరాయాల నేపథ్యంలో పౌర విమానయాన శాఖ డైరెక్టరేట్ జనరల్– ఇండిగో శీతాకాల విమానాల సంఖ్యలో 5శాతం కోత విధించింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. ముఖ్యంగా అధిక డిమాండ్, అధిక ఫ్రీక్వెన్సీ ఉన్న మార్గాల్లో సర్వీసులను తగ్గించినట్లు తెలిపింది. సవరించిన విమానాల షెడ్యూల్ను బుధవారం సాయంత్రం 5గంటలకల్లా సమర్పించాలని ఇండిగోను ఆదేశించింది. ప్రస్తుతం ఇండిగో ఎయిర్లైన్స్ 2వేల 2వందల సర్వీసులను నడుపుతోంది.

# వాణిజ్య చర్చల్లో పురోగతి లేదు

● భారత్ బియ్యం, కెనడా ఎరువులపై అదనపు సుంకాలు
● కెనడా, భారత్‌లపై కొత్త సుంకాలు విధించే అవకాశం
● అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్



వాషింగ్టన్ : భారత్– అమెరికా మధ్య ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందానికి సంబంధించి చర్చలు జరుగుతున్న వేళ అగ్రరాజ్య అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. అమెరికాకు దిగుమతి అయ్యే భారతీయ బియ్యంపై అదనపు సుంకాలు విధించే యోచనలో ఉన్నట్లు తెలిపారు. అలాగే కెనడా నుంచి వచ్చే ఎరువులపై కూడా సుంకాలు విధించే ప్రతిపాదనలో ఉన్నట్లు పేర్కొన్నారు. అమెరికా రైతుల కోసం 12 బిలియన్ డాలర్ల బెయిల్ అవుట్ ప్యాకేజీ ప్రారంభానికి వైట్హౌస్లో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఇందులో పాల్గొన్న ట్రంప్ మాట్లాడుతూ ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు.' విదేశాల నుంచి వస్తున్న దిగుమతులు స్థానిక ఉత్పత్తిదారులకు సవాలు చేస్తున్నాయి. పలు దేశాలు చౌక ధరలకే బియ్యాన్ని అమెరికా మార్కెట్లోకి డంప్ చేస్తున్నాయంటూ వస్తున్న వాదనలను మా ప్రభుత్వం పరిశీలిస్తుంది. భారత్, వియత్నాం, థాయిలాండ్ బియ్యం వల్ల అమెరికా రైతులు నష్టపోతున్నారు. ధరలు తగ్గుతున్నాయని రైతులు అంటున్నారు. వారు డంపింగ్ చేయకూడదు. వారు మోసం చేస్తున్నారు. సుంకాల విధింపు మార్గాన్ని అనుసరించవచ్చు. ఎరువులు చాలా భాగం కెనడా నుంచే వస్తాయి. అవసరమైతే దానిపై వాటిపై కూడా సుంకాలు విధిస్తాం. స్థానిక ఉత్పత్తిని ప్రోత్సహించడమే లక్ష్యం' అని ట్రంప్ పేర్కొన్నారు.వీటన్నింటి వల్ల దక్షిణాదిలో తాము అనేక ఇబ్బందులు పడుతున్నామన్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు విధించిన సుంకాలు పని చేస్తున్నాయని, అయితే, వాటిని రెట్టింపు చేయాలని వ్యాఖ్యానించారు. ఈ క్రమంలో ట్రంప్ మాట్లాడుతూ, వివిధ దేశాలపై విధించిన సుంకాలను పెంచాలా అని అడిగారు. ఇందుకు రైతులు బదులిస్తూ ఇతర దేశాల నుంచి వచ్చే ఉత్పత్తులను నియంత్రించాలని కోరారు.ఇక, భారత్– అమెరికాల మధ్య ట్రేడ్ డీల్కు సంబంధించిన చర్చలు ఈనెల 10 నుంచి దిల్లీలో జరగనున్నాయి. ఇందులో పాల్గొనేందుకు అమెరికా డిప్యూటీ వాణిజ్య ప్రతినిధి రిక్ స్విట్జర్ నేతృత్వంలోని ప్రతినిధుల బృందం మన దేశంలో పర్యటించనున్నారు. అమెరికా రైతుల ఉత్పత్తులను దెబ్బతీసేలా ఉన్న దేశాల జాబితాను సమర్పించాలని వాణిజ్య కార్యదర్శి స్కాట్ బెసెంట్ను డొనాల్ట్ ట్రంప్ ఆదేశించారు. వీటిలో భారత్, థాయ్లాండ్, చైనాలు ముందున్నాయని స్కాట్ బెసెంట్ తెలిపారు. మరిన్ని దేశాలు కూడా ఉన్నాయని, దీనికి సంబంధించి పూర్తి జాబితా అందిస్తామని పేర్కొన్నారు. వీటిపై సత్వరం చర్యలు తీసుకుంటామని ట్రంప్ హామీ ఇచ్చారు. భారత్తో వాణిజ్య ఒప్పందానికి సంబంధించిన చర్చల ప్రారంభానికి ముందే ట్రంప్ అదనపు సుంకాల గురించి ఆలోచనలు చేయడం గమనార్హం.అగ్రరాజ్యానికి తమ ఉత్పత్తులను డంప్ చేస్తున్న దేశాల్లో భారత్, థాయ్లాండ్, చైనాలు ప్రధానంగా ఉన్నాయని సమావేశంలో పాల్గొన్న రైతులు చెప్పారు. చైనా వస్తువులు ఏకంగా ప్యూర్టోరికోలోకి కూడా వెళు న్నాయని వారు ఆందోళన వ్యక్తంచేశారు. అనేక సంవత్సరాలుగా తామే ప్యూర్టోరికోకు బియ్యం ఎగుమతులు చేయడం లేదని వెల్లడించారు. వీటన్నింటి వల్ల దక్షిణాదిలో తాము అనేక ఇబ్బందులు పడుతున్నామన్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు విధించిన సుంకాలు పని చేస్తున్నాయని, అయితే, వాటిని రెట్టింపు చేయాలని వ్యాఖ్యానించారు. ఈ క్రమంలో ట్రంప్ మాట్లాడుతూ, వివిధ దేశాలపై విధించిన సుంకాలను పెంచాలా అని అడిగారు. ఇందుకు రైతులు బదులిస్తూ ఇతర దేశాల నుంచి వచ్చే ఉత్పత్తులను నియంత్రించాలని కోరారు.ఇక, భారత్– అమెరికాల మధ్య ట్రేడ్ డీల్కు సంబంధించిన చర్చలు ఈనెల 10 నుంచి దిల్లీలో జరగనున్నాయి. ఇందులో పాల్గొనేందుకు అమెరికా డిప్యూటీ వాణిజ్య ప్రతినిధి రిక్ స్విట్జర్ నేతృత్వంలోని ప్రతినిధుల బృందం మన దేశంలో పర్యటించనున్నారు.




# అపరిశుభ్రతే అసలు జబ్బు

● ప్రజల్లో చైతన్యం మరింత పెంచాలి ● స్క్రబ్ టైఫస్‌పై అధ్యయనానికి వైద్యనిపుణులతో టాస్క్‌ఫోర్స్ ● ప్రభుత్వ చర్యలతో 48 శాతం తగ్గిన అంటువ్యాధులు ● డెంగ్యూ 56 శాతం, మలేరియా 11 శాతం, చికున్ గున్యా 46 శాతం తగ్గుదల ● సీజనల్ వ్యాధులను పూర్తిగా కట్టడి చేయాలి ● వైద్య ఆరోగ్య శాఖపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : స్క్రబ్ టైఫస్‌పై అధ్యయనం చేసేందుకు, భవిష్యత్‌లో దీన్ని పూర్తిగా నివారించేందుకు జాతీయ స్థాయి వైద్య నిపుణులతో ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అదేశించారు. సచివాలయంలో వైద్యారోగ్య శాఖపై సీఎం చంద్రబాబు సమీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో స్క్రబ్ టైఫస్ తీవ్రత, దాని బారిన పడినవారికి అందుతోన్న వైద్య సాయంపై సమీక్ష చేశారు. రాష్ట్రంలో ప్రస్తుతం 1,592 మంది స్క్రబ్ టైఫస్ బారిన పడ్డారని సీఎంకు అధికారులు వివరించారు. అత్యధికంగా చిత్తూరు జిల్లాలో 420 కేసులు ఉన్నట్లు అధికారులు తెలిపారు. అయితే ఈ వ్యాధి కారణంగానే ప్రాణాలు పోతున్నట్లు ఇప్పటి వరకు నిర్ధారణ కాలేదని చెప్పారు. చనిపోయిన 9 కేసుల్లోనూ కాజ్ ఆఫ్ డెత్‌పై పరిశీలన జరిపామని... స్క్రబ్ టైఫస్ వల్లనే చనిపోయారని ఎక్కడా నిర్ధారణ కాలేదని అధికారులు వివరించారు. ఇతర ఆరోగ్య సమస్యలు, మల్టీ ఆర్గాన్ ఫెయిల్యూర్ కారణంగా ఆ 9 మంది చనిపోయినట్లు అధికారులు సీఎంకు తెలియజేశారు. ప్రజలు స్క్రబ్ టైఫస్ భారిన పడకుండా తీసుకోవాల్సిన చర్యలపై విస్తృతంగా ప్రచారం చేస్తున్నామని...వ్యాధి ఉన్న ప్రాంతాల్లో ప్రత్యేక వైద్య బృందాలతో పరీక్షలు నిర్వహిస్తున్నామని అధికారులు తెలిపారు. దేశంలో అన్ని రాష్ట్రాల్లో స్క్రబ్ టైఫస్ ప్రభావం ఉందని... ఈ వ్యాధికి సంబంధించిన కేసుల్లో ఏపీ 8వ స్థానంలో ఉందని తెలిపారు. తమిళనాడు, ఒడిస్సాలలో 7 వేలు చొప్పున కేసులు ఉన్నాయని వివరించారు. దీనిపై ముఖ్యమంత్రి మాట్లాడుతూ.....స్క్రబ్ టైఫస్‌ను నివారించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు. ఇదే సమయంలో జాతీయ, అంతర్జాతీయ నిపుణులతో ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయాలని సీఎం ఆదేశించారు. ఈ టాస్క్ ఫోర్స్ క్షేత్రస్థాయిలో పర్యటన ద్వారా ఇచ్చే నివేదికను అమలు చేయడంతో వ్యాధిని అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.

**48 శాతం తగ్గిన సీజనల్ వ్యాధులు**

రాష్ట్రంలో సీజనల్ వ్యాధుల నివారణకు తీసుకుంటున్న చర్యలను అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా గత ఏడాది కాలంగా తీసుకున్న ముందస్తు చర్యలతో సీజనల్ వ్యాధులు 48 శాతం మేర తగ్గినట్లు తెలిపారు. 2024 సంవత్సరంలో 5,555 డెంగ్యూ కేసులు రాగా....ఈ ఏడాది జనవరి నుంచి ఇప్పటి వరకు 2,452 కేసులు మాత్రమే వచ్చాయన్నారు. ఈ మేరకు డెంగ్యూ కేసులు 56 శాతం తగ్గాయని తెలిపారు. గత ఏడాది 7,871 మంది మలేరియా బారినపడగా.....ఈ ఏడాది 7,010కి మలేరియా సోకిందన్నారు. మలేరియా కేసుల్లో 11 శాతం తగ్గుదల కనిపించదని వివరించారు. చికున్ గున్యా గత ఏడాది 266 కేసులు రాగా...ఈ ఏడాది 142 వచ్చాయని, చికున్ గున్యా కేసులు 46.5 శాతం తగ్గినట్లు అధికారులు వివరించారు. జపనీస్ ఎన్సెఫాలిటిస్ (%జీజు%) కేసులు 11 నుంచి 2కు తగ్గినట్లు తెలిపారు. పరిశుభ్రత పెంపు, సీజనల్ వ్యాధులపై నిరంతర ప్రచారం, విస్తృత స్థాయిలో పరీక్షలు నిర్వహించడం, ముందు జాగ్రత్తలు కారణంగా సీజనల్ వ్యాధులు 48 శాతం మేరకు తగ్గినట్లు అధికారులు సీఎంకు వివరించారు.

**అపరిశుభ్రతే అసలు జబ్బు....ప్రజల్లో చైతన్యం పెంచాలి**

అనంతరం సీఎం చంద్రబాబు మాట్లాడుతూ....అన్ని శాఖల సమన్వయంతో సీజనల్ వ్యాధులను సున్నా స్థాయికి తీసుకురావాలన్నారు. అంతా కలిసి పనిచేస్తే ఈ లక్ష్యాన్ని చేరుకోవచ్చని సీఎం తెలిపారు. సమాజంలో అతిపెద్ద జబ్బు అపరిశుభ్రతే అని....దీన్ని మార్చగలిగితే అనేక వ్యాధులను దూరం చేయవచ్చని సీఎం అన్నారు. అనేక వ్యాధులకు కారణమైన అపరిశుభ్రతను దూరం చేయాలని, ప్రజల్లో నిరంతరం చైతన్యం నింపాలన్నారు. మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా వంటి వ్యాధుల నివారణకు మరింత పకడ్బందీగా చర్యలు చేపట్టాలని అధికారులను సీఎం ఆదేశించారు. సమీక్షలో వైద్యారోగ్య శాఖ సెక్రటరీ సౌరబ్ గౌర్, వైద్యారోగ్యం, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వీరపాండ్యన్, ఎన్టీఆర్ వైద్యసేవ సీఈవో దినేష్ కుమార్, ఏపీఎంఎస్ఐడీసీ ఛైర్మన్ గిరీశా పాల్గొన్నారు.

## పూర్వోదయతో ఏపీకి ఉషోదయం

అమరావతి, డిసెంబర్ 9 : పూర్వోదయ పథకం కింద రాష్ట్రానికి వచ్చే నిధులతో మూడు ప్రాంతాల అభివృద్ధికి సత్వరం ప్రతిపాదనలు రూపొందించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. ఈ నిధులు సాగునీటి ప్రాజెక్టులు, ఉద్యానపంటల విస్తరణ, గ్రామీణ రహదారులు వంటి మౌలిక వసతుల కల్పనకు వినియోగించేలా ప్రణాళికలు ఉండాలని సీఎం సూచించారు. సచివాలయంలో పూర్వోదయ, సాగునీటి ప్రాజెక్టులపై అధికారులతో మంగళవారం సీఎం సమీక్షించారు. ప్రకాశం సహా, రాయలసీమలోని 82 క్లస్టర్లలో ఉద్యాన పంటల కేంద్రంగా అభివృద్ధి... 20 లక్షల ఎకరాల్లో ఉద్యానవన పంటలను విస్తరించేలా చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి నిర్దేశించారు. పూర్వోదయ స్కీమ్‌లో భాగంగా రూ.40 వేల కోట్లు వివిధ ప్రాజెక్టులను చేపట్టేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. మిగిలిన రూ.20 వేల కోట్లతో మౌలిక వసతుల ప్రాజెక్టులు చేపట్టాల్సి ఉందని... అందుకు అనుగుణంగా కార్యాచరణ ఉండాలన్నారు. ఇందులో రూ.5 వేల కోట్లతో ప్రత్యేకం గ్రామీణ రహదారులు నిర్మించి... జాతీయ రహదా రులు, రాష్ట్ర రహదారులతో అనుసంధానం చేయాలని సీఎం సూచించారు.

## మిర్చి పంటలో తెగుళ్లపై
# అత్యవసర చర్యలు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : మిర్చి పంటపై విస్తృతంగా కనిపిస్తున్న నల్ల తామర పురుగు దాడిపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సీరియస్‌గా స్పందించారు. విజయవాడ క్యాంప్ కార్యాలయం నుండి ఉద్యానవన శాఖ డైరెక్టర్ డా. కే. శ్రీనివాసులతో ఫోన్ ద్వారా మాట్లాడిన మంత్రి, ప్రస్తుత పరిస్థితులపై పూర్తి నివేదికను వెంటనే అందించాలని ఆదేశించారు. రైతులకు ఎలాంటి నష్టం జరగకుండా తక్షణ నివారణ చర్యలు చేపట్టాలని, పురుగు ప్రభావం ఉన్న ప్రాంతాలకు శాస్త్రవేత్తలను వెంటనే క్షేత్రస్థాయికి పంపాలని మంత్రి స్పష్టం చేశారు. మందుల పిచికారీపై శాస్త్రీయ సూచనలు, సాంకేతిక సలహాలను రైతులకు అందించేందుకు ప్రత్యేక బృందాలు పని చేయాలని సూచించారు. 2021 నుంచి రాష్ట్రంలోని అనేక జిల్లాల్లో మిరప పంటపై నల్ల తామర పురుగు దాడి జరుగుతుండటంతో, ఈ సమస్యపై గ్రామస్థాయి అవగాహన కార్యక్రమాలు, రైతు సేవా కేంద్రాల ద్వారా శిక్షణలు నిర్వహించాలని మంత్రి ఆదేశించారు. ఉద్యాన శాఖ సిబ్బందితో పాటు వైఎస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు క్షేత్ర సందర్శనలు చేపట్టి రైతులకు ప్రత్యక్ష మార్గదర్శకత్వం అందించాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా నివారణ చర్యలు, అవగాహన కార్యక్రమాలు జరుగుతున్నాయని, ప్రత్యేక కార్యక్రమాలను ఇప్పటికే అమలు చేస్తున్నామని హార్టికల్చర్ డైరెక్టర్ మంత్రి అచ్చెన్నాయుడికి వివరించారు. రైతుల ప్రయోజనాల కోసం ప్రభుత్వం అత్యవసర చర్యలు తీసుకుంటుందని మంత్రి వెల్లడించారు.

**నివారణ మార్గాలు**

ఈ పురుగు నివారణకు డా వై.యస్.ఆర్ విశ్వ విద్యాలయం వారు సూచించిన సమగ్ర యాజమాన్య పద్ధతులను పాటించాలి. 1. వేసవిలో లోతు దుక్కులు చేసుకోవాలి. 2. ఎకరాకి 200 కేజీల వేప చెక్కను చివరి దుక్కులో వేసుకోవాలి. 3. సిఫారుసు చేసిన మోతదులోనే ఎరువులు వేసుకోవాలి. 4. పంట మార్పిడి చేయాలి. 5. పచ్చిరొట్ట పైరును వేసుకోవాలి. 6. రైతులు సామూహికంగా ఎకరానికి 40 నుంచి 50 నీలి రంగు జిగురు అట్టలను పెట్టుకోవాలి. 7. వేప సంబంధిత పురుగు మందులైన వేప నూనే (10,000 పి.పి.యం.– 1 మి.లీ లీటరు నీటికి లేదా 1500 పి.పి.యం లేదా 3000 పి.పి.యం 2 మి.లీ. 1 లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి. 8. సిఫారుసు చేసిన పురుగు మందులైన బ్రోఫ్లనిలైడ్ 20 ఎస్.సి. 34 మి.లీ., లేదా ఫ్లక్సామెటామైడ్ 20 ఈ.సి. 160 మి.లీ., లేదా ఫిప్రొనిల్ 80% డబ్ల్యు .జి. 40 గ్రా., లేదా స్పైరో టెట్రామాట 15.30% ఓ.డి. 200 మి.లీ. చొప్పున 1 ఎకరానికి పిచికారి చేయాలి. వాడిన పురుగు మందునే మరల వాడకుండా మార్చి మార్చి పిచికారి చేయాలి. విచక్షణా రహితంగా తక్కువ వ్యవధిలో సిఫారుసు చేయని పురుగు మందులను వాడరాదని ఉద్యానవన శాఖ డైరెక్టర్ శ్రీనివాసులు తెలిపారు.

# ఏపీకి పెట్టుబడులపై కొత్త ఆశలు

● లోకేష్ విదేశీ పర్యటనలో పలువురు సిఈఓల భేటీ
● గ్లోబల్ మ్యాప్‌లో మళ్లీ హైలైట్ అవుతున్న ఏపీ



ఎం.గణేశ్, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏపీకి పెట్టుబడులు తీసుకు వచ్చే ప్రయత్నంలో ఐటీ, పరిశ్రమల, నైపుణ్య శిక్షణ శాఖ మంత్రి నారా లోకేష్ విదేశీ బాట పడుతున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అమరావతి నిర్మాణం, విశాఖను ఐటీ హబ్ గా మార్చేందుకు చేస్తున్న ప్రయత్నాలు రాజకీయంగా చర్చకు దారి తీశాయి. గత పాలనలో ఏపీలో పెట్టుబడులు పెట్టడానికి ఎవరూ ముందుకు రాలేదని, మా కూటమి ప్రభుత్వంలో అనేక కార్పొరేట్ కంపెనీలు తరలి వస్తున్నాయని ప్రకటించుకుంటోంది. ఇందుకు అనువుగా విశాఖలో గూగుల్ డేటా సెంటరు ఏర్పాటుకు ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకుంది. అనుబంధంగా మరి కొన్ని సంస్థలు విశాఖ రావడానికి ప్రయత్నాలు చేస్తున్నాయి. ఈ పరిణామం తెలుగుదేశం పార్టీ కేడర్ కు ఉత్సాహాన్ని కలిగిస్తుంది. లోకేష్ విదేశీ టూర్లో ఉంటే ఏపీకి ఎక్కువ లాభం చేకూరుతుందని పార్టీ క్యాడర్ కూడా ప్రచారం చేసుకుంటోంది. లోకేష్ ఇప్పటివరకు అమెరికా, కెనడా, ఆస్ట్రేలియా, సింగపూర్, దావోస్ వంటి దేశాలకు అనేక పర్యటనలు చేశారు.

**టీడీపీ వచ్చింది-పెట్టుబడులు వస్తున్నాయి.**

2024%-%2025 మధ్యకాలంలో ఆయన కనీసం నాలుగు ప్రధాన అంతర్జాతీయ టూర్లు చేశారు. ముఖ్యంగా ఐటీ రంగంలో స్టార్టప్స్, గ్లోబల్ కంపెనీలు, విశ్వవిద్యాలయాలు, ఇన్నోవేషన్ సెంటర్లు, ఆర్ అండ్ డి హబ్‌లతో ఆయన సమావేశాలు ఎక్కువగా జరిగాయి. అమెరికా పర్యటనల్లో గూగుల్, మైక్రోసాఫ్ట్, అమెజాన్, సేల్స్ ఫోర్స్ వంటి సంస్థలతో జరిగిన చర్చలు రాజకీయంగా టీడీపీకి ప్రస్తుత పరిస్థితుల్లో పెద్ద బలమే. 2014%-%2019 మధ్య చంద్రబాబు సృష్టించిన "సిలికాన్ వ్యాలీ %-% ఏపీ కనెక్షన్" మోడల్‌ను ప్రజలకు గుర్తుచేసే ప్రయత్నంగా టీడీపీ వ్యూహకర్తలు దీన్ని ఉపయోగిస్తున్నారు. గూగుల్ డేటా సెంటర్, మైక్రోసాఫ్ట్ హబ్స్, ఆస్ట్రేలియాలో గ్రిఫిత్ యూనివర్శిటీతో జరిపిన చర్చలు సానుకూల వాతావరణంలో ముగిసాయి. గూగుల్ సంస్థ ప్రభుత్వంతో ఎంఓయు కుదుర్చుకున్న తరువాత అనేక ఎస్ ఎం ఈ లు విశాఖ, విజయవాడల్లో టెక్ పార్కుల ఏర్పాటుపై చర్చలు జరిపాయి. పెద్ద పరిశ్రమలు ఏపీలోని పరిస్థితులు పరిశీలనకు వచ్చేందుకు అంగీకరించాయి కూడా. దీనితో టీడీపీ వచ్చింది–పెట్టుబడులు వస్తున్నాయనే సందేశం ప్రజల్లోకి బలంగా వెళ్లింది. ఇది రాజకీయంగా టీడీపీకి ఒక ఆయుధంగా మారింది. మొత్తంగా చూస్తే లోకేష్ విదేశీ పర్యటనల కారణంగా గ్లోబల్ కంపెనీలు మళ్లీ ఏపీ వైపు చూడటం ప్రారంభించాయి.

**గ్లోబల్ మ్యాప్‌లో మళ్లీ హైలైట్**

గ్లోబల్ కంపెనీల ఆసక్తి, ప్రాజెక్టుల చర్చలు, ఎస్ఎంఈలు విశాఖ, విజయవాడలో టెక్ పార్కులు ఏర్పాటుపై ఆసక్తి చూపడంవంటి అంశాలు టీడీపీ ప్రభుత్వ ప్రతిష్టను పెంచుతూ, ఏపీకి పెట్టుబడులు వస్తున్నాయని స్పష్టంగా చూపిస్తోంది. ఇవి వాస్తవ ప్రాజెక్టులుగా మారాలంటేభూసేకరణ, విధాన పరమైన అంశాలు, విద్యుత్ సరఫరా, పారిశ్రామిక సదుపాయాలు వంటి సానుకూల వాతావరణం మెరుగవ్వాలి. రాజకీయంగా మాత్రం ఈ టూర్లు టీడీపీకి కొంత ప్రయోజనాలు కలిగిస్తున్నాయి. పూర్తిగా లాభించాలంటే ఎంఓయుల్ని కార్యరూపం దాల్చాలి. విమర్శలు కూడా తక్కువ లేవు. వైసీపీ దీన్ని పబ్లిసిటీ యాత్రగా వర్ణిస్తోంది. గతంలో రాష్ట్రానికి ప్రకటించిన అనేక ఎంఓయులు అమలు కాలేదన్న పాత విమర్శలను కూడా ఇప్పుడు తెరపైకి తెస్తున్నది. అయితే టీడీపీకి దీనికి ధీటుగానే సమాధానం చెబుతోంది. ఐదేళ్ల వైసీపీ పాలనలో పెట్టుబడిదారుల విశ్వాసం పూర్తిగా దెబ్బతిందని, ఇప్పుడు ఆ నమ్మకాన్ని తిరిగి నిర్మించడానికి విదేశీ పర్యటనలు తప్పకుండా అవసరమని చెబుతోంది.

## రెవెన్యూ సేవలు మరింత సులభతరం



● రియల్‌టైమ్‌లో పట్టాదారు పాస్ పుస్తకాల ఆటో మ్యుటేషన్ ● 2027 డిసెంబర్ నాటికి భూముల రీసర్వే పూర్తి కావాలి ● రెవెన్యూ శాఖ సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశం

అమరావతి, డిసెంబర్ 9: రాష్ట్రంలో రెవెన్యూ సేవలు మరింత సులభతరం కావాలని, చిక్కుముడులు లేకుండా చూడాలని అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. పట్టాదారు పాస్ పుస్తకాలు సహా అన్నింటా రియల్ టైమ్‌లో ఆటో మ్యుటేషన్ జరగాలని తప్పనిసరిగా అమలు చేయాలని ఆదేశించారు. రిజిస్ట్రేషన్ అయిన వెంటనే ఆటోమ్యుటేషన్ జరిగేలా వ్యవస్థను తీర్చిదిద్దాలని స్పష్టం చేశారు. పట్టాదారు పాస్ పుస్తకం కోసం భూ యజమానులు పదేపదే కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి ఉండకూడదని, రెవెన్యూ శాఖలో ఏడాదిలోగా పూర్తి ప్రక్షాళన జరగాలని స్పష్టం చేశారు. దీనిపై ప్రతినెలా సమీక్షిస్తానని ముఖ్యమంత్రి వెల్లడించారు. సచివాలయంలో రెవెన్యూ శాఖపై ముఖ్యమంత్రి మంగళవారం నిర్వహించిన సమీక్షా సమావేశానికి రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్, సీసీఎల్ఏ అధికారులు హాజరయ్యారు. పీజీఆర్ఎస్‌లో మ్యుటేషన్, పట్టాదారు పాస్ పుస్తకాలకు సంబంధించి 1,97,915 ఫిర్యాదులు వచ్చాయని సమావేశంలో అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. ల్యాండ్ నేచర్, క్లాసిఫికేషన్ సంబంధిత వివాదాల దరఖాస్తులు 1,00,835, రీసర్వే అనంతరం భూమి తగ్గిందని వచ్చిన పీజీఆర్ఎస్ దరఖాస్తులు 1,00,295, జాయింట్ ఎల్పీఎంలపై 2,40,479 ఫిర్యాదులు నమోదైనట్టు వివరించారు. రీసర్వే పురోగతిపై ప్రతీ నెలా నివేదిక ప్రస్తుతం 6,693 గ్రామాల్లో రీసర్వే పూర్తి కాగా, ఇంకా 10,123 గ్రామాల్లో చేయాల్సి ఉందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. అయితే 2027 డిసెంబర్ నాటికి రీసర్వే ప్రక్రియ పూర్తి చేయాలని సీఎం ఆదేశించారు. ప్రతీ నెలా రీసర్వే పురోగతిపై నివేదిక ఇవ్వాలని నిర్దేశించారు. జాయింట్ ల్యాండ్ పార్సెల్ మ్యాప్స్ వివాదాలను త్వరితగతిన పరిష్కరించాలని, భూమి వివరాలు డేటా బేస్ ఆన్‌లైన్‌లో ఉంటే ఈసీ జారీ చేయడం సులభమవుతుందని సీఎం అన్నారు. అలాగే 22ఏ జాబితా నుంచి తొలగించాలని వచ్చిన దరఖాస్తులను సత్వరం పరిష్కరించాలని సీఎం సూచించారు. 22ఏ ఫ్రీ హోల్డ్ భూముల విషయంలో అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని చెప్పారు. డాక్యుమెంట్ల వివరాలను ట్యాంపర్ చేయకుండా బ్లాక్ చెయిన్ లాంటి పటిష్ట వ్యవస్థను తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. భూముల వివరాలు అన్నీ పారదర్శకంగా ఆన్‌లైన్‌లో ఉంచితే వివాదాలు తలెత్తవని సూచించారు. డిస్ప్యూటెడ్ ల్యాండ్స్‌గా పరిగణించడం, వాటిని తొలగించడం వంటి అధికారం ఇన్నాళ్లూ జాయింట్ కలెక్టర్ కు ఉండగా... ఇకపై డిస్ప్యూటెడ్ ల్యాండ్స్ పరిష్కరించే అధికారం ఆర్డీవోలకు ఇవ్వాలని ముఖ్యమంత్రి నిర్దేశించారు. చుక్కల భూములను 22ఏ జాబితా నుంచి తొలగించే ప్రక్రియను వేగవంతం చేయాలని చెప్పారు. 1999 వరకూ ప్రాథమిక సహకార సంఘాల వద్ద తాకట్టు పెట్టిన అసైన్డ్ భూములు కూడా 22ఏ జాబితా నుంచి తొలగించాలన్నారు. బంజరు భూములు 1954 కంటే ముందు సేల్ డీడ్స్ రిజిస్టర్ అఫ్ హోల్డింగ్స్‌ను 22ఏ నుంచి తొలగించాలని చెప్పారు. 'మున్సిపల్ పరిధిలో ఉన్న అసైన్డ్ భూములను మంత్రుల కమిటీ సిఫార్సు మేరకు 250 చదరపు గజాల లోపు స్థలాన్ని 50 శాతం బేస్ వాల్యూతో రెగ్యులరైజ్ చేయండి. అలాగే ఆక్వా కల్చర్ చేస్తున్న అసైన్డ్ భూముల్ని సబ్ రిజిస్ట్రార్ విలువ ప్రకారం రెగ్యులరైజ్ చేయండి. అలాగే...10వ తరగతి పూర్తి చేసిన విద్యార్థులకు కుల ధృవీకరణ పత్రం వెంటనే పొందేలా కార్యాచరణ రూపొందించాలి. ఆర్టీజీఎస్ తో అనుసంధానించిన సమాచారం ద్వారా ఆదాయ ధ్రువపత్రం ఇవ్వాలి. స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖలో రూ.10,169 కోట్ల రెవెన్యూ లక్ష్యం పెట్టుకున్నాం. మార్కెట్ విలువలతో భూమి విలువలు అప్ గ్రేడ్ చేయండి.' అని ముఖ్యమంత్రి అధికారులకు స్పష్టం చేశారు. ఇప్పటివరకూ శాఖలో 86 శాతం ఫిర్యాదులు పరిష్కారం గత ఏడాది జూన్ 15 నుంచి ఈ ఏడాది డిసెంబర్ 1వ తేదీ వరకు రెవెన్యూ శాఖకు 5,28,217 గ్రీవెన్సులు రాగా, వాటిలో 4,55,189 అంటే 86 శాతం గ్రీవెన్సులు పరిష్కరమయ్యాయని అధికారులు తెలిపారు. పరిశీలనలో మరో 73 వేల వరకు గ్రీవెన్సులు ఉన్నాయని, ఎవరైనా అర్జీల పరిష్కారంపై అసంతృప్తి వ్యక్తం చేస్తే... ఆ ఫిర్యాదులను తిరిగి ఓపెన్ చేస్తున్నట్టు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు.

# తిరుపతి - సాయినగర్ షిర్డీ ఎక్స్‌ప్రెస్ రైలు ఆరంభం

జెండా ఊపి ప్రారంభించిన కేంద్ర మంత్రి వి. సోమన్న



తిరుపతి : తిరుపతి రైల్వే స్టేషన్‌లో జరిగిన కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మంత్రి బి.సి. జనార్దన్ రెడ్డి ,ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.కేంద్ర రైల్వే, జలశక్తి శాఖ సహాయ మంత్రి వి. సోమన్న వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా తిరుపతి-సాయినగర్ షిర్డీ మధ్య కొత్త ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసును జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో పార్లమెంటు సభ్యులు రాజ్యసభ ఎం.రఘునాథ్ రెడ్డి, తిరుపతి పార్లమెంటు సభ్యులు డాక్టర్ మద్దిల గురుమూర్తి కూడా పాల్గొన్నారు.ఇందులో భాగంగా, తిరుపతి రైల్వే స్టేషన్‌లో జరిగిన కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ రోడ్లు, భవనాలు, మౌలిక సదుపాయాల %ఆ% పెట్టుబడుల శాఖ మంత్రి బి.సి. జనార్దన్ రెడ్డి హాజరయ్యారు. శాసనమండలి సభ్యులు బల్లి కళ్యాణ చక్రవర్తి, తిరుపతి శాసన సభ్యులు ఆరణి శ్రీనివాసులు, ఇతర ప్రజా ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ, ఇతర సీనియర్ రైల్వే అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి వి. సోమన్న మాట్లాడుతూ, తిరుపతి – సాయినగర్ షిర్డీ ఎక్స్‌ప్రెస్ ప్రారంభం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, మహారాష్ట్ర రాష్ట్రాలలో నివసిస్తున్న భక్తులకు ఒక చారిత్రాత్మక రోజని అన్నారు. ప్రస్తుతం తిరుపతి, షిర్డీతో పాటుగా నెల్లూరు, గుంటూరు, సికింద్రాబాద్, బీదర్, మన్మాడ్, ఇతర ముఖ్యమైన స్టేషన్లతో కలుపుకొని 31 స్టాప్‌లతో నేరుగా రైలు ద్వారా ప్రయాణించే అనుసంధానం కలిగి ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ రైలు తీర్థయాత్రలు, పర్యాటకానికి , అనుసంధానాన్ని పెంపొందించుతుందని, ఈ మార్గంలో చుట్టుపక్కల ప్రాంతాలలో ఆర్థికాభివృద్ధికి ఊతమిస్తుందని ఆయన తెలిపారు. ఈ నూతన రైలు మహారాష్ట్ర, ఉత్తర కర్ణాటక, సికింద్రాబాద్ నుండి ప్రత్యక్ష అనుసంధానాన్ని అందిస్తూ ఈ మార్గంలోని ఒక ముఖ్యమైన శివాలయం అయిన పర్లి వైజ్‌నాథ్‌ను కూడా కలుపుతుందని ఆయన అన్నారు.కేంద్ర సహాయ మంత్రి ఆంధ్రప్రదేశ్ రైలు మౌలిక సదుపాయాలలో 2014 నుండి గణనీయమైన వృద్ధిని సాధించిందని పేర్కొన్నారు.2014 నుండి ఆంధ్రప్రదేశ్ 100శాతం విద్యుదీకరణతో 1,580 కి.మీ నూతన ట్రాక్‌ను జోడించింది, రాష్ట్రంలో ఇప్పుడు 73 అమృత్ స్టేషన్లు 3,125 కోట్ల రూపాయల వ్యయంతో పునరాభివృద్ధితో ఉన్నాయని ఆయన అన్నారు.వీటితోపాటు 800 ఫ్లైఓవర్లు, వంతెనల నిర్మాణం,110 లిఫ్టులు, 40 ఎస్కలేటర్ల ఏర్పాటు, అలాగే 16 వందే భారత్ (8 జతలు) 6 అమృత్ భారత్ (3 జతలు) రైలు సేవలను ప్రవేశపెట్టడాన్ని కూడా ఆయన ప్రస్తావించారు.మంత్రి వి. సోమన్న భారత రైల్వేలు తిరుపతిలో రూ. 312 కోట్ల విలువైన తిరుపతి అమృత్ స్టేషన్‌తో సహా ఇతర ప్రాజెక్టు పనులను చేపట్టిందని పేర్కొన్నారు. తిరుపతి-పాకల-కాట్పాడి డబ్లింగ్, గూడూరు – రేణిగుంట 3 వ లైన్, నడికుడి – శ్రీకాళహస్తి కొత్త లైన్, విజయవాడ-గూడూరు 3 వ లైన్, యేర్పేడు - పూడి బైపాస్ లైన్ వంటి ప్రధాన ప్రాజెక్టులు కొనసాగుతున్నాయని ఆయన అన్నారు.



# గోదావరి డెల్టాకు పూర్వవైభవం

● ఉభయగోదావరి జిల్లాల ముంపు నివారణకు లైడార్ సర్వే ● జగన్ హయాంలో గోదావరి డెల్టాకు తీవ్ర నష్టం ● డెల్టా ఆధునీకరణకు చర్యలు ● జలవనరుల శాఖ మంత్రి నిమ్మల



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : గోదావరి డెల్టా ముంపు సమస్య పరిష్కరించడంతో పాటు, ఇరిగేషన్ సమస్యలను పరిష్కరించేలా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని, దీని కోసం డెల్టా ప్రాంతంలో లైడార్ సర్వే కోసం రూ.13.4 కోట్ల రూపాయలు మంజూరు చేశామని తెలిపారు జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు. మంగళవారం అమరావతి సచివాలయంలో గోదావరి డెల్టా ఆధునీకరణ పనులపై సంబంధిత ఇరిగేషన్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ డిసెంబర్ కు గోదావరి జిల్లాలో ముంపు సమస్య మరియు లాకులు, గేట్ల మరమ్మత్తులకు సమగ్ర డిపిఆర్ తయారు చేయాలని ఏజెన్సీని ఆదేశించారు. గత 5ఏళ్ల వైసిపి పాలనలో గోదావరి డెల్టా మోడ్రనైజేషన్ కు నిధులు ఉన్నా పనులు చేయకపోవడమే కాకుండా సగంలో ఉన్న పనులను ప్రీక్లోజర్ చేసి, 150 ఏళ్లలో గోదావరి డెల్టాకు ఎవరూ చేయలేనంత ద్రోహం చేసి, డెల్టా అభివృద్ధికి, ఆధునీకరణ పనులకు సైంధవుడిలా జగన్ అడ్డుపడ్డారని మంత్రి నిమ్మల ఎద్దేవా చేశారు. ఆధునీకరణ పనులు మధ్యలోనే నిలిపివేయడంతో ఉభయ ఉమ్మడి గోదావరి జిల్లాల్లో ముంపు సమస్య తలెత్తడంతో పాటు లాకులు గేట్లు మరమ్మత్తుల పనులు, డ్రైన్ల లో పూడిక తీత పనులు, ఏటిగట్లను బలోపేతం చేసే పనులు నిలిచిపోయి, పంటలు నాశనమైపోయిన పరిస్థితి వచ్చిందని అన్నారు. దీని కారణంగా ఒకప్పుడు ఆంధ్రప్రదేశ్ కు ధాన్యాగారంగా ఉన్న గోదావరిడెల్టా లో ఇప్పుడు మొదటి పంట వేయలేని పరిస్థితి వచ్చిందని, రెండో పంట మాత్రమే వేయాల్సి వస్తోందని, ఇలా డెల్టా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, గోదావరి డెల్టాకు పూర్వవైభవం తీసుకొచ్చేలా వెంటనే లైడార్ సర్వే పూర్తి చేసి, డెల్టా ఆధునీకరణ పనులు మొదలుపెట్టేలా చర్యలు చేపట్టాలని అధికారులను మంత్రి నిమ్మల రామానాయుడు ఆదేశించారు.

గత ప్రభుత్వంలో నిధులు ఉన్నా కూడా కాలువలు, డ్రైన్లలో మట్టితీయకపోగా, లాకులు షట్టర్ల కు కనీసం గ్రీజు పెట్టడానికి ఒక్కరూపాయి కూడా విడుదల చేయలేదని, మంత్రి నిమ్మల ఎద్దేవా చేశారు. ఇప్పటికే ధవళేశ్వరం బ్యారేజ్ కి కొత్త గేట్లను ఏర్పాటు చేయడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రూ.150 కోట్లను మంజూరు చేశారని ఈసందర్భంగా గుర్తుచేశారు.. ఈ సమావేశంలో ఇరిగేషన్ అడ్వైజర్ ఎం. వెంకటేశ్వరరావు, ఈఎన్సీ నరసింహామూర్తి, గోదావరి డెల్టా సిస్టమ్ సిఈ, ఎస్ఈ,ఈఈలు, ఏజెన్సీ ప్రతినిధులు మరియు ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.





# రైజింగ్ సమ్మిట్‌లో పెట్టుబడుల వెల్లువ

రెండో రోజు రూ.2.96 లక్షల కోట్ల పెట్టుబడులు
మొత్తం రూ.5.75 లక్షల కోట్ల పెట్టుబడులు
రైజింగ్ సమ్మిట్‌లో ప్రభుత్వంతో కార్పొరేట్ సంస్థల భారీ ఒప్పందాలు
ఫుడ్ ప్రాసెసింగ్ - డేటాసెంటర్లు - ఫార్మా సెక్టార్ - క్లీన్ ఎనర్జీ లో భారీ ప్రాజెక్టులు
పర్యాటక రంగంలో రూ.7,045 కోట్ల భారీ పెట్టుబడులు
ప్రత్యక్షంగా 10 వేల మందికి%%పరోక్షంగా 30 వేల మందికి ఉపాధి
మహీంద్రా అండ్ మహీంద్ర జహీరాబాద్ యూనిట్ విస్తరణకు రూ.500 కోట్లకు పైగా పెట్టుబడి
ఆహార%-%పానీయాల తయారీ విస్తరణలో కేజేఎస్ ఇండియా రూ.650 కోట్ల పెట్టుబడి
సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో ఒప్పందాలు

**తెలంగాణ ప్రభుత్వం ఫ్యూచర్ సిటీలో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న రైజింగ్ గ్లోబల్ సమిట్ పెట్టుబడుల వరదను కురిపించింది. ఈ రెండు రోజుల లోనే మొత్తం రూ.5.75 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు కుదిరాయి. ఈ నేపథ్యంలో రైజింగ్ సమ్మిట్‌లో ప్రభుత్వంతో కార్పొరేట్ సంస్థల భారీ ఒప్పందాలపై సంతకాలు చేసుకున్నాయి. సీఎం రేవంత్ రెడ్డి దిశా నిర్దేశంతో రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు దేశ, విదేశాలకు చెందిన వివిధ కంపెనీలు ఆసక్తి చూపిస్తున్నాయి. వివిధ కంపెనీల ప్రతినిధులతో సీఎం రేవంత్రెడ్డి వరుస సమావేశాలు నిర్వహిస్తూ బిజీ బిజీగా గడుపుతున్నారు. ఆయన సమక్షంలో పలు కంపెనీలు ఎంవోయూలు కుదుర్చుకుంటున్నాయి. రెండోరోజు ఇప్పటివరకూ రూ.2,96,495 కోట్ల పెట్టుబడులు వచ్చాయి. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌లో రెండో రోజు వివిధ కంపెనీల ప్రతినిధులు తెలంగాణలో భారీగా పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చాయి. వారితో సమావేశమైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

రాష్ట్రంలో పెట్టుబడులు, ఉద్యోగాలు పెంపునకు వచ్చిన భారీ ప్రాజెక్టులు ఎంతో ఉపయోగపడనున్నాయని అధికారులు పేర్కొన్నారు. ముఖ్యంగా ఫుడ్ ప్రాసెసింగ్, డేటా సెంటర్లు, ఔషధ రంగం, క్లీన్ ఎనర్జీ, ఎలక్ట్రానిక్స్ వంటి విభాగాల్లో పెద్ద ఎత్తున ఉద్యోగాలు రానున్నాయి. ఇన్‌ఫ్రాకీ డిసి పార్క్స 150 ఎకరాల్లో 1 గిగావాట్ సామర్థ్యం గల భారీ డేటా పార్క్ అభివృద్ధి చేపట్టుందుకు రూ. 70 వేల కోట్ల పెట్టుబడులతో ముందుకొచ్చింది. జెసీకే ఇన్ఫ్రా ప్రాజెక్ట్స్ లిమిటెడ్ రూ.9 వేల కోట్ల పెట్టుబడితో పెద్ద స్థాయి డేటా సెంటర్ల నిర్మాణం చేపడుతోంది. దీంతో సుమారు 2 వేల మందికి ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉంది. ఏజీపీ గ్రూప్ మొత్తం రూ.6,750 కోట్ల పెట్టుబడితో 1 గిగావాట్ డేటా సెంటర్‌ను ఏర్పాటు చేయనుంది.

బయోలాజికల్ ఈ లిమిటెడ్ (బీఈ) టీకాలు, పరిశోధన-అభివృద్ధి, తయారీ సేవల విస్తరణలో భాగంగా రూ.3,500 కోట్ల కొత్త పెట్టుబడి ప్రకటించింది. గత పెట్టుబడితో కలిపి మొత్తం రూ.4 వేల కోట్లు అవుతుంది. 3 వేలకు పైగా ఉద్యోగాలు రాబోతున్నాయి.

ఫెర్టిస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ రూ.2 వేల కోట్ల పెట్టుబడితో తెలంగాణలో అధునాతన ఆహారం-వ్యవసాయ పరిశోధన కేంద్రం ఏర్పాటు చేయనుంది. దీంతో 800 పైగా ఉద్యోగ అవకాశాలు రానున్నాయి. స్థిర వ్యవసాయానికి అవసరమైన పోషకాలు, బయో ఉత్ప్రేరకాలు తయారీకి రూ.200 కోట్ల పెట్టుబడి ప్రతిపాదించారు.

వింటేజ్ కాఫీ అండ్ బెవరేజెస్ లిమిటెడ్ ఫ్రీజ్-డ్రైడ్ కాఫీ ప్లాంట్ స్థాపనకు రూ.1,100కోట్ల పెట్టుబడితోయూనిట్ఏర్పాటు చేయనుంది. దీని ద్వారా వెయ్యి మంది వరకు ఉద్యోగావకాశాలు లబించనున్నాయి.

రిలయన్స్‌కన్స్యూమర్ ప్రోడక్ట్స్‌లిమిటెడ్ రూ.1,500 కోట్ల పెట్టుబడితో ఏర్పాటు చేయబోయే యూనిట్ ద్వారా వెయ్యి మందికి ఉద్యోగావకాశాలు రానున్నాయి.

ఎలక్ట్రానిక్ తయారీ సేవల విస్తరణలో కేన్స్ టెక్నాలజీ ఇండియా లిమిటెడ్ రూ. 1,000 కోట్లకు పైగా పెట్టుబడి ప్రతిపాదించింది.

ఆర్సీ సీటీ ఎనర్జీ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ మూడు విడతల్లో రూ.2,500 కోట్ల పెట్టుబడులు పెట్టనుంది. దీంతో 1,600 కి పైగా ఉద్యోగాలు లభించ నున్నాయి.

పర్వ్యూ గ్రూప్ 50 మెగావాట్ల సామర్థ్యం గల గ్లోబల్ కెపాసిటీ, ఏఐ ఆధారిత డేటా సెంటర్ ఏర్పాటు చేస్తోంది. దీని ద్వారా 3 వేల మందికి ఉపాధి వచ్చే అవకాశం ఉంది.

అరబిందో ఫార్మా రూ.2 వేల కోట్లతో విస్తరణ చేపట్టి 3 వేలకి పైగా ఉద్యోగాలు సృష్టించనున్నారు.

హెటెరో సంస్థ మందుల తయారీ యూనిట్ల విస్తరణకు రూ.1,800 కోట్ల పెట్టుబడి ప్రకటించింది. దీంతో 9 వేలకి పైగా ప్రత్యక్ష%-%పరోక్ష ఉద్యోగాలు సృష్టించనున్నారు.

గ్రాన్యూల్స్ ఇండియా రూ.1,200 కోట్ల పెట్టుబడితో 2,500%-%3 వేల మందికి ఉపాధి కల్పించనుంది.

భారత్ బయోటెక్ రూ.1,000 కోట్ల పెట్టుబడితో పరిశోధన, అభివృద్ధి, తయారీ సేవల కోసం ఆధునిక కేంద్రం ఏర్పాటు చేస్తోంది. దీంతో 200లకు పైగా ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉంది.

## ప్రపంచ స్థాయి క్రీడా ఈవెంట్లు

ఫీఫా - ఏఐఎఫ్ఎఫ్ ఫుట్‌బాల్ అకాడమీ టాలెర్ అభివృద్ధికి ప్రపంచ స్థాయి అకాడమీ హైదరాబాద్‌లో స్థాపించనున్నారు.తెలంగాణను గ్లోబల్ హాకి హబ్ గా మార్చేందుకు హాకీ మహిళల వరల్డ్ కప్ క్వాలిఫైయర్ 2026 ను 8 దేశాలు పాల్గొనే అంతర్జాతీయ పోటీని గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించనున్నారు. 18 దేశాలు పాల్గొనే ఏషియా రోయింగ్ ఛాంపియన్‌షిప్ 2026 నిర్వహించనున్నారు.హైదరాబాద్ ఇంటర్నేషనల్ చెస్ ఫెస్టివల్ 2026 ప్రపంచంలోనే అతిపెద్ద చెస్ ఉత్సవం కానుంది.

ఆహార-పానీయాల తయారీ విస్తరణలో కేజేఎస్ ఇండియా రూ.650 కోట్ల పెట్టుబడికి ముందుకొచ్చింది. ఈ యూనిట్ ద్వారా 1,551 మందికి ఉపాధి దొరకనుంది.

గోద్రెజ్ ఇండస్ట్రీస్ గ్రూప్ రాష్ట్రంలో పాల ఉత్పత్తి విస్తరణకు రూ.150 కోట్ల పెట్టుబడితో 5 లక్షల లీటర్ల సామర్థ్యం గల యూనిట్‌ను ఏర్పాటు చేయనుంది. ఈ యూనిట్ ద్వారా 300 మందికి ఉద్యోగావకాశాలు రానున్నాయి.

ఆక్వెలాన్ నెక్సస్ లిమిటెడ్ తెలంగాణలో క్లీన్ ఎనర్జీ ఆధారంగా 50 మెగావాట్ల నెట్ జీరో ఉద్గారాల డేటా సెంటర్ ఏర్పాటు చేస్తోంది.

పర్యాటక రంగంలో రూ.7,045 కోట్ల భారీ పెట్టుబడులు

ప్రత్యక్షంగా 10 వేల మందికిపరోక్షంగా 30 వేల మందికి ఉపాధి

ఫుడ్ లింక్ ఎఫ్అండ్‌బీ హెూల్డింగ్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ - రూ.3 ,000 కోట్లు పెట్టుబడులతో ముందుకొచ్చింది.

డ్రీమ్‌వాలీ గోల్ఫ్ అండ్ రిసార్ట్స్ - రూ.1,000 కోట్లతో నిర్మించనున్నారు.

సారస్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్ - రూ.1,000 కోట్లు పెట్టుబడులు వచ్చాయి.

అట్మాస్ఫియర్ కోర్ హెూటల్స్ (మాల్దీవులు) - రూ.800 కోట్లు,

కేఈఐ గ్రూప్ (కామినేని గ్రూప్) - రూ.200 కోట్లు, పోలిన్ గ్రూప్ (టర్కీ), మల్టీవర్స్ హెూటల్స్ - రూ.300 కోట్లు, ఫ్లుడ్రా ఇండియా (స్పెయిన్) - %రూ.300 కోట్లు,

శ్రీ హవిషా హాస్పిటాలిటీ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ - రూ.300 కోట్లు, రిధిరాగ్రూప్-రూ.120 కోట్లు,

సలామ్ నమస్తే దోసా హట్ (ఆస్ట్రేలియా), విశాఖ రిక్రియేషన్ ప్రైవేట్ లిమిటెడ్ - రూ.25 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చాయి.

ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫిల్మ్ అండ్ యానిమేషన్ - ఐఫా ఉత్సవం, ఏథెన్స్ ఈవెంట్ల భాగస్వామ్యం ద్వారా రాష్ట్రానికి రూ.550-600 కోట్ల ఆర్థిక లాభం చేకూరనుంది.

టిడబ్ల్యూఐ గ్రూప్ ప్రపంచంలోనే తొలి ప్లగ్-ఇన్ హైబ్రిడ్ మోటార్‌బైక్ తయారీ కేంద్రం తెలంగాణలో ఏర్పాటు. రూ.1,100 కోట్లు పెట్టుబడితో 500 మందికి ఉద్యోగాల కల్పన అవకాశాలు రానున్నాయి.

మహీంద్రా అండ్ మహీంద్ర జహీరాబాద్ యూనిట్ విస్తరణకు నాలుగేళ్లలో రూ.500 కోట్లకు పైగా పెట్టుబడికి ముందుకొచ్చింది.

ఇండియా ఎక్స్ ట్రీమ్ అడ్వెంచర్ 20 ఎకరాల్లో ఎక్స్ ట్రీమ్ స్పోర్ట్స్, అడ్వెంచర్, ఈ-స్పోర్ట్స్ అరేనా. మొత్తంగా రూ.500 కోట్లు పెట్టుబడి పెట్టింది.

బయోవరం టిష్యూ ఇంజినీరింగ్, రెజెనరేటివ్ మెడిసిన్, సెల్-జీన్ థెరపీకి ప్రత్యేక కేంద్రం రూ. 250 కోట్లు పెట్టుబడులు పెట్టనుంది.

జ్యూరిక్ ఇన్సూరెన్స్ ఇండియాలో తొలి గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్ కోసం హైదరాబాద్‌నుఎంపిక చేసుకుంది.మూడేండ్లలో దశలవారీగా విస్తరించ నున్నారు.

కెనడియన్ ఇంపీరియల్ బ్యాంక్ ఆఫ్ కామర్స్ తమ తొలి భారతీయ GCCని హైదరాబాద్‌లో స్థాపించనున్నట్లు ప్రకటించింది. హైదరాబాద్‌ను గ్లోబల్ ఇంజినీరింగ్ -సైబర్ హబ్‌గా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పేర్కొంది.

మాక్సిమస్ (అమెరికా) గ్లోబల్ పబ్లిక్ సెక్టార్ టెక్నాలజీ-ఆపరేషన్స్ హబ్ ను హైదరాబాద్‌లో ఏర్పాటు చేయనున్నారు.




జీఎంఆర్ స్పోర్ట్స్ ఫ్యూచర్ సిటీ ప్రాజెక్ట్ లో భాగంగా శాటిలైట్ స్పోర్ట్స్ సిటీ అభివృద్ధి చేయనున్నారు.

అనలాగ్ ఏఐ (అలెక్స్ కిప్‌మాన్) హైదరాబాద్‌లో గ్లోబల్ పరిశోధన-ప్రోటో టైపింగ్ ల్యాబ్ ఏర్పాటు చేసేందుకు ముందుకొచ్చింది.

ఆల్ట్ మిన్ బ్యాటరీ ముడి పదార్థాల తయారీ కేంద్రం ప్రతిపాదించారు.

అజయ్ దేవగన్ ఫిల్మ్ స్టూడియో లో స్టూడియోలు, వీఎఫ్ ఎక్స్, వర్క్ షాప్‌లు వంటి ఫిల్మ్ ఎకోసిస్టమ్‌ను పీపీపీ మోడల్‌లో అభివృద్ధి చేయనున్నారు. దీంతో యువతకు ఉపాధి అవకావాలు పెరగనున్నాయి.

తెలంగాణ%-యూఏఈ-ఆఫ్రికా పెట్టుబడి భాగస్వామ్యాల కోసం చర్చించారు. బహుళరంగ పెట్టుబడి డెస్క్ ఏర్పాటుకు ఎంఓయూ చేసుకునేందుకు పరిశీలిం చారు

.బ్లాక్‌స్టోన్ ఆసియా డేటా సెంటర్లు, లాజిస్టిక్స్ పార్కులు, కమర్షియల్ స్పేస్‌లలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపారు.

సత్త్వ గ్రూప్ సమగ్ర పట్టణ అభివృద్ధి, స్టూడెంట్-సీనియర్ లివింగ్ ప్రాజెక్టులపై చర్చించారు.

బ్రిగేడ్ గ్రూప్ సమగ్ర టౌన్‌షిప్ ప్రతిపాదనపై చర్చ. ఫ్యూచర్ సిటీలో ల్యాండ్ అలా ట్మెంట్‌పై ప్రభుత్వం ఆసక్తి కనబరిచింది.

సుమధుర గ్రూప్ కొత్త టౌన్‌షిప్, మధ్యతరగతి నివాస సముదాయాల ప్రతిపాదించారు.

విజ్జీ హెూల్డింగ్స్ మల్టీ-ఒమిక్స్, డిజిటల్ ట్విన్, ప్రిసిషన్ హెల్త్ పరిశోధన కోసం ఆధునిక కేంద్రం ప్రతిపాదించారు.

**కే. నరేష్ గౌడ్,**
**తెలంగాణ బ్యూరో ప్రతినిధి - 9603462268**

## పలు ఒప్పందాల వివరాలు

ఫుడ్ అండ్ ఎఫ్ఎంసీజీ తయారీ యూనిట్‌కు ఆర్‌సీపీఎల్ ఒప్పందం
ఎలక్ట్రానిక్స్ కాంట్రాక్ట్ మ్యానుఫాక్చరింగ్ సేవల విస్తరణకు కైన్స్ టెక్నాలజీ ఒప్పందం
రూ.9 వేల కోట్ల పెట్టుబడి పెట్టేందుకు ప్రభుత్వంతో జేసీకే ఇన్‌ఫ్రా ఒప్పందం
మూడు దశల్లో ఆర్‌సీటీ ఎనర్జీ ఇండియా రూ.2,500 కోట్ల పెట్టుబడులు
50 మెగావాట్ల క్లీన్ ఎనర్జీ డేటా సెంటర్‌కు అక్వెలోన్ నెక్సస్ ఒప్పందం
హైపర్‌స్కేల్ డేటా సెంటర్ క్యాంపస్‌కు ఏజీపీ గ్రూప్ ఒప్పందం
రూ.70 వేల కోట్ల పెట్టుబడులు పెట్టనున్న ఏఐ-రెడీ డేటా పార్క్
ఫార్మాస్యూటికల్ ఫార్ములేషన్స్ యూనిట్లు ఏర్పాటు చేయనున్న హెటెరో గ్రూప్
రాష్ట్రంలో రూ.2 వేల కోట్ల పెట్టుబడులు పెట్టనున్న అరబిందో ఫార్మా
పెప్టైడ్స్ తయారీ అండ్ ఆంకాలజీ సీడీఎంవో యూనిట్ పెట్టనున్న గ్రాన్యూల్స్ ఇండియా
వ్యాక్సిన్, ఆర్అండ్‌డీ, సీడీఎంవో విస్తరణకు బయోలాజికల్-ఈ ఒప్పందం










# విరిగిన చెయ్యి తోనే సెంచరీ చేసిన సచిన్



### ఇరానీకప్ మ్యాచ్‌ను గుర్తు చెసుకున్న మాజీ క్రికెటర్ గురుశరణ్

సచిన్ టెండుల్కర్.. ఈ పేరుకు ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. అంతర్జాతీయ క్రికెట్లో శతక శతకాలు సాధించిన ధీరుడిగా అతడు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాడు. రెండున్నర దశాబ్దాల కెరీర్లో టీమిండియా తరఫున లెక్కకు మిక్కిలి రికార్డులు సాధించి క్రికెట్ గాడ్గా నీరాజనాలు అందుకున్నాడు సచిన్. అయితే, తాను టీమిండియాకు ఎంపికయ్యే క్రమంలో సహచర ఆటగాడు ఒకరు తన కోసం చేసిన త్యాగం గురించి సచిన్ టెండుల్కర్ తాజాగా వెల్లడించాడు. అది 1989- 90 దేశీ క్రికెట్ సీజన్. ముంబైలోని వాంఖడే వేదికగా ఇరానీ కప్ మ్యాచ్లో రెస్టాఫ్ ఇండియా- ఢిల్లీ జట్లు తలపడుతున్నాయి.

సచిన్ కోసం విరిగిన చేతితోనే బ్యాటింగ్ : రెస్టాఫ్ ఇండియాకు ఆడుతున్న సచిన్ సెంచరీకి చేరువలో ఉన్నాడు. ఇంతలో తొమ్మిదో వికెట్ పడింది. అప్పటికి బ్యాటింగ్కు రావాల్సిన ప్లేయర్ గాయపడ్డాడు. అతడు మరెవరో కాదు.. టీమిండియా మాజీ క్రికెటర్ గురుశరణ్ సింగ్ . అతడు బ్యాటింగ్కు వస్తేనే సచిన్ తన శతక మార్కును అందుకోగలడు.సచిన్ కోసం విరిగిన చేతితోనే బ్యాటింగ్ చేసేందుకు గురుశరణ్ సిద్ధమయ్యాడు. అతడి సహకారంతో సచిన్ సెంచరీ (103) పూర్తి చేసుకున్నాడు. ఆ మ్యాచ్ ద్వారా టీమిండియా సెలక్టర్ల దృష్టిని ఆకర్షించి జాతీయ జట్టు తరపున అరంగేట్రానికి బాటలు వేసుకున్నాడు.

అతడి త్యాగం.. నా సెంచరీ : నాటి ఈ ఘటన గురించి సచిన్ టెండుల్కర్ తాజాగా గుర్తు చే సుకున్నాడు. "1989లో నేను ఇరానీ ట్రోఫీ ఆడుతున్న సమయం. టీమిండియా సెలక్షన్ కోసం ట్రయల్స్ జరుగుతున్నాయి. ఆ మ్యాచ్లో నేను 90 పరుగులు పూర్తి చేసుకుని సెంచరీ దిశగా పయనిస్తున్నా.

ఇంతలో తొమ్మిదో వికెట్ పడింది. నేను శతకం పూర్తి చేసుకుని జట్టు పరువు పోకుండా కాపాడాలని అనుకున్నా. కానీ బ్యాటింగ్కు రావాల్సిన గురుశరణ్ చెయ్యి విరిగింది. అయినప్పటికీ.. అప్పటి సెలక్షన్ కమిటీ చైర్మన్ రాజ్ సింగ్ దుంగర్పూర్ .. గురుశరణ్ను నాకు మద్దతుగా నిలవాల్సిందిగా కోరారు.

టీమిండియాకు సెలక్ట్ అయ్యాను :ఆయన మాట ప్రకారం గురుశరణ్ క్రీజులోకి వచ్చాడు. అతడి సాయంతో నేను సెంచరీ పూర్తి చేసుకుని.. టీమిండియాకు సెలక్ట్ అయ్యాను కూడా!.. ఆ తర్వాత గురుశరణ్ కూడా భారత జట్టుకు ఆడాడు. ఆరోజు గురుశరణ్ చూపిన ధైర్యం, ఔదార్యం మరువలేనివి.డ్రెసింగ్రూమ్లో నేను గురుశరణ్కు అందరి ముందు ధన్యవాదాలు తెలిపాను. విరిగిన చెయ్యితో బ్యాటింగ్ చేయడం అంత తేలికేమీ కాదు. నా సెంచరీ పూర్తైందా? లేదా? అన్నది ముఖ్యం కాదు. ఆ సమయంలో అతడు చూపిన ధైర్యం, జట్టు కోసం పడిన తాపత్రయం నా హృదయాన్ని మెలిపెట్టాయి" అని సచిన్ టెండుల్కర్.. గురుశరణ్ పట్ల కృతజ్ఞతాభావం చాటుకున్నాడు.

మ్యాచ్ ఓడినా..కాగా నాటి ఇరానీ కప్ మ్యాచ్లో ఢిల్లీ విధించిన 554 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో రెస్టాఫ్ ఇండియా బ్యాటింగ్ ఆర్డర్ కుప్పకూలింది. 209 పరుగులకే తొమ్మిది వికెట్లు కోల్పోయి కష్టాల్లో కూరుకుపోయింది. ఈ క్రమంలో గురుశరణ్ సాయంతో ఆఖరి వికెట్కు సచిన్ మరో 36 పరుగులు జోడించగలిగాడు. ఇక 245 పరుగులకు రెస్టాఫ్ ఇండియా ఆలౌట్ కాగా.. ఢిల్లీ 309 పరుగుల తేడాతో జయభేరి మోగించింది. అయితే, మ్యాచ్ ఓడినా.. వ్యక్తిగత ప్రదర్శన దృష్ట్యా సచిన్కు టీమిండియా నుంచి పిలుపు అందింది.

# తొలి టీ20 మనదే






దక్షిణాఫ్రికాతో జరుగుతున్న తొలి టీ20 మ్యాచ్‌లో టీమిండియా మెరుగైన ఆటతీరుతో ప్రదర్శించింది. ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా (59 నాటౌట్) మెరుపు అర్ధశతకంతో చెలరేగడంతో భారత్ భారీ స్కోరు సాధించింది. అనంతరం బౌలింగ్‌లోనూ రాణించి ప్రత్యర్థిని ఆరంభంలోనే దెబ్బతీసింది. కటక్‌లోని బారాబతి స్టేడియంలో జరుగుతున్న ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన భారత్, నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 175 పరుగులు చేసింది. అనంతరం లక్ష్య ఛేదనకు దిగిన దక్షిణాఫ్రికా, తాజా సమాచారం అందేసరికి 6.2 ఓవర్లలో 45 పరుగులకే 4 కీలక వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది.టాస్ గెలిచిన దక్షిణాఫ్రికా కెప్టెన్ మార్ క్రమ్ ఫీల్డింగ్ ఎంచుకున్నాడు. బ్యాటింగ్‌కు దిగిన భారత్‌కు ఆరంభంలోనే ఎదురుదెబ్బలు తగిలాయి. శుభ్‌మన్ గిల్ (4), కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ (12), అభిషేక్ శర్మ (17) తక్కువ స్కోర్లకే వెనుదిరిగారు. తిలక్ వర్మ (26), అక్షర్ పటేల్ (23) నిలకడగా ఆడే ప్రయత్నం చేసినా స్కోరు వేగం పెంచలేకపోయారు. ఈ దశలో క్రీజులోకి వచ్చిన హార్దిక్ పాండ్యా విధ్వంసక బ్యాటింగ్‌తో స్కోరు బోర్డును పరుగులు పెట్టించాడు. కేవలం 28 బంతుల్లో 6 ఫోర్లు, 4 సిక్సర్లతో 59 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. దీంతో భారత్ గౌరవప్రదమైన స్కోరు చేయగలిగింది. సఫారీ బౌలర్లలో లుంగి ఎంగిడి 3 వికెట్లతో రాణించగా, సిపామ్లా 2 వికెట్లు పడగొట్టాడు.అనంతరం 176 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన దక్షిణాఫ్రికాకు భారత బౌలర్లు చుక్కలు చూపించారు. ఇన్నింగ్స్ రెండో బంతికే ఓపెనర్ క్వింటన్ డికాక్‌ను అర్షదీప్ సింగ్ డకౌట్‌గా పెవిలియన్ పంపాడు. కాసేపటికే ప్రమాదకర ట్రిస్టన్ స్టబ్స్ (14)ను కూడా అర్షదీప్ ఔట్ చేయగా, కెప్టెన్ మార్ క్రమ్ (14)ను అక్షర్ పటేల్ వెనక్కి పంపాడు. ప్రమాదకర డేవిడ్ మిల్లర్ (1) ను హార్దిక్ పాండ్యా అవుట్ చేయడంతో దక్షిణాఫ్రికా నాలుగో వికెట్ కోల్పోయింది. దీంతో సఫారీ జట్టు ఆరంభంలోనే తీవ్ర ఒత్తిడిలో పడింది.

# ఐపీఎల్ 2026 వేలం జాబితా రిలీజ్



టాటా ఐపీఎల్ 2026 ఆటగాళ్ల వేలం జాబితా ప్రకటించబడింది: 2026 సీజన్ కోసం టాటా ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) ఆటగాళ్ల వేలం జాబితా ఖరారు చేయబడింది, డిసెంబర్ 16న అబుదాబిలో జరగనున్న వేలంలో మొత్తం 350 మంది ఆటగాళ్లు పాల్గొంటారు.ఆటగాళ్ల వేలం కోసం మొత్తం 1,390 మంది ఆటగాళ్లు నమోదు చేసుకున్నారు, వారిలో 350 మంది ఆటగాళ్లు షార్ట్లిస్ట్ చేయబడ్డారుబీ 240 మంది భారతీయులు మరియు 110 మంది విదేశీ రిక్రూట్లు అని మంగళవారం విడుదల చేసిన ఐపీఎల్ మీడియా అడ్వైజరీ చదవబడింది. "ఈ పూల్లో 224 మంది అన్క్యాప్డ్ ఇండియన్ ప్లేయర్లు మరియు 14 మంది అన్క్యాప్డ్ విదేశీ ప్లేయర్లు ఉన్నారు, ఈ సంవత్సరం వేలం జాబితాలో గణనీయమైన లోతు మరియు తాజా ప్రతిభను జోడిస్తున్నారు" అని అడ్వైజరీ జోడించింది.విదేశీ ఆటగాళ్లకు రిజర్వు చేయబడిన 31 స్థానాలతో సహా మొత్తం 77 అందుబాటులో ఉన్న స్లాట్ల కోసం ఫ్రాంచైజీలు పోటీ పడతాయి. అత్యధిక రిజర్వ్ ధర %×చీ=% 2 కోట్లుగా ఉంది, ఈ బ్రాకెట్లో 40 మంది ఆటగాళ్లు వేలంలోకి ప్రవేశించడానికి ఎంచుకున్నారు. వేలం మంగళవారం మధ్యాహ్నం 1:00 గంటలకు ( మధ్యాహ్నం 2:30 గంటలకు) ప్రారంభం కానుంది.ఇటీవల వన్డే రిటైర్మెంట్ నుంచి బయటకు వచ్చిన దక్షిణాఫ్రికా వికెట్ కీపర్-బ్యాటర్ క్వింటన్ డి కాక్ తుది జాబితాలో ఉన్నారు. డి కాక్ రూ. 1 కోటి బేస్ ప్రైస్తో జాబితాలో ఆలస్యంగా చేరాడు. ఈ జాబితాలో ఆస్ట్రేలియా బ్యాటర్ స్టీవ్ స్మిత్ కూడా రూ. 2 కోట్ల బేస్ ప్రైస్తో ఉన్నారు. స్మిత్ చివరిసారిగా 2021లో ఐపీఎల్లో ఆడాడు.వేలంలో తొలి సెట్ ఆటగాళ్లలో భారత్ మరియు ముంబై బ్యాటర్లు పృథ్వీ షా మరియు సర్ఫరాజ్ ఖాన్ ఉన్నారు, వీరిద్దరూ ఒక్కొక్కరు తమ బేస్ ప్రైస్ను రూ. 75 లక్షల వద్ద ఉంచుకున్నారు.ఐపీఎల్ పంచుకున్న జాబితాలో ఇద్దరు ఆస్ట్రేలియన్లు కామెరాన్ గ్రీన్ మరియు జేక్ ఫ్రేజర్-మెక్గుర్క్, న్యూజిలాండ్ మరియు చెన్నై సూపర్ కింగ్స్ మాజీ ఓపెనర్ డెవాన్ కాన్వే మరియు దక్షిణాఫ్రికాకు చెందిన డేవిడ్ మిల్లర్ ఉన్నారు, వీరిలో ఒక్కొక్కరు రూ. 2 కోట్ల బేస్ ప్రైస్తో ఉన్నారు. కోల్కతా నైట్ రైడర్స్ విడుదల చేసిన వెంకటేష్ అయ్యర్ తనను తాను రూ. 2 కోట్ల బేస్ ప్రైస్గా జాబితా చేసుకున్నారు.మూడుసార్లు విజేతగా నిలిచిన జట్టు అత్యధికంగా రూ.64.3 కోట్లతో వేలంలోకి అడుగుపెడుతుంది, ఐదుసార్లు ఛాంపియన్గా నిలిచిన జట్టు రూ.43.4 కోట్లతో ఆ తర్వాతి స్థానంలో ఉంది. ఒకసారి ఐపీఎల్ గెలిచిన సన్రైజర్స్ హైదరాబాద్ జట్టు రూ.25.5 కోట్లతో మూడో స్థానంలో ఉంది.

# హైదరాబాద్‌లో పికిల్ బాల్ లీగ్

### బుధవారం టైటాన్స్‌తో జరిగే హోమ్ షోడౌన్‌కు క్రెడికాన్ మావెరిక్స్ సిద్ధమైంది

అరీనాలో పోటీతత్వ పికిల్బాల్ సాయంత్రం కోసం హైదరాబాద్ సిద్ధమవుతుండటంతో ప్లేఆఫ్ల ఉత్సాహం పెరుగుతోందిహైదరాబాద్, డిసెంబర్ 8, 2025: హైదరాబాద్లో వేగంగా అభివృద్ధి చెందుతున్న పికిల్బాల్ ఉద్యమానికి కొత్త ఊపునిస్తూ, టీమ్ టైటాన్స్తో జరిగే హై-ఎనర్జీ హోమ్ మ్యాచ్కు బుధవారం, సాయంత్రం 6 గంటల నుండి క్రెడికాన్ మావెరిక్స్ ఆతిథ్యం ఇస్తున్నారు. ఈ మ్యాచ్ ది లీగ్, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్లో జరుగుతుంది, ఉత్సాహభరితమైన స్వస్థలం ప్రేక్షకులు పూర్తి శక్తితో హాజరవుతారని భావిస్తున్నారు.ఫ్రాంచైజ్ యాజమాన్యంలోని, వేలం-ఆధారిత ఫార్మాట్కు ప్రసిద్ధి చెందిన హైదరాబాద్ పికిల్బాల్ లీగ్ ఈ సీజన్లో ప్రధాన క్రీడా ఆకర్షణగా నిలిచింది. కాంపాక్ట్ మ్యాచ్ ఫార్మాట్లు, నగరంలో స్టేడియం-శైలి శక్తి మరియు అగ్రశ్రేణి రాకెట్ ప్రతిభ మిశ్రమం అభిమానుల ఆసక్తిని మరియు సమాజ నిశ్చితార్థాన్ని గతంలో ఎన్నడూ లేని విధంగా పెంచుతున్నాయి."హైదరాబాద్ వేగవంతమైన, పోటీతత్వ క్రీడను ఇష్టపడుతుంది మరియు పికిల్బాల్ వారికి సరిగ్గా సరిపోతుందని నిరూపించబడుతోంది" అని క్రెడికాన్ మావెరిక్స్ ప్రతినిధి అభిషేక్ అన్నారు. "మా మద్దతుదారులు అద్భుతంగా ఉన్నారు మరియు బుధవారం వారికి గుర్తుండిపోయే ప్రదర్శన ఇవ్వడానికి మేము సిద్ధంగా ఉన్నాము."టీమ్ టైటాన్స్ మావెరిక్స్ యొక్క బలమైన హోమ్ అడ్వాంటేజ్ను సవాలు చేయడానికి చూస్తుంది, వారం మధ్యలో ఉత్కంఠభరితమైన పోరుకు వేదికను ఏర్పాటు చేస్తుంది. హెచ్పిఎల్లో మ్యాచ్డేలు క్రీడలకు మించి ఆహారం పానీయాల కౌంటర్లు, కుటుంబ చీరింగ్ జోన్లు, అభిమానుల నినాదాలు, అనుకూలీకరించిన బ్యానర్లు మరియు స్టాండ్లలో నగర-కేంద్రీకృత అభిమానులు ఉద్భవిస్తున్నారు. టోర్నమెంట్ దాని అత్యంత కీలకమైన దశ వైపు పెరుగుతున్న కొద్దీ, ఉత్సాహం పెరుగుతోంది. నైపుణ్యం, వ్యూహం మరియు హైదరాబాద్ స్ఫూర్తి వారికి మద్దతు ఇవ్వడంతో, క్రెడికాన్ మావెరిక్స్ గర్జించడానికి సిద్ధంగా ఉంది.

# ఫార్ములా-1 నోరిస్ విజయం



వేలు పట్టి నడక నేర్పించిన నాన్నే... చేయి పట్టుకొని రేసింగ్కు తీసుకెళ్లాడు. పిల్లలకు కిక్ ఇచ్చే గో కార్టింగ్ రేసులో రయ్ రయ్ మనిపించే తనయుని ఉత్సాహాన్ని కళ్లారా చూశాక తండ్రి తన కుమారుడి తపనే తన తపన అనుకున్నాడు. ఏడేళ్ల ప్రాయం నుంచి టీనేజ్కొచ్చాక ఫార్ములావన్లో అరంగేట్రం చేసే వరకు ప్రతి పైసా తండ్రే వెచ్చించాడు. ఇలా తండ్రి ఆడమ్ చేయూత, లాండో నోరిస్ రాతను మార్చింది. ఎఫ్1 చాంపియన్ను చేసింది. ఇప్పుడు ఫార్ములావన్ (ఎఫ్1) ప్రపంచ మంతా నోరిస్ వైపే చూస్తోంది. తాజా ఎఫ్1 వరల్డ్ డ్రైవర్స్ చాంపియన్గా అతను ఘనతకెక్కాడు. 18 ఏళ్ల తర్వాత మెక్లారెన్ రేసింగ్ టీమ్ను విజేతగా నిలిపాడు. చివరిసారిగా హామిల్టన్ 2008లో మెక్లారెన్కు టైటిల్ అందించాడు. దిగ్గజ రేసర్ హామిల్టన్, తాజా చాంపియన్ నోరిస్ ఇద్దరు బ్రిటన్ డ్రైవర్లే కావడం గమనార్హం. ఇక మెక్లారెన్ టీమ్ను కాకుండా దేశం గురించే చెప్పుకుంటే బ్రిటన్ తరఫున 11వ ఫార్ములావన్ చాంపియన్ నోరిస్. 26 ఏళ్ల వయసులో తొలి టైటిల్ సాధించాడు. ఆఖరి రేసుదాకా ఉత్కంఠ రేపినా... స్టార్ రేసర్ వెర్స్టాపెన్ వెనకే ఉండి (రెండో స్థానం) వెంటాడినా తను మాత్రం తక్కువేం కాదని, సర్క్యూట్లో దిగితే తగ్గేదే లేదని తన విజయంతో చాటి చెప్పాడు.

**బాల్యంలోనే రేసింగ్ బాట :** ఏడేళ్ల పసి ప్రాయంలో రేసింగ్ బాట పట్టిన నోరిస్ తాజాగా ఏడో సీజన్లో ప్రపంచ చాంపియన్గా నిలవడం విశేషం. నోరిస్ తండ్రి ఆడమ్ కోటీశ్వరుడు కావడంతో డబ్బుకు కొదవేం లేదు. పైగా ధైర్యం కూడా ఎక్కువే! లేదంటే కోట్లకు వారసుణ్ని ఏ తండ్రి అయిన ప్రమాదకర రేసింగ్కు తీసుకెళ్తాడా. కానీ ఆడమ్ చేయి పట్టుకొని కారులో కూర్చోబెట్టుకొని మరీ కార్టింగ్కు పరిచయం చేశాడు.

అలా మొదలైన ప్రయాణంలో ఓ ఏడాది గడిచేసరికే చిన్న చితక పోటీల్లో గెలవడం కూడా మొదలుపెట్టాడు. ఇలా మూడు, నాలుగేళ్లు గడిచే సరికి 11 ఏళ్ల వయసులో 'ఎంఎస్ఏ బ్రిటిష్ క్యాడెట్ కార్ట్ చాంపియన్షిప్'లో పోటీలకు దిగాడు. మెరుపు వేగం అందిపుచ్చుకొని పలుమార్లు విజేతగా నిలిచాడు. లాండో నోరిస్ రోజు రోజుకి కాదు... కానీ రేసు రేసుకి జోరు పెంచుతున్నాడు. టీనేజ్లో పాల్గొన్న పోటీల్లో తన సత్తా జూనియర్ రేసింగ్ జట్లను ఆకట్టుకునేలా చేసింది. 14

**ఏళ్లకే అవార్డు కూడా...**

నోరిస్కు బాగా తెలిసిన ప్రపంచం రేసింగ్. తనని దూసుకెళ్లేలా చేస్తున్న ప్రపంచం కూడా రేసింగే! అందుకేనేమో అతని 'వేగం' అంతే వేగంగా అవార్డును తెచ్చిపెట్టింది మరి! 14 ఏళ్ల టీనేజ్లోనే నోరిస్ తొలి అవార్డు అందుకున్నాడు. మూడుసార్లు ప్రపంచ చాంపియన్గా నిలిచిన సర్ జాకీ స్టివార్ట్ చేతుల మీదుగా 2013లో ఆ ఏడాదికి సంబంధించి 'ఆటో స్పోర్ట్' అవార్డు అందుకున్నాడు.ఇలా అవార్డుతో పాటు ఆ రేసు, ఈ రేసు గెలుచుకుంటూ సర్క్యూట్పై దుమ్మురేపే ప్రతిభనే ఆలంబనగా చేసుకొని రేసర్లంతా కలలు గనే ఎఫ్1 గడప తొక్కాడు. 2018, జనవరిలో 18 ఏళ్ల నోరిస్ మెక్లారెన్ రేసింగ్ టీమ్ సభ్యుడయ్యాడు. టీమ్ సీఈవో బ్రౌన్ ఆ యువ రేసర్కు అవకాశమివ్వాలని నిర్ణయించాడు. అప్పటికే సీనియర్గా ఉన్న డ్రైవర్ ఫెర్నాండో అలోన్సో స్థానంలో రేసు మొదలుపెట్టిన నోరిస్ ఆ తర్వాత కొంతకాలానికి పోల్ పొజిషన్లు సాధిస్తూ ముందంజ వేశాడు.

అలా ఏకబికిన ఏడేళ్ల పాటు తన టీమ్ మెక్లారెన్ పెట్టిన నమ్మకానికి న్యాయం చేస్తూ ఏ సీజన్లోనూ, ఏ రేసులోనూ నమ్మకం కోల్పోకుండా తన రేసింగ్ జోరు చూపాడు. ఎట్టకేలకు తనకు అవకాశమిచ్చిన మెక్లారెన్ను గెలిపించాడు. ఎఫ్1 అరంగేట్రం నుంచి టైటిల్ గెలిచేదాకా మెక్లారెన్ రేసింగ్ జట్టుతోనే తన ఏడేళ్ల పయనం మొత్తానికి ఇలా విజయవంతంగా సాగిపోతోంది.

**వాడికేమో ఇష్టం, నాకేమో కష్టం :** ఎవరో చెబితేనో... సరదాకో రేసింగ్కు వెళ్లలేదు. ఎంతో ఇష్టపడే కార్టింగ్ కార్ స్టీరింగ్ పట్టాడు. మా ఆడమ్ (నోరిస్ నాన్న) కూడా ప్రోత్సహించాడు. దీని వల్ల ఏడేళ్ల ప్రాయం నుంచి ఇప్పటి వరకు నా కుమారుడిని మిస్ అవుతూనే ఉన్నా.18 ఏళ్ల తర్వాత మెక్లారెన్ రేసింగ్ టీమ్ను విజేతగా నిలిపాడు. చివరిసారిగా హామిల్టన్ 2008లో మెక్లారెన్కు టైటిల్ అందించాడు. దిగ్గజ రేసర్ హామిల్టన్, తాజా చాంపియన్ నోరిస్ ఇద్దరు బ్రిటన్ డ్రైవర్లే కావడం గమనార్హం. ఇక మెక్లారెన్ టీమ్ను కాకుండా దేశం గురించే చెప్పుకుంటే బ్రిటన్ తరఫున 11వ ఫార్ములావన్ చాంపియన్ నోరిస్. 26 ఏళ్ల వయసులో తొలి టైటిల్ సాధించాడు. ఆఖరి రేసుదాకా ఉత్కంఠ రేపినా... స్టార్ రేసర్ వెర్స్టాపెన్ వెనకే ఉండి (రెండో స్థానం) వెంటాడినా తను మాత్రం తక్కువేం కాదని, సర్క్యూట్లో దిగితే తగ్గేదే లేదని తన విజయంతో చాటి చెప్పాడు.

మొదట్లో కార్టింగ్ అంటూ ఇంటికి దూరంగా... సర్క్యూట్కు దగ్గరగా ఎక్కువ సమయం గడిపాడు. అనంతరం జూనియర్ స్థాయి పోటీల కోసమని అటు ఇటూ తిరిగాడు. కొన్నేళ్లుగా ప్రొ సర్క్యూట్ రేసర్గా మరింత బిజీ అయిపోయాడు. ఏం చేస్తాం. వాడికేమో అదే ఇష్టం. వాణ్నిలా రోజులు, నెలల తరబడి విడిచి ఉండటం నాకేమో కష్టం.

# సలాహ్-లివర్పూల్ ఉద్రిక్తత



ఇంటర్ మిలన్తో జరిగిన రెడ్స్ ఛాంపియన్స్ లీగ్ మ్యాచ్లో ఈజిప్ట్ స్టార్ మొహమ్మద్ సలాహ్ను తొలగించిన తర్వాత, లివర్పూల్ తరఫున మొహమ్మద్ సలాహ్ మళ్లీ ఆడతాడో లేదో తనకు తెలియదని ఆర్నే స్లాట్ సోమవారం అంగీకరించాడు. లీడ్స్లో జరిగిన 3-3 డ్రాలో వరుసగా మూడో ఆటకు బెంచ్పై ఉంచిన తర్వాత లివర్పూల్ బాస్ స్లాట్పై అసాధారణ విమర్శలు రావడంతో, శాన్ సిరోలో మంగళవారం రాత్రి జరిగే మ్యాచ్ కోసం సలాహ్ను ఇంగ్లాండ్లో వదిలిపెట్టారు. 33 ఏళ్ల అతను క్లబ్ తనను "బస్సు కింద పడేసినట్లు" భావిస్తున్నానని మరియు స్లాట్తో ఇకపై సంబంధం లేదని చెప్పాడు, ఏప్రిల్లో కొత్త ఒప్పందంపై సంతకం చేసినప్పటికీ సలా జనవరిలో బయటకు వెళ్లే అవకాశం ఉందని నివేదికలు వెలువడ్డాయి.2017లో రోమా నుండి సంతకం చేసినప్పటి నుండి లివర్పూల్ తరఫున 250 సార్లు గోల్స్ చేసిన సలా, రెడ్స్ తరఫున తన చివరి ఆట ఆడారా అని అడిగినప్పుడు, స్లాట్ ఇలా అన్నాడు: "నాకు ఎటువంటి అవగాహన లేదు.""ఈ సమయంలో నేను ఆ ప్రశ్నకు సమాధానం చెప్పలేను" అని స్లాట్ జోడించారు."తనకు ఏమి అనిపిస్తుందో అది అనుభవించే హక్కు అతనికి ఉంది, కానీ దానిని మీడియాతో పంచుకునే హక్కు అతనికి లేదు."ఎల్లాండ్ రోడ్లో ప్రత్యామ్నాయంగా కూడా ఉపయోగించబడని సలా, వచ్చే వారాంతంలో ప్రీమియర్ లీగ్లో బ్రైటన్తో జరిగే హోమ్ మ్యాచ్ తర్వాత ఆఫ్రికా కప్ ఆఫ్ నేషన్స్కు బయలుదేరబోతున్నాడు.తనకు మరియు లివర్పూల్కు నిరాశాజనకమైన సీజన్ మధ్యలో అతను తన పేలుడు వ్యాఖ్యలు చేశాడు.లివర్పూల్ అన్ని పోటీలలో 15 మ్యాచ్లలో కేవలం నాలుగు సార్లు మాత్రమే గెలిచింది మరియు వారి ఇటీవలి యూరోపియన్ ఔటింగ్లో ఐండ్హోవెన్ చేతిలో 4-1 తేడాతో స్వదేశంలో ఓటమి పాలైన తర్వాత తొమ్మిది పాయింట్లతో ఛాంపియన్స్ లీగ్లో 13వ స్థానంలో ఉంది.2017లో రోమా జట్టుతో ఒప్పందం కుదుర్చుకున్నప్పటి నుండి సలా లివర్పూల్ తరఫున 250 సార్లు గోల్స్ చేశాడు మరియు మెర్సీసైడ్లో తన ఐకానిక్ స్పెల్ సమయంలో లివర్పూల్ యొక్క రెండు ప్రీమియర్ లీగ్ టైటిళ్లు మరియు ఒక ఛాంపియన్స్ లీగ్ విజయంలో కీలక పాత్ర పోషించాడు. అతని మాజీ స్వభావానికి నీడ కానీ ఈ సీజన్లో లివర్పూల్ కష్టాల్లో అతను తన మాజీ స్వభావానికి నీడగా ఉన్నాడు - ప్రీమియర్ లీగ్ ఛాంపియన్లు పట్టికలో తొమ్మిదవ స్థానంలో ఉన్నారు - 13 అగ్రశ్రేణి ప్రదర్శనలలో కేవలం నాలుగు గోల్స్."ఎందుకో నాకు తెలియదు కానీ నేను దానిని ఎలా చూస్తున్నానో, ఎవరో నన్ను క్లబ్లో కోరుకోవడం లేదని నాకు అనిపిస్తుంది... ఎవరో నన్ను అన్ని నిందలు వేయాలని కోరుకున్నారని చాలా స్పష్టంగా ఉందని నేను భావిస్తున్నాను" అని సలా వారాంతంలో విలేకరులతో అన్నారు.ఈ సీజన్ ప్రారంభంలో గలాటసారే మరియు ఐన్ట్రాచ్ట్ ఫ్రాంక్ఫర్ట్లో జరిగిన ఛాంపియన్స్ లీగ్ ఆటల కోసం సలాను ప్రారంభ లైనప్ నుండి తొలగించారు, స్లాట్ తన పేలవమైన ఫామ్ మరియు రక్షణాత్మక ప్రయత్నం లేకపోవడంతో నిరాశ చెందుతున్నాడని ఇది మొదటి సూచన.నవంబర్ 26న తో జరిగిన మ్యాచ్లో అతని చివరి లివర్పూల్ ఆరంభం జరిగింది, నవంబర్ ప్రారంభంలో ఆస్టన్.

నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com

# సినిమా

# గోల్డెన్ గ్లోబ్ నామినేషన్స్




83వ గోల్డెన్ గ్లోబ్ అవార్డుల కోలాహాలం మొదలైంది. 2026 ఏడాదికి గానూ నామినేట్ అయిన చిత్రాల జాబితా వెలువడింది. జనవరిలో జరగబోయే అవార్డుల ప్రధానోత్స వానికి సంబంధించి కాలిఫోర్నియాలోని బెవర్లీ హిల్స్ వేదికగా నామినేషన్లు ప్రకటించారు. ప్రఖ్యాత హాలీవుడ్ నటుడు లియోనార్డో డికాప్రియో నటించిన వన్ బ్యాటిల్ ఆఫ్టర్ అనతర్లో చిత్రం ఏకంగా ఎనిమిది విభాగాల్లో నామినేట్ అయింది. నార్వేజియన్ చిత్రం సెంటిమెంటల్ వ్యాల్యూ ఎనిమిది నామినేషన్లతో రెండవ స్థానంలో నిలవగా, ది వైట్ లోటస్ ఆరు విభాగాల్లో నామినేట్ అయ్యాయి. ఈ నామినేషన్లను హాలీవుడ్ నటులు మార్లాన్ వెయెన్స్ - స్కై పి మార్షల్ లైవ్ ఈవెంట్‌లో ప్రకటించారు. నామినేషన్లకు సంబంధించిన జాబితా ఇదే: బెస్ట్ ఫిల్మ్ - డ్రామా విభాగంలో ఫ్రాంకెన్‌స్టైన్, హామ్నెట్, ఇట్ వాస్ జస్ట్ అన్ యాక్సిడెంట్, ది సీక్రెట్ ఏజెంట్, సెంటిమెంటల్ వ్యాల్యూ సిన్నర్స్,బ్లూ మూన్, బగోనియా, మార్టీ సుప్రీమ్, నో అదర్ చాయిస్, నువెల్ వాగ్, వన్ బ్యాటిల్ ఆఫ్టర్ అనతర్ చిత్రాలు పోటీ పడుతున్నాయి. అలాగే బెస్ట్ ఫీమేల్ యాక్టర్ - డ్రామాలో నామినేట్ అయిన వారు జెస్సీ బక్లే (హ్యామ్నెట్), జెన్నిఫర్ లారెన్స్ (డై మై లవ్), రెనేట్ రీన్స్‌వే (సెంట్ మెంటల్ వ్యాల్యూ), జూలియా రాబర్ట్స్ (ఆఫ్టర్ ది హంట్), టెస్సా టాంప్సన్ (హెద్దా), ఎవా విక్టర్ (సారీ బాబీ) పోటీ బరిలో నిలిచారు. బెస్ట్ మేల్ యాక్టర్ విభాగం నుంచి జోయెల్ ఎడ్జర్టన్ (ట్రెయిన్ డ్రీమ్స్), ఆస్కర్ ఐక్ (ఫ్రాంకెన్‌స్టైన్), మైకెల్ బి జోర్డాన్ (సిన్నర్స్), వాగ్నర్ మూరా (ది సీక్రెట్ ఏజెంట్), జెరెమీ ఆలెన్ వైట్ (డెలివర్ మీ ఫ్రం నోహ్వేర్). మ్యూజికల్ మరియు కామెడీ కేటగిరి నుంచి బెస్ట్ ఫీమేల్ యాక్టర్స్‌లో నామినేషన్ పొందినవారు. రోస్ బైరన్, సింథియా ఎరివో, కేట్ హడ్సన్, చేస్ ఇన్ఫినిటీ, అమెండా సెఫ్రైడ్ మరియు ఎమ్మా స్టోన్. బెస్ట్ మేల్ యాక్టర్‌గా నామినేట్ అయినవారు టిమోతి చలమేట్, జార్జ్ క్లూనీ, లియోనార్డో డికా ప్రియో, ఇథాన్ హాక్, లీ బ్యున్-హన్ మరియు జెస్సీ ప్లెమన్స్. యానిమే టెడ్ ఫిల్మ్ ఫీచర్స్ విభాగం నుంచి ఆర్కో డిమన్ స్లేయర్: కిమెట్సు నో యైబా ఇన్ఫినిటీ కాసిల్, ఎలియో, కెపాప్ డీమన్ హంటర్స్, లిటిల్ అమెలీ, జూటో పియా 2 చిత్రాలు పోటీలో ఉన్నాయి. నాన్ ఇంగ్లీష్ సినిమాల విభాగంలో నామినేషన్స్: ఇట్ వాస్ జస్ట్ అన్ యాక్సిడెంట్, అదర్ చాయిస్, ది సీక్రెట్ ఏజెంట్, సెంటిమెంటల్ వ్యాల్యూ, సిరాట్, ది వాయిస్ ఆఫ్ హింద్ రజబ్ పోటీలో ఉన్నాయి. ఫీమేల్ సపోర్టింగ్ రోల్స్ నామినేషన్స్: ఎమిలీ బ్లంట్, ఎల్ ఫానింగ్, ఎరియానా గ్రాండే, ఇంగా ఐబ్స్‌డాటర్ లిల్లి యాస్, ఎమి మాడిగన్ మరియు టేయానా టేలర్ ఉన్నారు. మేల్ సపోర్టింగ్ రోల్స్ నామినేషన్స్: బెనిసియో డెల్ టోరో, జేకబ్ ఎలోర్డీ, పాల్ మేస్కల్, షాన్ పెన్, అడమ్ సాండ్‌లర్, స్టెలాన్ స్కార్స్‌గార్డ్ పోటీ పడుతు న్నారు.దర్శకత్వ విభాగం నుంచి నామినీలు: పాల్ థామస్ ఆండర్సన్, రియాన్ కూగ్లర్, గిలెర్మో డెల్ టోరో, జఫార్ పానాహీ, జోయాకిమ్ ట్రియర్, క్లో జావో పోటీ పడుతున్నారు. బెస్ట్ ఒరిజినల్ స్కోర్ విభాగంలో : అల్‌జాంగ్‌లు అలెక్సాండర్ డెస్ప్లాట్, లూడ్విగ్ గోరాన్‌సన్, జోనీ గ్రీన్‌వూడ్, మ్యాక్స్ రిచ్టర్ మరియు హాన్స్ జిమ్మర్ పోటీ పడుతు న్నారు. ఇదే విభాగం నుంచి అవతార్ : ఫైర్ అండ్ యాష్,కెపాప్ డిమోన్స్హంటర్స్, సిన్నర్స్, వికెడ్: ఫర్ గుడ్ మరియు ట్రైన్ డ్రీమ్స్ ట్రాక్స్ కూడా పోటీ బరిలో ఉన్నాయి. అలాగే సినిమాటిక్ మరియు బాక్స్ ఆఫీస్ అచీవ్‌మెంట్ కేటగిరీకి అవతార్: ఫైర్ అండ్ యాష్, కెపాప్ డిమోన్ హంటర్స్, మిషన్: ఇంపాసిబుల్ ది ఫైనల్ రికనింగ్, సిన్నర్స్, వెపన్స్, వికెడ్: ఫర్ గుడ్, జుటోపియా 2 వంటి కమర్షి యల్ రిలీజ్‌లు పోటీలో ఉన్నాయి.

## యష్ 'టాక్సిక్: ఎ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్ అప్స్'
### - కొత్త టెక్నిషియన్స్‌ను అనౌన్స్ చేసిన టీమ్




'టాక్సిక్: ఎ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్ అప్స్' రిలీజ్‌కు కౌంట్ డౌన్ మొదలైంది. మార్చి 19, 2026న సినిమా వరల్డ్ వైడ్ రిలీజ్ కానుంది. అంటే సినిమా రిలీజ్‌కు మరో వంద రోజుల సమయం మాత్రమే ఉంది. వచ్చే ఏడాది అందరూ ఎంతో ఆసక్తిగా వెయిట్ చేస్తోన్న సినిమాల్లో ఇదొకటి. ఇప్పటికే ఈ సినిమా నుంచి వచ్చిన అప్‌డేట్స్‌తో సినిమాపై అంచనాలు రోజు రోజుకీ పెరుగుతున్నాయి. సినిమాపై ఉన్న ఎక్స్‌పెక్టేషన్స్‌ను నెక్స్ట్ లెవల్‌కు తీసుకెళ్లేలా చిత్ర యూనిట్ 'టాక్సిక్: ఎ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్ అప్స్' నుంచి ఓ సరికొత్త, పవర్ఫుల్ పోస్టర్‌ను రిలీజ్ చేసింది. సెక్సీ, రగ్డ్ లుక్‌లో యష్ ఇందులో కనిపిస్తున్నాడు. మెలి తిరిగిన కండలతో తనొక రక్తంత నిండిన బాత్ టబ్‌లో కూర్చుని ఉన్నాడు. తన ముఖం పూర్తిగా కనిపించటం లేదు. తనపై వెలుగు పడుతుంది.. తను బయటకు దేన్నో తదేకంగా చూస్తున్నట్లున్నాడు. తన శరీరంపై ఉన్న టాటూస్ చూస్తుంటే తనలోని బ్యాడ్ యాష్ వైబ్‌ను క్యారెక్టర్‌ను పోస్టర్‌తో ఆవిష్కరించే ప్రయత్నం చేస్తున్నట్లుంది. ఈ పోస్టర్‌పై అభిమానులు, ప్రేక్షకులు ప్రశంసలు కురిపిస్తున్నారు. 'టాక్సిక్: ఎ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్ అప్స్' సినిమాను మంచి పండుగ సీజన్‌లో రిలీజ్ చేస్తున్నారు. గుడి పడ్వ, ఉగాది, ఈద్ కలిసిన వారాంతం బాక్సాఫీస్ దగ్గర మంచి ఛాన్స్‌ను క్రియేట్ చేస్తోంది. టాక్సిక్ సినిమాకు సంబంధించిన సరికొత్త పోస్టర్‌తో పాటు సినిమా అద్భుతంగా రావటంలో తమదైన పాత్రను పోషిస్తోన్న టెక్నీషియన్స్ వివరాలను కూడా చిత్ర యూనిట్ ప్రకటించింది. జాతీయ అవార్డు గ్రహీత రాజీవ్ రవి సినిమాటోగ్రఫీని నిర్వహిస్తుండగా, సంగీతాన్ని యష్‌తో కేజీఎఫ్‌లో కలిసి పనిచేసిన రవి బస్రూర్ అందిస్తున్నారు. ఎడిటింగ్ వర్క్‌ను ఉజ్వల్ కులకర్ణి ..ప్రొడక్షన్ డిజైన్ బాధ్యతలను టీపీ ఆబిద్ నిర్వహిస్తున్నారు. జాన్ విక్ వంటి చిత్రాలకు పని చేసిన హాలీవుడ్ యాక్షన్ డైరెక్టర్ జెజె పెర్రీ, జాతీయ అవార్డు గ్రహీత అన్బరివ్ కలిసి ఈ చిత్రంలోని కీలక యాక్షన్ సన్నివేశాలను రూపొందిస్తున్నారు.

## "త్రీ రోజెస్" సీజన్ 2 మా కెరీర్ లో ఎంతో స్పెషల్

ఈషా రెబ్బా, సత్య, హర్ష చెముడు, ప్రిన్స్ సిసిల్, హేమ, సత్యం రాజేశ్, కుషిత కల్లపు ప్రధాన పాత్రల్లో నటించిన వెబ్ సిరీస్ "త్రీ రోజెస్". ఆహా ఓటీటీలో సూపర్ హిట్టయిన ఈ సిరీస్ సీజన్ 2 ఈ నెల 12వ తేదీ నుంచి స్ట్రీమింగ్ కు రెడీ అవుతోంది. రాశీ సింగ్ మరోకీ రోల్ చేసింది. ఈ సిరీస్ ను మాస్ మూవీ మేకర్స్ బ్యానర్ పై ఎస్ కేఎన్ నిర్మిస్తు న్నారు. డైరెక్టర్ మారుతి షో రన్నర్ గా వ్యవహరిస్తున్నారు. రవి నంబూరి, సందీప్ బొల్ల రచన చేయగా..కిరణ్ కె కరవల్ల దర్శకత్వం వహించారు. "త్రీ రోజెస్" సీజన్ 2 హైలైట్స్ తెలిపారు హీరోయిన్ ఈషా రెబ్బా, యాక్టర్ హర్ష చెముడు. హీరోయిన్ ఈషా రెబ్బా మాట్లాడుతూ... "త్రీ రోజెస్" సీజన్ 2లో నేను కంటిన్యూ కావడం హ్యాపీగా ఉంది. సీజన్ 1లో ఫీమేల్ క్యారెక్టర్స్‌కు వేర్వేరు సీన్స్ ఉంటాయి. ఈ సీజన్ 2లో ఆ క్యారెక్టర్స్ అన్నింటికి కలిపి కాంబినేషన్ సీన్స్ ఉంటాయి. వెకేషన్‌కు వెళ్లే సన్నివేశాలు సీన్స్ చేశాం. నేను రాశీ కుషిత మూడుకీ రోల్స్ చేశాం. రాశీ ఫైర్ బ్రాండ్ లా ఉంటుంది. కుషిత చిన్న పిల్లలా అల్లరి చేసేది. వీళ్లిద్దరితో కలిసి నటించడం ఎంజాయ్ చేశాను. ఈ సిరీస్‌లో గ్లామర్ డోస్ పెంచలేదు. యూత్ ఫ్యామిలీ అంతా కలిసి సిరీస్ చూడొచ్చు. "త్రీ రోజెస్" సీజన్ 2లో మొత్తం 6 ఎపిసోడ్స్ ఉంటాయి. ఒక్కో ఎపిసోడ్ 30 నిమిషాల నిడివితో సాగుతుంది. "త్రీ రోజెస్" సీజన్ 3కి లీడ్ ఇస్తూ సీజన్ 2 కంప్లీట్ అవుతుంది. యాక్టర్ హర్ష చెముడు మాట్లాడుతూ... "త్రీ రోజెస్" సీజన్ 1 కంటే సీజన్ 2 స్కేల్ పరంగా చాలా పెద్దది. మొదటి సీజన్ చేసినప్పుడు తక్కువ బడ్జెట్‌లో చేశారు. ఆ సీజన్ హిట్ అయ్యింది కాబట్టి సీజన్ 2 ఇంకా హ్యూజ్ ప్రొడక్షన్ వ్యాల్యూస్‌తో ఎక్కువమంది ఆర్టిస్టులను పెట్టుకుని రూపొందించారు. ఇందులో కొన్ని అతిథి పాత్రలు కూడా వస్తుంటాయి. "త్రీ రోజెస్" సీజన్ 1లోని రివేంజ్‌ను ఈ సీజన్ 2 లో తీర్చుకునేందుకు నేను ప్రయత్నిస్తుంటాను. ఈషా, నా క్యారెక్టర్స్ డిఫరెంట్ ప్లేసెస్ నుంచి వస్తాయి.



## 'పైసా డుమ్ డుమ్' సాంగ్ లాంఛ్

నరేష్ అగస్త్య, ఫరియా అబ్దుల్లా జంటగా నటిస్తున్న సినిమా "గుర్రం పాపిరెడ్డి". ఈ చిత్రాన్ని డా. సంధ్య గోలీ సమర్పణలో ప్రొడ్యూసర్స్ వేణు సద్ది, అమర్ బురా, జయకాంత్ (బాబీ) నిర్మిస్తున్నారు. డార్క్ కామెడీ కథతో ఇప్పటి వరకు మనం తెరపై చూడని కాన్సెప్ట్‌తో దర్శకుడు మురళీ మనోహర్ రూపొందిస్తున్నారు. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న "గుర్రం పాపిరెడ్డి" సినిమా ఈ నెల 19న వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది. ఈ రోజు "గుర్రం పాపిరెడ్డి" సినిమా నుంచి 'పైసా డుమ్ డుమ్' సాంగ్ ను హైదరాబాద్ లో రిలీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రొడ్యూసర్ జయకాంత్ (బాబీ) మాట్లాడుతూ - కంటెంట్ బాగుంటే మన తెలుగు ఆడియెన్స్ తప్పకుండా ఆదరిస్తారని నమ్ముతున్నాం. ఈ సినిమాను నాతో పాటు సంధ్య, వేణు, అమర్ ప్రొడ్యూస్ చేశారు. వారు యూఎస్‌లో ఉండటం వల్ల రాలేకపోయారు. "గుర్రం పాపిరెడ్డి"



సినిమాను అవతార్ సినిమాతో పాటే రిలీజ్ చేస్తున్నాం. మాలాంటి కొత్త వాళ్లను మీరు సపోర్ట్ చేస్తే మరిన్ని మూవీస్ చేసే ప్రోత్సాహం దక్కుతుంది. అన్నారు. డైరెక్టర్ మురళీ మనోహర్ మాట్లాడుతూ - డార్క్ కామెడీ జానర్ లోనే కొత్తగా ప్రయత్నించాం. మిమ్మల్ని ఎంటర్ టైన్ చేసేందుకు మా బెస్ట్ ఎఫర్ట్స్ పెట్టాం. "గుర్రం పాపిరెడ్డి" సినిమా క్వాలిటీగా వచ్చేందుకు ప్రతి టీమ్ మెంబర్ వర్క్ చేశారు. సినిమా మిమ్మల్ని నిరాశపర్చదు. మా మూవీని ఈ నెల 19న రిలీజ్ చేయబోతున్నాం. డిసెంబర్ అంటే హాలీడేస్ సీజన్. ఇలాంటి సీజన్ లో ఫుల్ ఫన్ ఉండే మా మూవీ చూడటం మరింత ఎంటర్ టైన్ చేస్తుంది. మల్టిపుల్ క్యారెక్టర్స్, లేయర్స్ తో మా సినిమా ప్రేక్షకుల్ని ఒక కొత్త ప్రపంచంలోకి తీసుకెళ్తుంది. ట్రైలర్ ను ఈ నెల 11న లేదా 12న రిలీజ్ చేయాలనుకుంటున్నాం. మా మూవీ ఇంత మంచి స్కేల్ లో రావడానికి ప్రొడ్యూసర్స్ ఇచ్చిన సపోర్ట్ కారణం. "గుర్రం పాపిరెడ్డి" సినిమాకు మీ సపోర్ట్ అందిస్తారని కోరుకుంటున్నా. యోగిబాబు, జాన్ విజయ్ లాంటి ఆర్టిస్టులు ఉన్నారు కాబట్టి తమిళంలోనూ మా సినిమాను రిలీజ్ చేయాలని ప్రయత్నిస్తున్నాం. డార్క్ కామెడీ మూవీస్ లో నెగిటివ్, పాజిటివ్ రెండూ ఉంటాయి. మా కథ పాజిటివ్‌గా ఉంటుంది.

## డిసెంబర్ 29న 'ఓహ్'



జీవిత బడుగు సమర్పణలో ఏకారి ఫిలిమ్స్ పతాకంపై రఘు రామ్ హీరోగా, శృతి శెట్టి, నైనా పాఠక్ హీరోయిన్స్‌గా ఇదివరకే పలు చిత్రాలకి దర్శకత్వం వహించిన సత్యనారాయణ ఏకారి స్వీయ దర్శకత్వంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న చిత్రం "ఓహ్!". కాశ్మీర్, కులుమునాలి, ఆగ్రా, ఢిల్లీ, గోవా, హైదరాబాద్ వరంగల్ వంటి అందమైన ప్రదేశాలలో షూటింగ్ జరుపుకొని . అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకొని ఈ నెల 19న విడుదలకు సిద్దమైనది. ఈ సందర్బంగా... చిత్ర సమర్పకురాలు బి ఆర్ ఆర్ గ్రూప్స్ అధినేత్రి శ్రీమతి జీవిత బడుగు మాట్లాడుతూ : మేము మా బిజినెస్ లో కస్టమర్స్ కు అద్భుతమైన క్వాలిటీ అందిస్తున్నాము అలాగే ఇప్పుడు ఓహ్ మూవీని కూడా అంతే క్వాలిటీతో ప్రేక్షకులకు అందిస్తున్నాము అని అన్నారు. దర్శక నిర్మాత సత్యనారాయణ ఏకారి మాట్లాడుతూ ..."ఐదు చిత్రాలను నిర్మించిన అనుభవంతో ఒక కొత్త జోనర్ లో, క్రోమో ఫోబియా ని పాయింట్ గా తీసుకొని ఈ చిత్రం రూపొందించాం. కాశ్మీర్ ప్రాంతంలో పూర్తి షూట్ చేసాం. ఈ నెల 19న రిలీజ్ చేస్తున్నాం అని తెలిపారు. హీరో రఘురామ్ : మాట్లాడుతూ : "ఓహ్" మూవీతో మీ అందరి ముందుకు వస్తున్నాను. సిల్వర్ స్క్రీన్ మీద ఇంతవరకు రానటువంటి అందమైన ప్రేమ కావ్యంతో ఈ చిత్రం వస్తుంది. నా మొదటి చిత్రం కథ కోసం ఎంతో రీసెర్చ్ చేసి నేను అద్భుతమైన కథ కథనం మాటలు రాశాను. మీ అందరిచే ఓహ్ ఓహ్ అనిపిస్తాను.

## 'టీటీఏ సేవాడేస్ 2025'



తెలుగు కళల తోట.. తెలంగాణ సేవల కోట.. అంటూ తెలంగాణ ప్రజల సంస్కృతి, సంప్రదాయాలను అమెరికాలో ఘనంగా నిలబెడుతున్న 'తెలంగాణ అమెరికా తెలుగు సంఘం' తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా భారీ స్థాయిలో "సేవాడేస్ 2025" కార్యక్రమాలను ప్రారంభిస్తోంది. ఈ టిటిఎ సేవాడేస్ 2025 డిసెంబర్ 9 నుంచి డిసెంబర్ 23 వరకు తెలంగాణ జిల్లాల్లో నిర్వహిస్తారు. డిసెంబర్ 14న గచ్చిబౌలిలో "10కె రన్"తో డ్రగ్స్‌పై భారీ స్థాయిలో అవగాహన కార్యక్రమం నిర్వహిస్తారు. డిసెంబర్ 25న 10వ వార్షికోత్సవ వేడుకలు జరుపుతారు. ఈ సందర్భంగా హైదరాబాద్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో టీటీఏ నాయకులు 'టీటీఏ సేవాడేస్ 2025' ప్రకటించి, కార్యక్రమాల వివరాలు తెలిపారు. టిటిఎ ఏటా నిర్వహించే ఈ సేవాడేస్‌లో భాగంగా ఆరోగ్యం, విద్య, సమాజ అభివృద్ధి, యువత అవగాహనా కార్యక్రమాలు, మాదకద్రవ్యాల నివారణపై చైతన్యం, రక్తదానం, ఆహార పంపిణీ, గిరిజన ప్రాంతాలకు మద్దతు.. వంటి 40కి పైగా సేవా కార్యక్రమాలను నిర్వహిస్తారు. టిటిఎ సేవాడేస్‌లో భాగంగా సేవ కార్యక్రమాలను తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాద్, నిజామాబాద్, కామారెడ్డి, నిర్మల్, ఆదిలాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి, కరీంనగర్, వరంగల్, హన్మకొండ, భూపాలపల్లి, మహబూబాబాద్, ఖమ్మం, సూర్యాపేట, జనగామ, నల్లగొండ, యాదాద్రితో పాటు మరిన్ని జిల్లాల్లో నిర్వహిస్తారు

## హీరోయిన్‌గా దీపిక ఉందా.. లేదా...?

ఛావా సినిమాతో బాలీవుడ్ లోనే కాకుండా దేశవ్యాప్తంగా మంచి పాపులారిటీని సొంతం చేసుకున్న హీరో విక్కీ కౌశల్. ప్రస్తుతం ఈ యువ హీరో నటించబోతున్న సినిమాలపై అన్ని వర్గాల ప్రేక్షకుల్లోనూ అంచనాలు భారీగా ఉన్నాయి. తనపై ఉన్న నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు విక్కీ కౌశల్ ఆచితూచి సినిమాలను ఎంపిక చేసుకుంటున్నాడు. మరోసారి ఛావా వంటి భారీ విజయాన్ని సొంతం చేసుకోవడం కోసం అలాంటి స్ట్రాంగ్ పాత్రలను విక్కీ కౌశల్ వెతికి మరీ పట్టుకొనే ప్రయత్నాలు చేస్తున్నాడు. అందులో భాగంగా మహావతార్ అనే సినిమాలో పరశురాముడు పాత్రను చేసేందుకు గాను విక్కీ కౌశల్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడు అంటూ వార్తలు వస్తున్నాయి. మాడక్ ఫిలిమ్స్ బ్యానర్లో అమర్ కౌశిక్ దర్శకత్వంలో రూపొందబోతున్న మహావతార్ సినిమాలో విక్కీ కౌశల్ పోషించబోతున్న పరశురాముడి పాత్రతో నట విశ్వరూపం చూస్తారని బాలీవుడ్ వర్గాల వారు మాట్లాడుకుంటున్నారు. అమర్ కౌశిక్ విభిన్నమైన స్క్రీన్ ప్లే తో మహావతార్ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నాడట. విక్కీ కౌశల్ హీరోగా... ప్రస్తుతానికి ఈ సినిమా చర్చల దశలో ఉంది. విక్కీ కౌశల్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడు, ఈ సినిమాకు సంబంధించిన స్క్రిప్ట్ చర్చల దశలో ఉంది. మరోవైపు నటీనటుల ఎంపిక కి సంబంధించిన చర్చలు జరుగుతున్నాయని స్వయంగా మాడక్ ఫిలిం సంస్థ ప్రతినిధులు అంటున్నారు. వచ్చే ఏడాది సినిమా పూర్తిస్థాయిలో పట్టాలక్కే అవకాశాలు ఉన్నాయి. ఈ లోపు హీరోయిన్ విషయమై ఒక నిర్ణయాన్ని తీసుకోవాలని మేకర్స్ భావిస్తున్నారు. పరశురాముడి భార్య ధరణి పాత్రను బాలీవుడ్ స్టార్ హీరోయిన్ తో చేయించేందుకుగాను ప్రయత్నాలు జరుగుతున్నాయి. అందుకోసం ఇప్పటికే పలువురి హీరోయిన్ల పేర్లు పరిశీలించారని చివరకు దీపిక పదుకొనేను ఎంపిక చేశారు అంటూ పుకార్ల షికార్లు చేస్తున్నాయి. విక్కీ కౌశల్ దీపిక మధ్య ఉన్న సంబంధం కారణంగా ఈ సినిమా ఎంత వరకు పట్టాలెక్కుతుంది. వీరిద్దరూ కలిసి నటించడం ఎంతవరకు సాధ్యమవుతుంది అంటూ బాలీవుడ్ వర్గాల వారు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. దీపికతో కలిసి నటించినందుకు విక్కీ కౌశల్ కి ఆయన భార్య కత్రినా కైఫ్ నుండి గ్రీన్ సిగ్నల్ లభించే అవకాశం ఉందా అనే అనుమానాలు కూడా కొందరు వ్యక్తం చేస్తున్నారు. వ్యక్తిగత విషయాలను పక్కన పెడితే దీపిక కచ్చితంగా ధరణి పాత్రకు సెట్ అవుతుందా అంటే అనుమానమే అని చాలా మంది నిర్మొహమాటంగా మాట్లాడేస్తున్నారు.



## యాంగ్రీ స్టార్ డా. రాజశేఖర్ కు గాయాలు... సర్జరీ పూర్తి

యాంగ్రీ స్టార్ రాజశేఖర్ కొంత విరామం తర్వాత వరుస సినిమాలకు సంతకాలు చేశారు. ఓ వైపు కథానాయకుడిగా నటిస్తూ, మరో వైపు ప్రధాన పాత్రలు చేస్తున్నారు. నవంబర్ 25న కొత్త సినిమా చిత్రీకరణలో ఆయనకు గాయాలు అయ్యాయి. మేడ్చల్ సమీపంలో



యాక్షన్ సీక్వెన్స్ షూటింగ్ చేస్తుండగా కాలికి గాయాలు అయ్యాయి. యూనిట్ సన్నిహిత వర్గాల నుంచి అందిన సమాచారం ప్రకారం... రాజశేఖర్ కుడి కాలికి బలమైన గాయాలు అయ్యాయి. మడమ దగ్గర పెద్ద ఇంజ్యూరీ అయినట్టు తెలిసింది. గాయమైన వెంటనే హుటాహుటిన యూనిట్ సభ్యులు ఆస్పత్రికి తీసుకు వెళ్లారు. వైద్యులు వెంటనే సర్జరీ చేశారు. సుమారు మూడు గంటల పాటు సర్జరీ జరిగింది. బలమైన గాయం కావడంతో బోన్ బయటకు వచ్చిందని, అందువల్ల సర్జరీకి మూడు గంటలు పట్టిందని సమాచారం. సర్జరీలో భాగంగా రాజశేఖర్ కాలిలో ప్లేట్స్ వైర్ అమర్చారు. దీని వల్ల త్వరగా రికవరీ అవుతారని ఆస్పత్రి వర్గాలు తెలిపాయి. నొప్పి భరిస్తూ రాజశేఖర్ సర్జరీ చేయించుకున్నారని, ఆపరేషన్ సక్సెస్ అయ్యిందని యూనిట్ వర్గాలు తెలిపాయి. ప్రస్తుతం ఆయన రికవరీ అవుతున్నారు. సర్జరీ తర్వాత మూడు నుంచి నాలుగు వారాల పాటు తప్పనిసరిగా విశ్రాంతి తీసుకోవాలని రాజశేఖర్ కు వైద్యులు తెలిపారు. ముఖ్యంగా గాయమైన కాలిని ఎట్టిపరిస్థితుల్లోనూ కదపకూడదని చెప్పారు. అందువల్ల కొన్ని రోజుల పాటు ఆయన చిత్రీకరణలకు దూరంగా ఉంటారు. జనవరి 2026లో మళ్ళీ షూటింగ్ ప్రారంభించవచ్చు. రాజశేఖర్ కు ఈ విధంగా గాయాలు కావడం మొదటిసారి కాదు. నవంబర్ 15, 1989లో 'మగాడు' షూటింగ్ చేస్తున్న సమయంలోనూ ఆయనకు గాయమైంది. అప్పుడు ఎడమ కాలికి గాయమైతే, ఇప్పుడు కుడి కాలికి గాయమైంది. ఇప్పుడు 35 ఏళ్ళ తర్వాత నవంబర్ నెలలో మళ్ళీ ఆయనకు గాయమైంది. గాయాలను సైతం లెక్క చేయకుండా యాక్షన్ సీన్లు చేస్తున్నారు. రాజశేఖర్ అప్ కమింగ్ ప్రాజెక్ట్ 'బైకర్'. అది కాకుండా మరో రెండు సినిమాలు చేస్తున్నారు. ఆ సినిమాల టైటిల్స్ ఖరారు చేయలేదు. రికవరీ తర్వాత ఆ రెండు సినిమాల చిత్రీకరణలు మొదలు అవుతాయి.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044